పాఠకుల మధురోహల ఆహ్లాద విపంచిక!

మయూరి

సచిత్ర వారపత్రిక

తెలుగు కథకు మేటి గౌరవం!

సాటిలేని కథల పోటీ!

త్వరలో

పాఠకుల హృదయాలపై నాట్యమాడుతున్న మయూరి సచిత్ర వారపత్రిక.
పాఠకులకు పసందైన కథలను అందించాలనే తహతహతో

కథల పోటీ నిర్వహిస్తున్నది

మొదటి బహుమతి: రూ 5,000

రెండవ బహుమతి: రూ. 3,000

మూడవ బహుమతి: రూ. 2,000

తెలుగుదనాన్ని ప్రతిబింబించే కథలను 10 అరఠావు పేజీలకు మించకుండా మయూరి కోసం ప్రత్యేకంగా రచించి పంపవలసిందిగా, రచయితలకు, రచయిత్రులకు ఇదే మా స్వాగతం! మీ ఫోటోతో పాటుగా మీ కథలను ఏప్రిల్ 30 వతేదీలోగా మాకు చేరేలా పంపండి!!!!!

కాకతీయ పబ్లికేషన్స్
5-8-55/ఎ
నాంపల్లి స్టేషన్ రోడ్
హైదరాబాద్ - 500 001



ఉగాది ప్రత్యేక సంచిక

'రాధ'ముఖచిత్రంతో వెలువడిన "ఉగాది" సంచిక మంచి సీరియల్స్‌తో, చక్కటి నవలతో, సున్నితమైన హాస్య కార్టూన్లతో, సినిమా విశేషాలతో,మరెన్నో చక్కటి ఇతివృత్తాలతో, అందంగా అలంకరించుకొని మా గృహ ప్రవేశం చేసింది ఈ కృషిలో భాగం పంచుకొన్న ప్రతీ ఒక్కరికి నా ప్రత్యేక అభినందనలు. ఆదూరి వెంకట సీతారామమూర్తి గారి కలం నుండి వెలువడిన "చైతన్య దీపాలు" నవల చాలా బాగుంది ప్రేమించవే మనసా' సీరియల్ ప్రారంభంలో నే మమ్మల్ని ఎంతో బాగా ఆకట్టుకుంది. రచయిత్రి అద్దేపల్లి సుచిత్రాదేవి గార్కి అభినందనలు ప్రతీ శీర్షికా చాలా బాగుంది

కొర్లపాటి బాపిరాజా,
ప్రదీప్ కుమార్, అంబాజీపేట

* * *

ఉగాది ప్రత్యేక సంచిక ఉగాది వలె పచ్చగా కళకళలాడి మమ్మల్ని రకరకాల రుచులతో సంతృప్తి పరిచినది. "దానికి ముఖ్య అలంకారములు అధికంగా ప్రచురించిన చక్కని కవితలు, కార్టూన్‌లు" అనడం అతిశయోక్తి కాదు కథలు కూడ బాగున్నవి. ముఖపత్ర చిత్రం రమణీయంగా ఉంది.

బండి సత్యనారాయణ, రావిగుంట చెరువు

ముఖచిత్రం

ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం "రాధ"చాలా ఆకర్షణీయంగా మరింత అందాన్నిచ్చింది

–పి గణేశ్వర రెడ్డి, నత్తారామేశ్వరం

న్యూఢిల్లీ లేఖ

డా జయదుబాషి గారి న్యూఢిల్లీ లేఖలు ప్రతి ఒక్క భారతీయుడు చదువ వలసినవి. ప్రతి ఒక్క విషయంను అద్దం పట్టినట్లు చెప్పేది ఒక్క దుబాషి గారే వారే స్వచ్ఛమైన భారతీయుడు మరియు నిజమైన దేశ భక్తుడు అటువంటి వారి వ్యాసాలు మరియు వారి రచనా పద్ధతి, శైలి మాకు చాల నచ్చినది.

అర్ వీరయ్య, ఫెర్టిలైజర్ సిటీ

సీరియల్స్

8–14–'85న తమిళనాడు ముఖ్యమంత్రి యం జి రామచంద్రన్ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బావుంది

ముఖ్యముగా 'మౌనవిపంచి' సీరియల్ చాలా అసక్తికరంగా సాగుతోంది రచయిత్రి అర్ పద్మజా చౌదరిగార్కి మా అభినందనలు

కాగితపు పడవలు సీరియల్ ముగింపు బాగుంది

–బి ఈశ్వర్, ఎం. రాజు, అక్కుపల్లి

ఆదర్శం

సచిత్రవార ఫిబ్రవరి 15వ తేది పత్రికలో కిశోరి వ్రాసిన "ఆదర్శం"లో ఒక తప్పు వున్నాది కథ అరంభంలో "కామాక్షి, కామాక్షి" అని ఆరంభించి మధ్యలో "మీనాక్షమ్మ" అని వున్నది. కాగితపు పడవలు, మౌనవిపంచి, పసిడిబొమ్మ, రాగసంధ్య సీరియల్స్ సంసార రీతిగా వున్నవి ఇలాంటివే వేయవలయును.

–సర్వేపల్లి సుశీలమ్మ, న్యూఢిల్లీ. □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం: 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938-1972)

శుక్రవారం. 19-25 ఏప్రిల్, '85
శ్రీ క్రోధన నామ సం చైత్ర బ. చతుర్దశి
సంపుటము 77 : సంచిక 33

సంపాదకుడు.
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల : రు. 2-00
అరు మాసాల చందా రు. 55-90
పోస్టులో ఏడాది చందా రు. 111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
హిందీ నటి మీనాక్షి శేషాద్రి
(ఫొటో అనంత దేశాయి)

కథలు :

గోరంత పొరపాటు	... 16
సిన్సియారిటీ	... 27
అసలు మందు	... 48
ఈశ్వర అల్లా తేరేనామ్	. 58

సీరియల్ నవలలు:

పడమట సంధ్యారాగం	.. 10
రాగసంధ్య	... 22
మౌన విపంచి	... 40
ప్రేమించవే మనసా..	.. 52

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు-4, న్యూఢిల్లీ లేఖ-6, వ్యక్తిగతం, వారఫలం-8, శ్రీమతి డి. సుజాతా దేవితో ఇంటర్వ్యూ-20, డాక్టర్ సలహాలు-26, సుభాషితాలు-30, సినిమా విశేషాలు-31, ప్రశ్నావళి-46, ఇ'వేమన' పద్యాలు-62 చావు తెచ్చుకునేదా? రాసిపెట్టి ఉండేదా?-64 హైదరాబాద్ నోట్ బుక్-66

HANUMAN BRAND CEMENT (OPC)

AS STRONG AS HANUMAN





A Product of research backed technocratic excellence to make your civil Projects long lasting. Processed up-to-the-minute research and control, makes your constructions strong, enduring and impressive.

A Technocrat's Cement to meet all modern construction needs.

SOMESWARA CEMENTS & CHEMICALS LIMITED

Regd. off. No.6-3-609/15 Anandnagar colony,
Khairatabad, Hyderabad - 500 004 A.P.
Phone : 36347

MAYURA

మనకంటె రెండు దశాబ్దాలు ముందున్న చైనా!

ప్రభుత్వానికి మీరెంత దగ్గరైతే వాస్తవానికి మీరంత దూరంగా ఉన్నారనుకోవాల్సి ఉంటుంది. విశ్వనాథ ప్రతాప్‌సింగ్ తమ బడ్జట్ ద్వారా ఏవో అద్భుతాలు చేస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటివేమీ ఆయనలోగానీ, తడిసిన టపాకాయలా ఉన్న ఆయన బడ్జట్‌లో కానీ కనిపించలేదు. ఈ బడ్జట్ మనని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్లదు. ఎందుకంటే దేశంలో సగం ఇంకా 19వ శతాబ్దంలోనే ఉన్నది కాబట్టి. చదవటం, రాయడం తెలియని వ్యక్తికి కంప్యూటర్లవల్ల వారిగేదేమిటి ? అలాంటివారు ఈ దేశంలో 50 కోట్లమంది ఉన్నారు. ఈ బడ్జట్ వాళ్లకోసంకాదు. జాగ్రత్తగా గమనిస్తే ఈ బడ్జట్ మిగిలిన 25 కోట్లమంది కోసం కూడా కాదు. నా అంచనా ప్రకారం ఈ బడ్జట్ వల్ల లాభం పొందేది సమాజంలోని పై వర్గంలో ఉన్న దాదాపు 2 కోట్లమంది మాత్రమే. రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆ వర్గంవారి మద్దతు ఉన్న ప్రభుత్వమే కాబట్టి ఇది ఉన్నతవర్గంవారి బడ్జట్ అనవచ్చు.

ఏ విధంగా చూసినా అది వృధాప్రయాసే అవుతుంది కాబట్టి ఈ బడ్జట్ గురించి నేను రాయదలుచుకోలేదు. బాగా తెలిసిన వాళ్ళే ఈ 21వ శతాబ్దపు కథల గురించి డప్పుకొడుతూ ప్రచారం చెయ్యడం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది ఇప్పుడు మనం ఆ శతాబ్దంలో ఉన్నామనే భావనని కలిగిస్తున్నారని అనిపిస్తున్నది. ప్రచార రంగంలోకి మారిపోయిన విజ్ఞాన శాస్త్రవేత్త ఎం. జి. కె. మీనన్ ప్రభుత్వానికి డబ్బా వాయిస్తున్నారు. భారతదేశం అభివృద్ధి రేటు ప్రపంచంలో అత్యున్నత స్థాయికి చేరుకుంటున్నదని ఆయన గొప్పలు చెప్తున్నారు. కానీ అలాంటి దేమీలేదు. ఏదో ఒక సంవత్సరంలో విపరీతంగా పంటలు పండాయని (ఆ లెక్కల గురించి కూడా సందేహాలు ఉన్నాయి) మనం ఉన్నత స్థాయిని చేరుకున్నట్లు అనుకోడానికి వీలులేదు. మీనన్, ఆయన మిత్రుడు సి. ఎస్. ఐ. ఆర్. కి చెందిన డా. వరదరాజన్‌లు 'రాజీవ్‌గాంధీ భారతదేశం' 21వ శతాబ్దంలో ప్రవేశించినట్లు ఓ చక్కని ఊహా చిత్రాన్ని గీస్తున్నారు. ఈ అంకెలు ఆశ్చర్యకరంగా ఉంటే ఉండవచ్చు కాని అవి పూర్తిగా ఈ దేశానికి అసాధ్యమైనటు వంటివి మాత్రం కావు. చమురు వాడకం 3.8 కోట్ల టన్నులనుంచి 13.8 కోట్ల టన్నులకీ, బొగ్గు వాడకం 40 కోట్ల టన్నులకీ, ధాన్యం 12.5 కోట్ల టన్నులకీ పెరుగుతుంది.

21వ శతాబ్దం ఈ రకంగా ఉంటే ఇక ఆ దేవుడే మనని కాపాడాలి. రాజీవ్‌గాంధీ మిత్రులు మనకి చూపిస్తున్న సాహసోపేతమైన కొత్త ప్రపంచం ఇదే తలసరి లెక్కలనిబట్టి చూస్తే భారతదేశం వంటి పేదదేశం అయిన చైనా మనం మరో 15 సంవత్సరాల అనంతరం సాధించాలని అనుకుంటున్న ఉత్పత్తిని ఇప్పటికే అందుకున్నది. ప్రపంచంలో అన్నిటికన్నా, చివరికి జపాన్ కంటే కూడా చైనా అభివృద్ధి రేటు చాలా వేగంగా పెరుగుతున్నది. లండన్ ఎకానమిస్ట్ లెక్కలనిబట్టి 1978–1983 సంవత్సరాల మధ్య కాలంలో చైనాలో గ్రామీణ ఆదాయం రెట్టింపు కన్నా ఎక్కువ పెరిగింది. గత సంవత్సరంలో చైనా రికార్డు స్థాయిలో 40 కోట్ల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేసింది. ఇది మీనన్ 2000 సంవత్సరానికి పెట్టుకున్న లక్ష్యంకన్నా రెండింతలపైగా ఉంది గత ఏడాది చమురు ఉత్పత్తి 11.5 కోట్ల టన్నులు, ఉక్కు ఉత్పత్తి 4.3 కోట్ల టన్నులు ఉంది. ఇవి మనకన్నా నాలుగురెట్లు ఎక్కువ. గత సంవత్సరం బొగ్గు ఉత్పత్తి 77 కోట్ల టన్నులకి చేరుకున్నది. ఇది మన అంకెలకి ఆరురెట్లు అధికంగా ఉంది. 1984లో చైనా ఎగుమతులు 25 బిలియన్ డాలర్లకి చేరుకున్నాయి. మన ఎగుమతులు 8 బిలియన్ డాలర్లకి మించలేదు. అందువల్ల మనం ఏవిధంగా చూసినా చైనా మనకన్నా 2 –25 సంవత్సరాల ముందున్నది. ఇది ఇదే విధంగా కొనసాగితే రాజీవ్‌గాంధీ, తదితరులు 21వ శతాబ్దంలోకి ప్రవేశించేసరికి చైనా మనకంటే 30–35 సంవత్సరాల ముందు ఉంటుంది.


ఈ 21వ శతాబ్దం కథలుకూడా 20 సూత్రాల పథకం, మిగతా గమ్మత్తులలాగే నమ్మడానికి వీల్లేని తమాషాల వంటివి. ఇప్పటిదాకా వాటివల్ల మనకి ఏ ప్రయోజనం కలగలేదు. టి. వి. తెరముందు ఉన్న విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌ని ఫోటో తీశారు. అది కంప్యూటర్ టెర్మినల్ అని అనుకుంటాను. ఆ టెర్మినల్‌ని ఆయన ఎందుకు వాడతారు? ఆ విషయాన్ని చెప్పలేదాయన. ఆ కంప్యూటర్‌ద్వారా ఆయన గతనెల, లేదా గత మూడునెలల పారిశ్రామికోత్పత్తి లేక రెవెన్యూ వసూళ్ల వివరాలని చెప్పగలుగుతారేమో. ప్రముఖ దినపత్రికని దేనినైనా జాగ్రత్తగా చూసే ఏ స్కూలు విద్యార్థికైనా ఆపాటి సమాచారం తెలుస్తుంది. ఆధునికీకరణ ఉంది కానీ 'అది ఆధునికీకరణ గురించిన ప్రదర్శన మాత్రమే అనిపిస్తున్నది.

ఆర్థిక వ్యవస్థని ఆధునికం చేయడానికి ఎక్కువ కంప్యూటర్లని ఉపయోగించాలన్నది సరైన దృష్టి అనిపించుకోదు. గత కొన్నేళ్ళుగా బ్రిటిష్‌వారికి కంప్యూటర్లు ఉన్నాయి. వాళ్ల హోటళ్ళు రెస్టారెంట్‌లలో కూడా కంప్యూటర్లని

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి



ఉపయోగిస్తున్నారు. అయినప్పటికీ బ్రిటిష్ ఆర్థికవ్యవస్థ క్రమంగా దిగజారి యూరప్‌లో అతి పేద దేశం స్థాయికి పడిపోయింది. వాళ్ల బొగ్గుగనులు, ఉక్కు కర్మాగారాల్లో ఉన్నన్ని కంప్యూటర్లు కూడా మనకిలేవు. కానీ అక్కడ బొగ్గుగనులు, ఉక్కుపరిశ్రమ గత కొన్ని ఏళ్ళుగా ఇబ్బందులలోనే ఉన్నాయి. ఆ కష్టాలనించి బయట పడటానికి బ్రిటన్‌లో కంప్యూటర్లు ఏంత మాత్రం సహాయపడలేదు. అలాగే మన అభివృద్ధి రేటు పెరగటానికి అవి చెయ్యగలిగేది ఏమీ ఉండదు. వాటంతట అవి మనకి ఏమీ చెయ్యవు. వాస్తవాలని అందించడం ద్వారా మనం సరైన నిర్ణయం తీసుకోడానికి మాత్రమే కంప్యూటర్లు మనకి సహాయపడతాయి మనకి అవసరమైన సమాచారాన్ని వాటిద్వారా గ్రహించాల్సిన బాధ్యత మనదే. మీరు కొన్ని వివరాలని బిర్లాకి, ఎం.జి.కె. మీనన్ లేదా వరదరాజన్‌లకి ఇచ్చారనుకోండి. ఆ సమాచారాన్ని బిర్లా తమ వ్యాపారంలో ఉపయోగించుకుని డబ్బు సంపాదిస్తారు. అభివృద్ధిని ధనరూపేణా అంచనా వేస్తారు కాబట్టి అందులో తప్పేమీ లేదు. కానీ మీనన్, వరదరాజన్‌లు మాట్లాడకుండా కూర్చుంటారు తప్ప మరేమీ చెయ్యరు. ఈ రోజున మనదేశం ఇలా ఉన్నదంటే దానికి కారణం చాలామంది పనీపాటూ లేకుండా ఊరికే కూర్చోడం మూలంగానే. అంతేకాదు ఎంతోమంది కొద్దిపాటి ఆలోచనలనే కలిగి ఉండటంవల్ల కూడా చైనా వంటి దేశాలు మనకంటే మూడింతలు ఎక్కువ ఉత్పత్తి చేస్తుంటే మనం మాత్రం ఏటా 3 శాతం ధాన్యం ఉత్పత్తిని పెంచడంద్వారా అద్భుతాలు సృష్టిస్తామని చెబుతుంటే ఆఖరికి మనదేశాన్ని ఎక్కడికి తీసుకు వెళ్తున్నామో మనకే తెలియదు. పైస్థాయిలో మనకి చాలామంది చిన్న మనుషులు ఉన్నారు. వాళ్లకి ఆలోచన తక్కువ ఆచరణ తక్కువ, చివరికి వాళ్ళు సాధించగలిగిందికూడా తక్కువే.

వి.పి. సింగ్ బడ్జెట్ నన్నంతగా కదిలించలేకపోయింది. ఆయన చెయ్యవలసిందేదో చేశారు కానీ చాలా అలవ్యంగా చేశారు. అది ఆయన తప్పు కాకపోవచ్చు. ఎందుకంటే ఇది ఆయన పార్టీ బడ్జెటే కానీ ఆయనది కాదు. దేశం ఇప్పుడు ఉన్న పరిస్థితిని గమనించి ఆయన పార్టీ మేలుకుని ముందుకు సాగేందుకు ఇప్పుడు దారిని శుభ్రం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ చాలామంది అనుకునే దానికన్నా దేశం ఎక్కువ కష్టాల్లో ఉన్నది. ఇక్కడ కొన్ని పన్ను రాయితీలు, అక్కడ కొన్ని మినహాయింపులు ఇచ్చినంత మాత్రాన సరిపోదు. చిన్న మనుషుల చేత, లేక పెద్దవారైనా చిన్న ఆలోచనలు చేసే వారి చేత పరిపాలింపబడటానికి వీలుకానంత పెద్దది ఈ దేశం అని గుర్తుంచుకోవాలి. □

వ్యక్తిగతం



అనతోలీ కార్పోవ్

(33). గారీ కాస్పరోవ్ (21) ల మధ్య గత సెప్టెంబరు నించి 5 నెలల పాటు సాగిన 48 ఆటల ప్రపంచ చదరంగం చాంపియన్ షిప్ పోటీ ఊహించని రీతిలో, ఎవరూ ఎదురు చూడని విధంగా, ఇంతకు ముందెప్పుడూ లేనంత వివాదాస్పదంగా, చివరికి డ్రాగా ముగిసింది గతంలో ఈ పోటీలలో పాల్గొన్న వారందరి కన్నా కాస్పరోవ్ చిన్నవాడు వీరిద్దరి ఆట ఎటూ తేలని స్థితిలో పడిపోవడంతో ప్రపంచ చదరంగం అసోసియేషన్ అధ్యక్షుడు ఫ్లోరెన్సియో కేంపోమెనెస్ జోక్యం అవసరమైంది శారీరకంగా, మానసికంగా వాళ్లిద్దరూ అలసిపోయారని ఆయన ఈ పోటీని డ్రాగా నిర్ణయించారు దీనితో మళ్లీ సెప్టెంబరులో పోటీలు అయ్యేదాకా కార్పోవ్ ప్రపంచ చాంపియన్‌గా కొనసాగుతారు కార్పోవ్ తన స్నేహితుడు కాబట్టి కేంపోమెనెస్ అలాంటి నిర్ణయం తీసుకున్నారని, అధ్యక్షుడు ఈ విధంగా ఏ క్షణంలో అయినా నిర్ణయం తీసుకునేట్లయితే అసలు చదరంగం ఆడటం ఎందుకని కాస్పరోవ్ ఆవేశంగా అన్నారు. కార్పోవ్ సిసలైన రష్యన్, పార్టీ సిద్ధాంతాలకి కట్టుబడిన వ్యక్తి కాబట్టి సగం అమెరికన్, సగం యూదు అయిన కాస్పరోవ్ కాకుండా రష్యా సాంస్కృతిక రాయబారిగా, ప్రతిష్ఠా చిహ్నంగా కార్పోవ్ ప్రపంచ ఛాంపియన్‌గా కొనసాగాలన్న ఉద్దేశం రష్యా వారికి ఉందనీ అందుకే ఈ పోటీ ఇలా ముగిసిందన్న అనుమానాలు కూడా లేక పోలేదు....

వారఫలం

19-4-1985 శుక్రవారం మొదలు 25-4-1985 గురువారం వరకు

★ **మేషం** : మీ మనోరథం ముఖ్యంగా వ్యాపార రంగాన నెరవేరాలంటే బాగా శ్రమించాలి నూతనంగా ఏదైనా ప్రారంభించేలాగైతే యింకా కొంతకాలం పడుతుంది మంచి ఫలితం అందుకొనుటకు నిగ్రహించాలి స్త్రీలకు 'పర్మెనెంటు' ఉద్యోగం చిక్కుటయో, ఉన్న దానిలో ఖాయం కావటమో జరుగుతుంది.

★ **వృషభం** : వ్యవహారరీత్యా అత్యుత్తమ కాలం నూతనాంశాలు గ్రహింపునకు రావటానికి, అన్ని రంగాలలో ధనలబ్ధికి అవకాశం గల వారం ఒకవేళ ఉద్యోగం పోగొట్టుకుంటే మరొకటి ఈ వారాంతంలో లభ్యమయ్యే అవకాశమున్నది స్త్రీలకు వృత్తియందు, ఉద్యోగమందో సలక్షణమైన అవకాశాలు లభ్యం కాగలవు

★ **మిథునం** : ఉపేక్షించిన విషయంలో అనుకూలత చేకూరక పోవటం, తలంచని విషయంలో మేలు కలగటం గమనించగలుగుతారు వైజ్ఞానికంగా అనుకూల సమయం శుభ వార్తా శ్రవణానికి కూడా అనుకూలమనుటలో ఆక్షేపణ లేదు స్త్రీలకు నూతన వస్తువులు సేకరించుకొనుటకు తగిన బలం చేకూరుతుంది

★ **కర్కాటకం** : పై అధికారుల ఆగ్రహానికి గురి కాబోతారేమో, గ్రహించి మెలగండి, విసుగు, కోప తాపాలకు తావివ్వరాదు వ్యాపారారంభ విషయంగా మీ ఉద్దేశ్యం మార్చుకోవలసిన అగత్యమున్నది 'చేతులు కాలిన పిదప ఆకులు పట్టుకోరాదుగా' స్త్రీలకు విద్యా వైజ్ఞానిక రంగాన, ప్రముఖుల వలన మేలొందుటకు అనుకూల వారం

★ **సింహం** : ఎవరి సాయం అక్కర లేకయే స్వవిషయాలు సాధించుకొంటారు అనవసర విషయాలలో జోక్యం కలిగించుకోరాదు దూర ప్రాంతాలకు పోవటం కొందరకు సంభవం స్త్రీలకు ఉన్న స్థితి కన్నా ఏదో మెరుగు కనిపిస్తుంది ఉత్సాహజనకమైన దినాలుగా భావించండి .

★ **కన్య** : అనవసర పెత్తనాలకు పోరాదని, కాని పనులందు జోక్యం అనవసరమని, నూతన మిత్రులు చేరగలరనీ, ఎంతో కాలం క్రితం చేతి కందని ద్రవ్యం అందగలదని, 'స్పెక్యులేషన్' ఫలించగలదని చెప్ప వీలైన వారం స్త్రీలకు . సాహిత్యపరంగా సదవకాశాలు లభ్యం కాగలవు తద్వారా అంతో యింతో ధనాదాయం

★ **తుల** : శక్తివంచన లేకుండా మీరు పాటుపడక తప్పదు ద్రవ్య లోపం ఏమాత్రం కనిపించదని గ్రహించాలి ఉత్తరాల మూలంగా అనేక అనుకూల వార్తలు వింటారు స్థితి యందు స్వల్ప మార్పు లభ్యం కాగలదు స్త్రీలకు నూతనోత్సాహం, ఉద్యోగ మందభివృద్ధి, శ్రమకు తగిన ఫలం లభ్యం కాగలదు

★ **వృశ్చికం** : పరాయి వారికో, చుట్టుపట్ల వారికో సహాయం చేయాలని తాపత్రయపడతారు. చివరకు మంచి పేరు కూడా దక్కలేదని బాధపడతారు ఎంతో కాలంగా సేకరింపదలచిన వస్తువు ఈ వారాంతంలో సమకూడుటకు ఆక్షేపణలేదు స్త్రీలకు బంధు మిత్రుల వలన అనుకూలత, శుభ వార్తా శ్రవణం, అథవా శుభకార్య నిర్వహణం

★ **ధనుస్సు** : హడావుడి అధికమవుతుంది అనుకోని ప్రయాణాలు తగులుతాయి విరోధుల గొడవ జాస్తి అవుతుంది చిక్కినట్లే చిక్కి కళారంగాన సదవకాశం జారిపోతుంది ఎంతో శ్రమపడితేనే గాని ఫలితం అంది రాదని గ్రహింపగలుగుతారు స్త్రీలకు రాజకీయాలతో సంబంధమున్నవారికి అనుకూల సమయం, ధనాదాయం కూడ లేకపోలేదు

★ **మకరం** : ప్రారంభించిన నూతన వ్యాపారం గాని, రచనా విధానం గాని సానుకూల పడగలదు కుటుంబానందం కొరకు అహరహమూ శ్రమించవలసిన అగత్యం ఏర్పడుతుంది కాని వారి వలన కొంత యిబ్బంది ఏర్పడవచ్చు, గమనించి మెలగాలి స్త్రీలకు సాటి వారిలో మంచి పేరు తెచ్చుకొనే అవకాశాలుంటాయి

★ **కుంభం** : ధర్మ కార్యాచరణకో, సంఘ సంబంధమైన కార్యక్రమం నిర్వర్తించుటకో నడుము కడుతారు లక్ష్యసిద్ధికి పాటుపడుతారు చరాస్థి పెంపొందించుకోవాలని యత్నిస్తారు మాట బాగా సంఘంలో చెలామణి కావాలని తాపత్రయ పడుతారు స్త్రీలకు సర్వతో ముఖాభివృద్ధి

★ **మీనం** : ఉత్తరాల మూలంగా అనేక విషయాలు తెలిసికొంటారు స్వజనులను గూర్చి కూడా ఆందోళనకరమైన వార్తలు వింటారు వ్యవహారం అపరిష్కారంగా నిలిచింది పూర్తికానున్నది రాజకీయవాదులకు ఉత్తమం స్త్రీలకు నగలో, వస్త్రాలో, వాహనమో సేకరించుకోగల యత్నం ఫలవంతం కాగలదు

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్!
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
THE REFRESHING SOAP
గులాబి మఱియు ఆకుపచ్చ
రంగులలో లభించును.
Prem
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads 2005 Tel

పడమట సంధ్యారాగం

ఆదూరి సావిత్రి

(గత సంచిక తరువాయి)

అనసూయను బలవంతంగానే రామశాస్త్రి కిచ్చి పెళ్ళి చేశారు ఏడిచింది.. పస్తులుంది . చస్తానని బెదిరించింది . అయినా ఆ పెళ్ళి ఆగలేదు

మొదటి రాత్రి భయపడుతూనే ఆమె ఒంటిమీద చెయ్యి వేశారు రామశాస్త్రి

ఆడ పులిలా గుర్రు మందామె

"ఇంకోసా రెప్పుడైనా ఇలా నా ఒంటిమీద చెయ్యేశావో .. ఏం చేస్తానో నాకే తెలీదు. జాగ్రత్త!" అన్నది అనసూయ

బిక్క చచ్చిపోయి, మళ్ళీ ఆమె జోలి కెళ్ళ లేదతను

ఆ తరువాత .. అనసూయ ఎప్పుడైనా తనతో సామరస్యంగా మాట్లాడిన రోజు పరవశించిపోయేవాడు రామశాస్త్రి కానీ అలాంటి సన్నివేశం చాలా అరుదుగా మాత్రమే ఎదురయ్యేదతనికి.

తనను చూడగానే ధుమధుమలాడే అనసూయను చూస్తుంటే జంకుగా ఉంటుందతనికి. ఆమెను తప్పుకు తిరిగేవాడు వీలైనంతవరకూ

వాళ్ళిద్దరి అన్యోన్యత గురించి ఆలోచించాల్సిన అవసరం తమకున్నట్టుగా తోచలేదు శాస్త్రులుగారికి; పార్వతమ్మకి.

ఆయనకు ఆ అలవాటు లేదు

ఆవిడకు అంతకన్నా దగ్గరతనం భార్యాభర్తల మధ్య ఉంటుందనే అవగాహన లేదు

"ఏదో ఇద్దరికీ పెళ్ళయింది. కలిసున్నారు కొట్టుకోటం తిట్టుకోటం లాంటివేం లేవు. అదే కావలసింది." అనుకునేవాళ్ళు

ఆ ఇంటి వాతావరణం అలాంటిది

పంచె కట్టుకుని, పైన చొక్కా లేకుండా, ఏ తద్దినపు భోజనమో కడుపునిండా తిని, భుజంమీద రెండు మూడు మూటలతో భుక్తాయాసంతో ఇంటికొచ్చే భర్తను చూస్తుంటే.. తన ఆశలకూ, కలలకు నిలువునా నిప్పంటించిన తండ్రి నిరంకుశత్వం కళ్ళముందు నిలిచినట్లే ఉండేది అనసూయకు

జరిగిన కథ-4: ఇందుకూరు కాలేజీలో ఛాయ లెక్చరర్‌గా చేరింది.ఆమెవెంట తల్లి అన్నపూర్ణమ్మ, తమ్ముడు రాజీవ్ ఇందుకూరు వచ్చేసారు. సుధీర్ ఛాయ వాళ్ల మేడమీద గదిలో ఉంటుంటాడు. ఛాయ కుటుంబానికి విజయ కుటుంబానికి సన్నిహితం ఏర్పడుతుంది. సుధీర్ ఛాయను ప్రేమిస్తాడు. ఛాయ మేనమామ ఛాయను పెళ్ళిచేసుకుంటానని ఛాయతల్లితో చెప్తాడు. ఛాయ అందుకు నిరాకరించిందని అతను కోపంగా వెళ్లిపోతాడు విజయ చెల్లెలు రేణు పెళ్లికి వెళ్లి వస్తారు సుధీర్, ఛాయ,రాజీవ్. ఛాయ మాత్రం తను సుధీర్‌ను ప్రేమిస్తున్నట్లు నోరు తెరిచి చెప్పదు. పెళ్లైన అనసూయ రాజీవ్‌కు ప్రేమలేఖ రాసింది.

కోపం .. కసి. ఉక్రోషంతో ఎర్రబారిన ముఖంతో తినేసేలా చూసే అనసూయను మంచినీళ్ళు అడగటానికి కూడా జంకేవాడు రామశాస్త్రి తనే వెళ్ళి ముంచుకు తాగేవాడు. కనీసం అతను కొంత డామినేట్ చెయ్యగలిగినా ఆమెలో చిన్న మార్పు.. కేవలం భయంతో కూడిన మార్పునయినా తేగలిగి ఉండేవాడేమో

అతని జంకు, అమాయకత్వం అనసూయకు మరీ లోకువగా ఉండేవి

భర్త ప్రతి కదలికనూ నెగెటివ్ దృక్పథంలోనుంచి చూసి బాధ పడేది ఏడిచేది

దాంపత్య జీవితంలో ఉండే కనీసపు శాంతి కూడా కరువైపోయింది రామశాస్త్రికి.

కొరకంచులాంటి అనసూయను తనకు కట్టబెట్టి, తన జీవితాన్ని పూర్తిగా అతని చేతుల్లోకి తీసుకొని ధ్వంసం చేసిన శాస్త్రులుగారిని నిర సించలేకపోయేవాడతను. చిన్నప్పటినుంచి తనను పెంచి పోషించాడనే కృత జ్ఞతతో, తన దుఃఖాన్ని, వ్యధను, ఖర్మ పేరుతో తనలోనే అణిచేసుకునే వాడు

వయసూ, విచక్షణా జ్ఞానం వచ్చిన ఆడపిల్లలకు, పెద్దరికపు అహంభావంతో, ఆ పిల్లల ఆలోచనలకూ, ఆశలకూ ఏమాత్రం విలువ నివ్వకుండా .. ఆమె కోరుకున్న వైవాహిక జీవితానికి బదులుగా, తాము నిర్దేశించిన జీవితంలోకి బలవంతంగా నెట్టేసే తల్లిదండ్రుల మూర్ఖపు ప్రవర్తనల వల్లే అనసూయలాంటి తిరుగుబాటు మనస్తత్వంగల ఆడపిల్లలు ఆధునిక సమాజంలో వేలకు వేలుగా తయారవుతున్నారు

"మా చిన్నతనాల్లో ఇవన్నీ ఎరుగుదుమా? మేం లక్షణంగా కాపరం చెయ్యటంలా?" అని సమర్థించుకునే తల్లిదండ్రులున్నారు కానీ ఆ రోజులు వేరు మానసికంగా ఏ పరిస్థితినయినా తట్టుకోటానికి సిద్ధపడి ఉండేది అప్పటి ఆడపిల్ల అప్పట్లో ఆమె కోరికలు పరిమితంగా ఉండేవి పరిధి ఇరుకుగా . పరిచయాలు లిమిటెడ్‌గా ఉండేవి ద్రవం ఏ పాత్రలో పోస్తే ఆ పాత్ర రూపాన్ని సంతరించుకున్నట్లు . తల్లిదండ్రులు, పెద్దలు ఏ రకమైన సంబంధం నిర్ణయిస్తే ఆ రకమైన వైవాహిక జీవితాని కామె అడ్జస్టయిపోయేది

స్త్రీ బయట కెళ్ళి నలుగురితో కలిసి చదువుతోంది. కలిసి ఉద్యోగం చేస్తోంది. స్వేచ్ఛ పెరిగింది. దానితో పాటే పరిధి కూడా పెరిగి, ఆలోచనాసరళి మారింది. కోరికలు అపరిమితాలయ్యాయి. ఆడపిల్ల మనసు అనేక విధాల ప్రభావితమై ముందుకు పరుగెడుతోంది

తల్లిదండ్రు లీమార్పును గమనించాలి. తమ ఆలోచనల్ని, మూర్ఖత్వాన్ని కొంత సడలించుకుని, ఆడపిల్ల ఇష్టా ఇష్టాలను, ముఖ్యంగా... జీవితంలో అతి కీలకమైన స్థానాన్ని ఆక్రమించే భర్తను ఎన్నుకునే విషయంలో, ఆమె అభిప్రాయాలకు కొంతైనా ప్రాధాన్యత నిస్తే... అనసూయ లాంటివాళ్ళు తయారవరు.

రామశాస్త్రి లాంటి అమాయకుల జీవితాలు నిశ్శబ్దంగా నాశనమవవు...

ఆ రోజు ఇంట్లో ఎవరూ లేరు.

"అనసూయా... అన్నం పెడతావా?" బెదురుగా అడిగారు రామశాస్త్రి,

"ఏం? ఈ రోజెక్కడా బ్రాహ్మణార్థం లేదా?" హేళనగా అడిగింది అనసూయ.

"ఇది మన సాంప్రదాయం. మన మనుగడకు ఆధారం. దీన్ని మనమే హేళన చేసుకోట మంత తెలివి తక్కువ ఇంకోటి లేదు. దీనిమీద సంపాదించిన ఆస్తినే నువ్వు అనుభవిస్తున్నావు. ఇదే నీకు అన్నం పెట్టేది, ఒంటికి కొవ్వు పట్టించి ఇలా మాట్లాడించేది."

నేను సంపాయించినా, మీ నాన్న సంపాయించినా ఈ రకంగానే, చిన్నప్పట్నుంచి ఈ తిండేతిని, ఇలాంటి సంపాదనతోనే ఇంతదానివైన నీకు ఇలా మాట్లాడే అధికారం లేదు." అని రామశాస్త్రి అనసూయను వాయించి వుంటే ఆమె ధోరణికి ఫుల్‌స్టాప్ పడేది.

'కానీ.... అతనలా చెయ్యడు. అదే అతని తప్పు.

అన్నంలో పప్పు కలిపి, బాగా నెయ్యి వేసుకుని గుండ్రాయంత ముద్దలు



చేసుకుని గబగబా తింటున్న రామశాస్త్రి ఎందుకో తలఎత్తి చూసి ఉలిక్కిపడ్డాడు

అసహ్యంగా హేళనగా కంపరంగా ఒక్క క్షణంకూడా అతన్ని భరించలేనిదానిలా చూస్తోంది అనసూయ

అతనికీ భావాలన్నీ స్పష్టంగా అర్థమవుతున్నాయి అతను మూర్ఖుడు కాదు.

మిగతా చోట్ల సరదాగా, చలాకీగా నవ్వుతూ మాట్లాడ గలడు అనసూయ సమక్షంలో నే అతని మనసు గొంగళి పురుగులా ముడుచుకు పోతుంది

తప్పు చేసినవాడిలా కుంచించుకుపోతూ, మిగిలిన అన్నంలో కాస్త మజ్జిగేసుకుని తిని లేచిపోయాడు రామశాస్త్రి

"తనకు భోజనం పెట్టే ఊర్లో ఇళ్ళవాళ్ళే నయం శ్రద్ధగా భక్తిగా ఒడ్డిస్తూ కడుపు నిండిందాకా తినిపిస్తారు!"

ఇంట్లో భార్య పెట్టే భోజనం ఇంత అసహ్యంగా, చేదుగా ఉండటం అనే అనుభవాన్ని చవి చూశాక మళ్ళీ ఎప్పుడూ అతను ఆమెతో అన్నం పెట్టించుకు తినలేదు పార్వతమ్మ ఉంటే ఆమె పెట్టేది. లేకుంటే బయట తినేసి వచ్చానని అబద్ధమాడి పస్తు పడుకునే వాడు

అనసూయ మనసంతా ఒక రకమైన భావంతో బరువెక్కి పోయింది కళ్ళలోకి నీళ్ళు చివ్వున చిమ్మాయి

ఈ అన్నం పెట్టటం విషయంలో తనకెన్ని కలలో!

డైనింగ్ టేబుల్ దగ్గర తనూ, తన భర్త ఇద్దరూ కూర్చుని. అతను అన్నం తింటుంటే ఇంకొంచెం వేసుకొండని తను బతిమాలుతుంటే ఒద్దు ఒద్దని

పడమట సంధ్యారాగం

అతను చేతులడ్డుపెడుతూ, ఎక్కువైందని మళ్ళీ తన నోటికే అందిస్తూ సరదాగా ఎన్నెన్నో కబుర్లు చెప్పుకుంటూ

ఓహ్!

నేను బజారు కెడుతున్నాను తలుపేసుకో" రామశాస్త్రి మాటలకు ఉలిక్కిపడి ఈ లోకంలో కొచ్చింది అనసూయ తలుపేస్తూ పక్కింటి వేపు చూసింది

రాజీవ్ కిటికీ దగ్గర నిలబడి తల దువ్వుకుంటున్నాడు అతనెంత బాగుంటాడు! నీట్‌గా డ్రెస్ చేసుకుని, ఉల్లాసంగా ఈల వేసుకుంటూ కులుకుతూ ఉంటాడు

నిన్న తను లెటర్ రాసిస్తే అతను చించెయ్యటం గుర్తొచ్చిందామెకు

వెధవ ఫోజు!

భయపడుతున్నాడేమో!

ఎందుకూ భయం? వాళ్ళక్క ఏదన్నా అంటుందనా?

ఓ యబ్బ! ఆవిడ మహా పతివ్రత అయినట్టు! మేడ మీద సుధీర్‌తో ఆవిడ మంతనాలు, నవ్వులూ

ఇవన్నీ తను కనిపెట్టటం లేదనా?

దొరక్కపోతే అందరూ దొరసానులే!

అలాంటి అక్కకీ రాజీవ్ భయపడటమేమిటి? నాన్సెన్స్! తను అతని కన్నా పెద్దదనా?

తను అలా ఏం కనపడదు పాతికేళ్ళున్నా ఇరవయ్యేళ్ళ దానిలా కనిపిస్తుంది

తనకు పెళ్ళయిందని భయపడుతున్నాడా?

ఎలాగైనా సరే అతని అనుమానాలు పోగొట్టి తన దార్లోకి మలుచుకోవాలి

ఒకరకమైన తెగింపుతో అతనికి లెటర్ రాయటానికి కూర్చుంది అనసూయ

మళ్ళీ తన ముందుకొచ్చి పడిన చీటీ చూసి, సీరియస్‌గా అనసూయ వేపు చూశాడు రాజీవ్

"ప్లీజ్!" అన్నట్టు దయనీయంగా చూసిందామె తలంటుకున్న జుట్టును విచ్చులవిడిగా ఒదిలెయ్యటంతో కదలి కెరటంలా వీపంతా పరచుకున్న నొక్కు జుట్టు... ... ముద్ద మందారం రంగు వెంకటగిరి జరీ చీర, అదే రంగుది జరీ అంచున్న జాకెట్టు, ఆమె ఒంటి తెలుపును ఇంకా ప్రస్ఫుటం చేస్తుండగా పెద్ద పెద్ద కళ్ళను కొద్దిగా నొక్కి చూస్తూ ముద్దబంతి పువ్వులా నిలబడి, చిరునవ్వుతో చూస్తున్న అనసూయను చూసి కొద్దిగా చలించాడు రాజీవ్

చీటీ శ్రద్ధగా చదువుతూ అక్కడే నిలబడ్డ రాజీవ్‌ని చూసి-

"కుర్రవాడు దార్లో పడ్డాడు ఇంక అతనే ముందుకు దూసుకొచ్చేస్తాడు తనిహ అక్కడుండటం అనవసరం" అనుకుంటూ లోపలికెళ్ళిపోయింది అనసూయ తుళ్ళిపడే మనసుతో.

లెటర్ చదువుతున్న రాజీవ్ ముఖం ఉద్విగ్నతతో ఎర్రబడుతోంది

"రాజీవ్ .నా లెటరెందుకు చింపేశావ్?

ఆడది కోరి ఆహ్వానిస్తే తిరస్కరించే వాళ్ళనేమంటారో తెలుసా?

'బుద్ధిమంతులు' అని మాత్రం అనరు అసమర్థులంటారు. నీది పిరికితనం అనుకుంటాను...

కానీ రాజీవ్ నీలాంటి అందమైన ..స్పోర్టివ్‌గా ఉండే కుర్రాడు ఆడదానిలా వెనక్కు తగ్గుతుంటే ఎంత అసహ్యంగా ఉందో తెలుసా? నేనయితే భరించలేకపోతున్నాను

నీ భావాలు అంత సనాతనమైనవా!

ప్లీజ్! నన్నర్థం చేసుకో, నేనే అడిగానని తీసిపారెయ్యకు

ఈ రకంగా రెచ్చగొడుతూ, బ్రతిమాలుతున్నట్టుగా ఉన్న ఆ ఉత్తరం రాజీవ్‌ను ఒక ఊపు ఊపింది

ఈ అనుభవం అలాంటి దృష్టితో ఒక ఆడదాని చేత తను అలా చూడబడటం ఆమె అడగటం

ఇదంతా సరదాగా థ్రిల్లింగ్‌గా ఉన్నది రాజీవ్‌కి

ముఖ్యంగా ఏ విషయంలోనూ ఆమెకు తను బాధ్యత వహించక్కర్లేదు

తన ఆలోచన తనకే దారుణంగా అనిపించింది రాజీవ్‌కి

"తనేం ట్రయల్స్ వెయ్యలేదుగదా! ఆమే కోరి వస్తోంది తను మొదట తిరస్కరించాడు అయినా ఆమె అర్థిస్తోంది

ఈ ప్రపోజల్ తన వేపు నుంచేం రాలేదు గదా!" అని సమర్థించుకున్నాడతను

రాజీవ్ చూపులు అస్తమానం పక్కింటి వేపు వెతుకుతున్నట్టుగా చూడసాగాయి

అనసూయ సందులో పని చేసుకుంటుంటే, తల దువ్వుకునే నెపంతో కిటికీ దగ్గర నిలబడి, ఆమె ప్రతి కదలికనూ ఆసక్తితో పరిశీలించసాగాడు

ఇది గమనించి, ఆ పనీ ఈ పనీ కల్పించుకుంటూ ఆమె అక్కడే తిరిగేది

తడిసిన కుచ్చెళ్ళు మోకాళ్ళదాకా దోపుకుని బట్టలు ఆరెయ్యటానికొచ్చేది

వాటిని ఆరేసే నెపంతో చేతులు పైకెత్తి రాజీవ్‌ని చూసి కొంటెగా నవ్వేది

ఒక్కోసారి అతన్ని గమనించనట్టు లోపల ఏం లేకుండా, పైటకొంగు ఒంటి నిండా కప్పుకుని, ఏదో పని చేస్తుండేది ఆమెను అలా చూస్తూ తలకిందులయిపోయేవాడు రాజీవ్ వాళ్ళ పెద్దవాళ్ళు, తన పెద్దవాళ్ళు, సాంప్రదాయాలూ, కట్టగట్టుకుని బావిలో దూకనియ్య

తనకు మాత్రం అనసూయ కావాలనిపించేది

ఆమె రాసేలెటర్స్ అతన్ని విపరీతగా రెచ్చగొట్టేవి ఎలా కలుసుకోవాలి? తనకిలాంటి వ్యవహారాల్లో అనుభవం లేదు

ఆశ, ఆసక్తి బలంగా ఆమె వేపు నెడుతుంటే భయం పిరికితనం అదే ఊపుతో వెనక్కు లాగేవి

అసలెక్కడ కలుసుకోవాలి?

పట్టుబడితే?

చివరకు తన ఆలోచనలన్నీ వివరిస్తూ అనసూయకు లెటర్ రాసి, ఆమెకు సౌంజ్ఞ చేసి, గోడ మీదుగా అటు వేపు విసిరాడు

అది ఆమె అందుకోటంలో ఒకే ఒక్క క్షణం ఆలస్యమయింది

అది శాస్త్రులుగారి చేతిలో పడింద

రాజీవ్‌కి ప్రాణం ఎగిరిపోయినట్టయింది గబగబా బయట కెళ్ళిపోయాడు

ఆ ఉత్తరం చదివి మండిపోయాడు శాస్త్రులుగారు అన్నపూర్ణమ్మనూ, ఛాయనూ ఇంటికి పిలిచి, తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాడాయన

నిర్ఘాంతపోయారు వాళ్ళు.

"రాజీవ్ ఇంతటివాడయ్యాడా!

ఆమెతో ..తనకన్నా పెద్దది . వాడికిలాంటి ఆలోచనెలా వచ్చింది?

తను సుధీర్‌తో ఫ్రీగా ఉండటం వాడి కంటపడిందా? తాము హద్దులు మీరటల్లేదు. తమ ప్రేమ న్యాయవిరుద్ధమైనది కాదు త్వరలోనే తామిద్దరూ భార్యాభర్తలు కాబోతున్నారు

ఇవన్నీ వాడి కెలా తెలుస్తాయి?

తన కన్నా చిన్నవాడితో తన ప్రేమకథ ఏమని చెపుతుంది?

బ్లేజ్ ప్రస్తుతము ఇండియాకు అందిస్తున్నది విశ్వకోవకు చెందిన పరిమళాలను



క్రొత్త బ్లేజ్ పెర్‌ఫ్యూమ్స్

సీయన్స్

సరిక్రొత్త బ్లేజ్ పరిమళాలు ఇదిగో ఇవే రెండు ప్రపంచ కోవకు చెందిన సరిక్రొత్త పరిమళాలు సీయన్స్ మరియు ట్రాన్స్ అందరికి అందుబాటులోయుండే ధరకే లభిస్తాయి.

ట్రాన్స్

పడమట సంధ్యారాగం

తనే అతనికి ప్రేరణ కాలేదు గదా?"

గిల్టీగా. దుఃఖంగా భయంగా ఉంది ఛాయకు తను వాడిని ఏమని అడగాలి?

తప్పదు తనే అడగాలి ఒక స్నేహితురాలులా ప్రవర్తించి పువ్వులాంటి వాడి జీవితానికి బురద పూసుకోకుండా చూడాలి

తల్లిని ఈ విషయంలో జోక్యం కలిగించుకోవద్దని గట్టిగా హెచ్చరించింది ఛాయ

ఆ రాత్రి బాగా పొద్దుపోయాక వచ్చాడు రాజీవ్ ఓపికగా కాచుకుని ఉన్న చాయ తలుపు తీసింది

తలవంచుకుని తప్పు చేసినట్టు బెదురుగా వెళ్ళి గదిలో పడుకుని దుప్పటి బిగించుకు పడుకున్నాడు రాజీవ్ నెమ్మదిగా వెళ్ళి, అతని పక్కన కూర్చుని, దుప్పటి తొలిగించి, తల మీద అనునయంగా చెయ్యేసి, "లేరా అన్నం తిందుగాని" అన్నది ఛాయ మృదువుగా

ఎడాపెడా దులిపేస్తారు ఎలా ఎదుర్కోవాలా అని భయపడుతూ వచ్చిన రాజీవ్‌కు అక్క అనునయం ఊరట కలిగించింది తల్లి నిద్ర పోవటం తెరిపిగా ఉంది

"అక్కా" అంటూ అభిమానంగా ఛాయ చెయ్యి పట్టుకుని, "నిజంగా ఇందులో నా తప్పేంలేదు " అన్నాడు ఛాయ ఏమంటుందోనని బెదురుగా ఉన్న రాజీవ్, ఆమె చూపిన సంయమనంతో తేరుకుని, తనే ఆ విషయాన్ని ఎత్తగలిగాడు

"ఏం జరిగింది?" అన్నదామె శాంతంగా

జరిగిందంతా చెప్పి, "ఇంతవరకూ మా ఇద్దరికీ ఏ సంబంధం లేదక్కా, నన్ను నమ్ము " అంటూ అనసూయ రాసిన మొదటి ఉత్తరం మాత్రం చూపించాడతను

దాన్ని పెట్టిలో భద్రంగా దాస్తున్న ఛాయతో "అనసూయ ఉత్తరాన్ని అందరికీ చూపించి, ఆమెను బయటకు లాగకక్కా, నాకేం పర్లేదుగానీ ఆమె " అంటున్న రాజీవ్‌ని స్నేహపూర్వకంగా చూసి "నే నలాంటి పాడు పని చెయ్యను " అన్నది ఛాయ ఇదే సమయంలో సుధీర్ విషయం కూడా చెప్పేస్తే మంచిదనిపించిందామెకు

అంతా చెపుతూ "నన్ను చూసే నువ్విలా తయారయ్యావనుకున్నాను అన్నది ఛాయ

"ఛీ! నా కెప్పుడూ నీ మీద తేలిక భావం కలగదు అయితే సుధీర్‌గారు మా కాబో యే బావగారన్నమాట! ఫైన్!" అన్నాడు రాజీవ్

"ఈ విషయం అమ్మకు చెప్పకు ఎటుపోయి ఎటు వచ్చేనో ఇప్పట్నుంచీ ఆవిడ మర్యాదలు మొదలెడితే ఊపిరాడక చస్తాం" అన్నదామె

తేలికైన వాతావరణంలో ఆమె ఆప్యాయంగా పెట్టిన అన్నం తిని, ప్రశాంతంగా నిద్రపోయాడు రాజీవ్

తెల్లారి, అనసూయ రాసిన ఉత్తరం తీసుకుని శాస్త్రులుగారు ఒంటరిగా ఉన్నప్పుడు ఆయనదగ్గరకెళ్ళి దాన్ని చూపించి "కంసాలిని అనేముందు, మన బంగారం మంచిదవునో కాదో అనేదికూడా చూసుకోవాలి పెద్దలు విజ్ఞులు మీకు చెప్పగలిగినంతదాన్ని కాను ఎదటి వాళ్ళను తూలనాడేముందు, అసలిది ఎక్కడ ప్రారంభమయిందో తెలుసుకుని, అక్కడనుంచి వైద్యం చేస్తే మంచిదని నా ఉద్దేశ్యం " అనేసి వచ్చేసింది ఛాయ

మరుసటి రోజే శాస్త్రులుగారు ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయారు

మళ్ళీ అనసూయ ముఖమెలా చూడాలా అని గిల్టీగా ఫీలౌతున్న రాజీవ్ రిలీఫ్‌గా నిట్టూర్చాడు

ముంచుకొచ్చేస్తుందనుకున్న ఆపద అలా వెంట్రుకవాసిలో తప్పిపోవటం నిశ్చింతను కలిగించింది ఛాయకు, అన్నపూర్ణమ్మకు

(ఇంకా ఉంది)

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఛాయా చిత్రాల పోటీ !

(ఫొటోగ్రఫీ పోటీ)

మొత్తం బహుమతులు రు. 3000

మొదటి బహుమతి రు. 1000

రెండవ బహుమతి రు. 750

మూడవ బహుమతి రు. 500

ఒక్కొక్కటీ రు. 250 చొప్పున మూడు ప్రత్యేక బహుమతులు

ముగింపు తేది : 15-6-85

నిబంధనలు

1. పోటీకి నలుపు-తెలుపు చిత్రాలనే పంపాలి. రంగుల చిత్రాలు పంపరాదు. ఛాయా చిత్రాలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబింప చేసేవిగా ఉంటే మంచిది. ప్రకృతి దృశ్యాలని కూడా పంపవచ్చు.
2. ఛాయా చిత్రాల సైజు 8'' X 6''కి మించకూడదు. పోటీకి ఒక్కొక్కరు 3 చిత్రాలకన్నా ఎక్కువ పంపరాదు.
3. పోటీకి పంపే ప్రతి ఛాయా చిత్రం వెనుక వైపు అది తాము స్వయంగా తీసినదేనని హామీ రాస్తూ దానికి సంబంధించిన సాంకేతిక వివరాలని పేర్కొనడం అవసరం.
4. పోటీలో బహుమతి పొందని ఛాయా చిత్రాలని తిప్పి పంపగోరేవారు వాటితో పాటు తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామా కల కవరు జతపరిచి పంపాలి. లేకపోతే వాటిని తిప్పి పంపడం సాధ్యం కాదు.
5. బహుమతి పొందని ఛాయా చిత్రాలని తిప్పిపంపే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోడం జరుగుతుంది. కానీ వాటి విషయంలో ఎలాంటి బాధ్యతనీ స్వీకరించటానికి వీలుకాదు.
6. పోటీకి పంపే ఛాయా చిత్రాలు జూన్ 15వ తేదీకి మా కార్యాలయానికి అందాలి. ఆ తర్వాత వచ్చే వాటిని స్వీకరించడం జరగదు.
7. పోటీకి పంపే ఛాయా చిత్రాలని సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520003 అన్న చిరునామాకి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు. కవరు పై భాగంలో "ఛాయా చిత్రాల పోటీకి" అని స్పష్టంగా రాయాలి.
8. పోటీలో తుది నిర్ణయం సంపాదకునిదే. పోటీలో పాల్గొనే వారందరూ దానికి బద్ధులై ఉండాలి.

— సంపాదకుడు



గోరంత పొరపాటు

డి.కనకదుర్గ

పది నిముషాల్లో స్నేహితులై పోయారిద్దరూ కబుర్లమీద కబుర్లు పైగా టూ టైర్ కంపార్ట్‌మెంట్‌లో ఎక్కువ రష్ లేకపోవడంతో వేరే సీట్లలో ఎవరూ లేరు

'గోదావరి ఇంత ఖాళీగా వుండటం కేవలం నా అదృష్టం అనుకున్నాడు సత్యనారాయణ అందమైన రాత్రి చల్లటి గాలి, ఎదురుగా ఎదురు చూడని అవకాశం కలిసి వచ్చి అదే పెట్టెలో ఎక్కిన మాధురి మధురంగా ఆమె చెప్పే కబుర్లు

అసలు ఆ రోజు ప్రయాణం విసుగ్గా మొదలయింది విశాఖపట్నంలోనే గంట లేటుగా బయలు దేరింది గోదావరి ఎవరో మినిష్టరు మీటింగు పూర్తి చేసుకుని రావాలని రైలు ఆపారు ఎప్పుడూ లేనిది అరగంట ముందుగా స్టేషన్‌కివచ్చిన సత్యనారాయణకి అంతసేపు వెయిట్ చెయ్యడం విసుగేసింది ఎక్కి కూచుని తన దగ్గరవున్న పుస్తకాలు తిరిగేశాడు ఎప్పుడూ పుస్తకాలు చదవకపోయినా ప్రయాణంలో కొన్ని రకాల పుస్తకాలు దగ్గర పెట్టుకుంటాడు అడిగిన ఫ్రెండ్స్‌కి అసలు రహస్యం చెప్పేస్తాడు

ఊరికే ఆడపిల్లలతో మాట్లాడాలని ట్రై చేస్తే చెప్పు దెబ్బలు తధ్యం మనం అసలు వాళ్లని పలకరించకూడదు పైగా పాతికేళ్ళలోపు ఆడపిల్లలతో తండ్రో, అన్నో, కనీసం అక్కయ్యో వుంటారు కనక ప్రమాదం వాళ్ళు మనతో మాట్లాడాలంటే ఒకటే ఆయుధం రకరకాల పుస్తకాలు కనపడేటట్టు వుంచుకోవాలి అప్పుడు వాళ్ళే మనకి ఫేవర్ అడుగుతారు ముఖ్యంగా వుంచవలసినవి లేటెస్ట్ స్టార్ జస్ట్, ఫిల్మ్‌ఫేర్, రెండు మూడు తెలుగు వార పత్రికలు, ఒక్క ఇంగ్లీషు నవల– ఇది ఎవ్వరూ తీసుకోరనుకో – పామిస్ట్రీమీద లావాటి పుస్తకం ఒకటి కొంచెం ధైర్యం వున్న పిల్లయితే పామిస్ట్రీ వచ్చా అని అడిగి చెయ్యికూడా చూడమంటుంది బాగుందా ప్లాను ట్రై చెయ్యి బ్రదర్' అని సలహాలు గూడా ఇస్తాడు చిరుదరహాసంతో

ఈ సారి ప్రయాణంలో విశాఖపట్నంనించి సామర్లకోట దాకా ఎవరూ ఎక్కలేదు సామర్లకోటలో ఆగగానే ఒక్కసారి మెరుపు మెరిసింది, అనుకున్నాడు సత్యనారాయణ లోపలకి ఎక్కిన మాధురిని చూసి, కానీ తన రూలు ప్రకారం ఎదురు సీట్లో కూర్చున్న మాధురిని తనకై తను పలకరించలేదతను పుస్తకం మొహానికి అడ్డం పెట్టుకుని వీలైనప్పుడల్లా ఆమెని చూశాడు పామిస్ట్రీ పుస్తకం చదువుతున్నా కూడా ఆమె వూరుకుంది, కానీ ఏమీ అడగలేదు గట్టిపిల్లే" అనుకున్నాడతను

రాజమండ్రిలో సూట్‌కేస్ తీస్తుంటే పైన పేరు చూశాడు ఆకెళ్ల సూర్యనారాయణమూర్తి, సామర్లకోట అని వుంది ఎక్కడో విన్నట్టుందీపేరు అని పది నిముషాలు ఆలోచించాడు గుర్తొచ్చింది వెంటనే ఎగిరి గంతెయ్యాలనిపించింది వెంటనే ఆ అమ్మాయిని పలకరించాడు

'ఎక్స్‌క్యూజ్‌మి ఆయన మీకేమవుతారు ఒంగి సూట్‌కేస్‌లోంచి ఎయిర్‌పిల్లో తీస్తున్నదల్లా చటుక్కున వెనక్కి తిరిగింది ఒక్కక్షణం తటపటాయించి మా నాన్నగారు అంది

అలాగా' మీ భానక్కయ్యకి మరిది నవుతాను నేను దాచుకోలేనట్టు వెంటనే అన్నాడు ప్రశ్నార్థకంగా చూసింది ఆమె

భానుమతిగారి భర్త నాకు పెద్దమ్మ కొడుకు అన్నయ్య అవుతారు" వివరించాడు

చిరునవ్వు ఎంత అద్భుతంగా వుండవచ్చో తెలిసింది సత్యనారాయణకి అప్పుడు మాధురిని చూశాక

చుట్టరికం తెలిశాక వుత్సాహం వచ్చిందతనికి భాను వదినకి స్వంత పెదనాన్న కూతురు ఈ సౌందర్యరాసి తర్వాత మాటల్లో ఎక్కువభాగం

అతనిదే అయింది

"హైదరాబాదులో నేను చూసిన ఆరులక్షల అందమయిన ఆడపిల్లల్లో మీఅంత బాగున్న వాళ్ళు ఒక్కళ్ళూ లేరు' అనుకోని ఈ పొగడ్తకి అందంగా సిగ్గుపడింది

మొదట్లో లోకాభిరామాయణం మాట్లాడినా తరువాత సీరియస్‌గా ఆలోచించడం మొదలు పెట్టాడతను చుట్టరికం వుంది కాబట్టి పెద్దవాళ్ళ అభ్యంతరం వుండదు తనకి 28 ఏళ్ళు బ్యాంక్‌లో క్లార్క్ హైదరాబాదులో చిన్న యిల్లుంది ఒక్కడే కొడుకు అక్కయ్యలిద్దరికీ పెళ్ళిళ్ళయిపోయాయి తననీ త్వరగా పెళ్ళి చేసుకోమని అమ్మ బ్రతిమిలాడుతోంది మాధురివాళ్ళది మామూలు సంసారమేట ఎమ్ ఎ చదివినా పెళ్ళి సమస్యే కదా! వుద్యోగానికి వేరేవూరు పంపరట వాళ్ళ నాన్నగారు అంటే వెంటనే పెళ్ళి చెయ్యాలనే కదా! పైకి ఏవో మాట్లాడుతున్నా యివన్నీ ఆలోచిస్తూనే వున్నాడు సత్యనారాయణ

విజయవాడ వచ్చేటప్పటికి ఇద్దరూ చాలా మాట్లాడుకున్నారు చదివిన స్కూళ్ళు, కాలేజీలు దగ్గర స్నేహితులు, కుటుంబాల్లోని మనుష్యులు, సంఘంలోని ఆచారాలమీద అభిప్రాయాలు, రక రకాల జబ్బులు – అనేకం మాట్లాడుకునే సరికి ఒకరికి ఒకరు బాగా తెలిసినవాళ్ళలా అనిపించింది యిద్దరికీ రెండయాక "యింక నిద్రొస్తోంది అంది మాధురి

ఈ టైమ్‌దాటితే యిక ఛాన్సురాదు ఆమె హైదరాబాదులో దిగి వాళ్ళ పిన్నిగారింటికి వెళ్ళిపోతుంది ఆమె అభిప్రాయం కనుక్కుంటే భానువదిన ద్వారా తన తల్లి దండ్రులతో చెప్పించవచ్చు

"మాధురీ మీరేం అనుకోనంటే ఒక్క విషయం నా వుద్యోగం, కటుంబ విషయాలు అన్నీ మీకు చెప్పాను మీ విషయాలూ నాకు తెలిశాయి మీకు అభ్యంతరం లేకపోతే భానువదినతో మాట్లాడి మన పెళ్ళి జరిగేట్టు చూడగలను మీకిష్టం లేకపోతే ఈ విషయం యిక్కడితో మర్చిపోండి అఫ్‌కోర్స్ రూపంలో మీకు నేను మ్యాచ్ కాదనుకోండి" చివరి వాక్యం నొక్కి మరీ అన్నాడు

తలవంచుకుని కూర్చుంది అయిదు నిమిషాలు మాధురి తరువాత చిరునవ్వుతో సమాధాన మిచ్చింది

థాంక్యూ వెరీమచ్. నా పెళ్ళి సమస్య తీర్చేరు మా పేరెంట్స్‌కి కానీ నేనేం కట్నం ఇచ్చుకోలేను"

"మీలాంటి భార్యే ఒక కట్నం ఆనందంతో ఇంక మాట్లాడలేకపోయాడు సత్యనారాయణ

మాధురి నిద్రపోయింది కానీ అతనికి నిద్ర పట్టలేదింక మనసెంతో లాగినా యింక చనువు తీసుకుంటే మాధురి అపార్థం చేసుకుంటుం దేమోనని అతి కష్టంమీద అటువేపు తిరిగి పడు కున్నాడు

లేవండి సికింద్రాబాదు వస్తోంది' మాధురి పిలవడంతో లేచాడు అన్నీ సర్దుకొని కూర్చునివుంది ఆమె గబగబా దుప్పటీ మడిచి సూట్‌కేస్‌లో పెట్టాడు పుస్తకాలన్నీ బాగ్‌లో పెట్టేశాడు రైలాగింది సికింద్రాబాదు స్టేషన్‌లో

పదండి మాధురీ

మీరు దిగండి మా కజిన్ వచ్చేవరకు నేనిక్కడే వుంటాను

రెండుసార్లు చెప్పినా ఆమె కదలలేదు విదిలేక తను దిగిపోయాడు సత్యనారాయణ దిగి కిటికీ దగ్గర్నించి కూడా పిలిచాడు అయినా సీటులోంచి లేవలేదు మాధురి

మీరు వెళ్ళిపోండి ఎడ్రస్ యిచ్చారుగా నేను వుత్తరం రాస్తాను అంది

ప్లాట్‌ఫారం మీద నడవడం మొదలు పెట్టాడు కొంతదూరం వెళ్ళాక వెనక్కి చూశాడు రైలు దిగి ప్లాట్‌పారం మీద నిలబడివుంది మాధురి అటూ యిటూ ఎవరికోసమో చూస్తోంది గబగబా వెనక్కి వెళ్ళాడు సత్యనారాయణ


నాతోరండి పోనీ, ఎడ్రసు మీదగ్గరుందికదా! తెలిగ్గానే కనుక్కోవచ్చు మిమ్మల్ని దింపేసి వెడతాను

వద్దండి మా తమ్ముడు వస్తాడిప్పుడు నిద్రలేవడం ఆలస్యం అయివుంటుంది మీరు వెళ్ళండి

పోనీ బయటిదాకా రండి అక్కడే చూద్దాం అట్నించే రావాలికదా!

లేదండీ నేను యిక్కడే వుంటాను మళ్ళీ వెతుక్కుంటాడు మీరు వెళ్ళండి ప్లీజ్





కొంచెం చిరాకు వచ్చింది సత్యనారాయణకి ఇందాక తను రైలు దిగమంటే దిగనంది ఇప్పుడు కనీసం ..యట దాకా నన్నా కంపెనీ ఇద్దామంటే రానంటుంది ఏమిటీ అమ్మాయి తత్వం?

"ప్లీజ్ మీరు వెళ్ళిపోండి మీరు వెళ్ళే దాకా నేను కదలను యిక్కడ్నుంచి నవ్వుతూనే అంది మాధురి

ఇంకేం మాట్లాడకుండా బయట గేటు వైపు నడిచాడు సత్యనారాయణ? బయటికి వచ్చాక మాధురిని వదిలి వెళ్ళ బుద్ధికాలేదు అయినా తనుండగా కదలనంటుందేమిటి? చూద్దాం ఏమిటో సంగతి అనుకుంటూ అక్కడే వున్న ఒక టాక్సీ వెనకగా నిలబడ్డాడు అతను

"ఏమైనా సరే మాధురి వెళ్ళాకే వెళ్ళాలి" అనుకుంటూ. పది నిమిషాల తరువాత దూరంగా వస్తూ కనిపించింది మాధురి. పదహారేళ్ళ అబ్బాయి ఆమె పెట్టె పట్టుకున్నాడు అరె అదేమిటి అనుకోకుండా సత్యనారాయణ నోటి వెంట వచ్చేశాయా మాటలు కుడికాలు బాగా ఈడుస్తూ నడుస్తోంది మాధురి చీర బాగా కిందదాకా వుండటం వల్ల కాలికేమైందో కనిపించలేదు సత్యనారాయణకి అయినా నవ్వుతూ పక్క అబ్బాయితో కబుర్లు చెప్తూ నడుస్తోంది ఆ అబ్బాయి కూడా మెల్లిగా నడుస్తూ అప్పుడప్పుడు మాధురి భుజం పట్టుకుని ఆమెకి నడవడానికి సాయం చేస్తూ నడుస్తున్నాడు

అదిరిపోయాడు సత్యనారాయణ ఎంత మోసం!' చూడటానికి అంత బాగుంటే తను ఇంకేం ఆలోచించలేదు చిన్నప్పుడు రెండుసార్లు టైఫాయిడ్ వచ్చిందని, చెప్పింది మాటల సందర్భంలో మాధురి అప్పుడేమైనా కాలు వంకరయి వుంటుంది తను పెళ్ళి గురించి మాట్లాడినప్పుడు కూడా చెప్పలేదు తనకీ అవకరం వుందని అంత బాగున్న అమ్మాయి తన లాగా సామాన్యంగా వున్న వాడిని వెంటనే ఒప్పుకుందంటే అశ్చర్యమే మరి పైగా,

"మా పేరెంట్సుకి నా పెళ్ళి సమస్య తీర్చారు" అంది

అవును మరి కుంటికాలుంటే పెళ్ళవడం కష్టమే

గోరంత పొరపాటు

కదా అందుకేనేమో తను కంపార్ట్‌మెంట్‌లో వున్నంత సేపు ఎటూ కదలకుండా కూర్చుంది తనతో స్టేషన్ బయటకు రమ్మంటే రానంది తను చూస్తున్నంత సేపు కంపార్ట్ మెంట్ దిగలేదు తను యిక్కడ వుండబట్టేకదా ఆమె రహస్యం బట్టబయలైంది ఘాటుగా వుత్తరం రాయాలి కందిపోయిన మొహంతో ఎదురుగా కనిపించిన ఆటో ఎక్కేశాడు సత్యనారాయణ

ఆ సాయంత్రమే కూర్చుని మాదురి యిచ్చిన లోకల్ ఎడ్రస్‌కి ఘాటుగా వుత్తరం రాశాడు నాలుగు పేజీల సుదీర్ఘ మైన వుత్తరంలో తనని మోసం చేసినందుకు వచ్చిన కోపం అంతా వెళ్ళగక్కాడు ఇక జన్మలో ఆడవాళ్ళని నమ్మనని, అందులో అందమైన ఆడవాళ్ళని అసలే నమ్మనని శపథం చేస్తూ వుత్తరం పూర్తి చేశాడు రాత్రి ఎనిమిదింటికి పోస్ట్ డబ్బాలో వుత్తం వేశాక గానీ సత్యనారాయణ కసి చల్లారలేదు

నాలుగు రోజులయాక భానుమతి దగ్గర్నించి వుత్తరం వచ్చింది సత్యనారాయణకి

చిరంజీవి సత్యాన్ని

ఆశీర్వదించి నీ వదిన వ్రాయునది ఇప్పుడే మాధురి రాసిన వుత్తరం అందింది నువ్వు, తనూ రైల్లో కలిశారట. మీరు వివాహం చేసుకుందామని తీసుకున్న నిర్ణయం నన్నెంతో ఆనందపరచింది. వచ్చే వారం వీలు చేసుకుని హైదరాబాదు వచ్చి మ. స. అత్తయ్యగారితో శ్రీ మామయ్యగారితో మాట్లాడతాను మీ పెళ్ళి జరిపించే బాధ్యత నాది

మాధురి నీకొక విషయం రాయమంది రైలుదిగాక స్టేషను బయటకు నువ్వెన్నిసార్లు చెప్పినా తను రానన్నందుకు నీకు కోపంవస్తే తనని క్షమించమని చెప్పమంది రై లెక్కగానే తన చెప్పులు రెండూ తెగిపోయాయిట నీతో చెప్పడానికి మొహమాట పడిందట అందుకే నీతో రైలు దిగకుండా, నువ్వెంత చెప్పినా ప్లాట్‌ఫారం బయటకు రాకుండా వుండిపోయిందిట మా తమ్ముడి సాయంతో ఎలాగో బయటదాకా నడిచి ఆటో ఎక్కగలిగిందిట నువ్వేమైనా అనుకున్నావేమో అని బాధపడుతూ రాసింది వుత్తరం ఇప్పుడే తనకీ వుత్తరం రాస్తున్నాను నువ్వలా అనుకునేవాడివి కావని

ఇక్కడంతా క్షేమం నే వచ్చేటప్పుడు ముందుగా సామర్లకోట వెళ్ళి మా పెద్దనాన్నతో మాట్లాడి వస్తాను నా రాకకై నువ్వెదురు చూస్తుంటావని తెలుసు మంచి పట్టు చీర కొనిపెట్టు నాకు ప్రెజెంటేషన్ □

వుంటాను,

ప్రేమతో,
భాను వదిన

మలేరియా టీకాలు

పశ్చిమ జర్మనీలో మాక్స ప్లాంక్ బయో కెమిస్ట్రీ ఇన్‌స్టిట్యూట్‌లోని శాస్త్రవేత్తలు మలేరియాకు టీకా మందును రూపొందించడానికి కృషి చేస్తున్నారు జంతువులపై జరిగిన ప్రయోగాల్లో ఈ కొత్త మందు చాలా ఉపయోగకరంగా ఉందని తేలింది తృతీయ ప్రపంచ దేశాలలో మలేరియా విపరీతంగా వ్యాపిస్తున్నది ప్రపంచ మంతటా 20 కోట్ల మంది మలేరియాతో బాధపడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల పేర్కొన్నది దోమకాటు వలన స్పొరోజో యిట్స్ అనే మలేరియా పరాన్న భుక్కులు శరీరంలోకి ప్రవేశిస్తాయి దీనివలన రక్తంలో మెరోజాయిట్స్ పెరిగి ఎర్ర కణాలను నాశనం చేస్తాయి మాక్స్‌ప్లాంక్ సంస్థలోని శాస్త్రవేత్తలు వెరోజోయిట్స్‌ను వేరుచేసి వాటిని నిరోధించగల యాంటిజెన్‌ను తయారు చేశారు రోగ నిరోదక శక్తిని రూపొందించే వివిధ రకాల నిరోధక మందుల కలయికతో కొత్తమందును రూపొందించడానికి శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు మరికొంత కాలంలో మలేరియాను నిరోధించగల టీకామందుని తయారు చేయగలమని వీరు భావిస్తున్నారు

(గ్లోబల్)

జాతీయ అవార్డు పొందిన శ్రీమతి డి. సుజాతాదేవితో ఇంటర్వ్యూ

ప్ర: సుజాతాదేవిగారూ! మీరు బాల సాహిత్యంలో జాతీయ అవార్డు నందుకున్నందుకు అభినందనలు.

జ: థాంక్స్! నాకు అవార్డు వచ్చినదానికంటే మీరంతా చూపెడుతున్న అభిమానం ఎక్కువ ఆనందంగా ఉంది.

ప్ర: ''అందరమూ ఒకటే'' అనే మీ పుస్తకానికి ఈ జాతీయ అవార్డు ప్రకటించిన జాతీయ విద్య, పరిశోధన, శిక్షణా మండలి న్యూఢిల్లీవారు ఒక్క బాలసాహిత్యానికే బహుమతులను ప్రకటించారా?

జ. అవునండీ! వివిధ భారతీయ భాషలలోను, ఆంగ్లభాషలోను పోటీకి వచ్చిన రచనలను పరిశీలించి 21 అవార్డులను మార్చి 24న ప్రకటించారు. అయితే 1980, 81, 82 సం॥లలో చేసిన రచనలనే ఈ పోటీకి అర్హమైనవిగా స్వీకరించారు.

ప్ర: తెలుగు భాషలో ఈ జాతీయ అవార్డు ఎందరికి వచ్చిందండీ?

జ: మన తెలుగు భాషకు ఒక్క అవార్డు మాత్రమే వచ్చిందండీ. అదే నా రచన ''అందరమూ ఒకటే''.

ప్ర: ''అందరమూ ఒకటే'' అంటే మీరు ఈ పుస్తకంలో సమానత్వం గురించి వ్రాశారా?

జ: అవునండీ.

ప్ర: ఈ పుస్తకాన్ని 5–8 సం.ల మధ్య వయసు గల బాలల కోసం ప్రకటించిన అవార్డుకి ప్రమోట్ చేశారు కదా! మీరు ఈ పోటీ నిమిత్తమే దీనిని వ్రాశారా?

జ. కాదండీ. ఇది పోటీ కోసమని కూర్చుని 10 రోజుల్లోనో, నెల రోజుల్లోనో రాసిన పుస్తకం కాదు. నేను పిల్లలకు చాలా పాటలు వ్రాశాను. వాటిల్లో నుండి ఆ వయసు వారి కనుగుణమైనవని నేను భావించిన గేయాలనన్నింటినీ కలిపి పుస్తక రూపంలో తయారుచేయించి పోటీకి పంపించాను.

ప్ర: ఆ వయసు వారికి అనుగుణమైనవంటే?

జ అంటే – బాల సాహిత్యం రెండు విధాలుగా వుంటుంది. ఒకటి బాలల కోసం వ్రాసేది మరొకటి బాలల గురించి వ్రాసేది. బాలల కోసం వ్రాసేవి–వాళ్ళకేదో ఒక విషయాన్ని నేర్పేలా ఉండాలి. భాషగానీ భావంగానీ, వాళ్ళ ఆలోచనా పరిధిని మించిపోకూడదు. చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఇతివృత్తంగా తీసుకొని, చూస్తూవున్న ప్రాణికోటిని పాత్రలుగా మలిచి. వాళ్ళను వినోదపరుస్తూ విజ్ఞానాన్ని అందించాలి.

బాలల గురించి – అంటే, వాళ్ళ ఆట పాటల గురించీ, అందచందాల గురించి పెద్దవాళ్ళు మురిసిపోతూ ముచ్చటగా పాడుకునే పాటలు.

నా ఉద్దేశ్యమైతే ఇది.నా ప్రయత్నమూ నేను చేశాను. నేను ఎంత వరకు సఫలీకృతనయ్యానో అన్నదానికి ఈ జాతీయ అవార్డు గీటురాయి అని నేను అనుకోవటం లేదు. ఆ పుస్తకం గురించి మీ అందరి అభిప్రాయాలు నాకు చాలా విలువైనవి.



ప్ర: బాలల కోసం రచనలు చేయాలన్న ఉద్దేశ్యం మీకెందుకు కలిగిందండీ?

జ: దీనికి సమాధానం చెప్పటం కష్టమే. మొదటి నుండి నాకు పిల్లల రచనలు చదవటంలోనూ, వ్రాయటంలోనూ ఆసక్తి ఉండేది. 1979 లో ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ వారు బాలసాహిత్యంలో శిక్షణ శిబిరాన్ని నాగార్జునసాగర్‌లో 10 రోజులపాటు నిర్వహించారు. అప్పుడు ఆ శిక్షణ పొందేందుకు నన్ను కూడా ఎన్నుకున్నారు. అంతకు ముందటి నా అభిరుచి, ఆ తరగతులలో నేను విన్నటువంటి ఎన్నో ఉపన్యాసాల వలన రెట్టింపుకాదు. పదిరెట్లు పెరిగిందని చెప్పాలి.

ఆ శిక్షణ శిబిరానికి డైరెక్టరుగా ఉన్న డాక్టరు వెలగా వెంకటప్పయ్య గారు (వీరు బాలసాహిత్యంలో రీసెర్చి చేశారు.) బాలల అకాడమీ కార్యదర్శి శ్రీ బుడ్డిగ సుబ్బరాయన్ గారు అంతకుముందూ, ఆ సమయంలోనూ, నేను వ్రాసిన కొన్ని బాల గేయాలను చూసి అభినందించి ప్రోత్సహించారు. ఆ ప్రోత్సాహం నాకెంతో ఉత్సాహాన్నిచ్చింది. ఆ శిక్షణా శిబిరంలో 'బాలసాహిత్యం అంటే ఏమిటి? బాల సాహిత్యం ఆవశ్యకత ఎంత ఉన్నది? అనే రెండు విషయాలు నాకు బాగా అర్థమయ్యాయి. ఏదో తేలిక పదాలతో, అంత్య ప్రాసలతో అల్లటమే బాలసాహిత్యం కాదనీ, అది చాలా బాధ్యతాయుతమైనదన్న అభిప్రాయం నాకు కలిగింది.

ప్ర: ఏమైనా...మీరు బాలల కోసం చేస్తున్న కృషి అభినందనీయమే అయినా, తెలుగులో ఇప్పుడు బాలసాహిత్యం తగినంత అభివృద్ధి చెందకపోవటానికి కారణం ఏమంటారు?

జ: పిల్లల పత్రికలు మనకుఉన్నాయనుకోండి. అయినా అవి చాలవనే అనిపిస్తుంది. పిల్లల పుస్తకాలు ప్రచురించటం ఒక సమస్య అయిపోయింది. నవలల్లా ఇవి అమ్ముడుపోవు.అందుచేత పబ్లిషర్సు ముందుకురారు. అసలు పిల్లల పుస్తకమంటె బొమ్మలతో రంగులతో హంగుగా ఉండాలి. చాలాఖర్చవుతుంది. అందువలన రేటెక్కువ పెట్టాలి. రేటెక్కువ వుంటే ఎవరూ కొనరు. అసలు సంగతేమిటంటె పిల్లలకోసం పుస్తకాలు కొనే అలవాటు మనలో చాలామందికి లేదు. ''ఒక జాతి ఔన్నత్యం తెలుసుకోవాలంటే వారి బాలసాహిత్యాన్ని పరిశీలించమని'' ఒక సామెత. ఎమైనా ఇతరదేశాల లోలా మనదేశంలో కూడా బాలల పుస్తక ప్రచురణ ప్రభుత్వం స్వీకరిస్తే తప్ప బాల సాహిత్యం అభివృద్ధి చెందదు.

బాలల అకాడమీ చాలవరకు కృషిచేస్తున్నది.చాలా పుస్తకాలు పిల్లల కోసం వాళ్ళు తక్కువ ధరలకు ప్రచురించారు. వారి

క్కూడా ప్రభుత్వ సహకారం ఇంకా ఉండాలి.

ప్ర: మీరు ఏ వయసులో రచనలు ప్రారంభించారు? మీలో ఈ రచనాభిలాష ఎలా కలిగింది? తొలి రచనల గురించి ఏమైనా చెప్పండి.

జ : నేను12వ ఏట ఒక భక్తిగీతాన్ని వ్రాశాను. మాఇంటి వాతావరణమే అందుకు కారణం మా తల్లిదండ్రులు శ్రీ చింతపల్లి నాగభూషణం, సీతామహాలక్ష్మి మా పెంపుడు తల్లిదండ్రులు శ్రీ చింతపల్లి రామయ్య, మహాలక్ష్మి గార్లు సాంప్రదాయవాదులు. ముఖ్యంగా మా అమ్మలిద్దరూ సాహిత్య సంస్కారం గలవారు. మా పెంపుడు తల్లి చిన్నప్పుడే నాచేత అనేక శతకాలు, కథలు, చదివించేవారు. మా పిన్నమ్మ పాలా రాఘవమ్మగారు కూడా నా సాహిత్యాభిలాషను ప్రోత్సహించారు. అచ్చయిన నా తొలి రచన ఒక ప్రణయగేయం. అది ఏలూరు నుండి వెలువడుతున్న విద్యావాహిని పత్రికలో ప్రచురించబడింది. తొలికథ "ప్రయాణం" 1970, జూన్ 31 వ తేది ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురింపబడింది. తరువాత నా అభివృద్ధికి శ్రీవారు శ్రీ డొకల నారాయణరావు గారి ప్రోత్సాహం చాలా వుంది. నిజంగా నాకు లభించిన ఈ గౌరవం వారికే దక్కాలి. వారి సహకారం ఉండటంవల్ల నేనేపనైనా చేయగలుగుతున్నాను. నా పుట్టిన తేది 26–4–1949 విద్యాభ్యాసం ఏలూరు. బి.ఏ. చదువుతూ వుండగా చదువు ఆపేశాను. ఇప్పుడు శ్రీవారి ప్రోత్సాహంతో బి.ఏ.పూర్తిచేస్తున్నాను. ఏలూరులోనే హిందీ నికేతన్‌లో, హిందీ భూషణ్, తెలుగు విశారద చదివాను.

ప్ర: మీరు ఈ "అందరము ఒకటే" కాక పిల్లల కోసం ఇంకా ఏం వ్రాశారండీ?

జ : గేయాలింకా ఉన్నాయి. నెమ్మదిగా పుస్తకాలు వేయించుకోవాలి. రేడియో నాటికలు ఎక్కువగానే వచ్చాయి. ఉష్ణము – శక్తి రోదసిలో రాకేష్, పిల్లల నవలలు వ్రాశాను. నేషనల్ బుక్‌ట్రస్టు, న్యూఢిల్లీ వారి ద్వారా, శ్రీమతి ఉమా ఆనంద్ వ్రాసిన "ఏ ఫూల్ ఇన్‌ది జంగిల్" ఆంగ్ల పుస్తకాన్ని, "అడవిలో కొలను" అనే పేరున తెలుగులోకి అనువదించాను. శ్రీ కల్వి గోపాలకృష్ణన్ ఆంగ్ల రచన "ది కాక్ డూడిల్ డూ"ని, 'డాక్టర్ కొక్కొరొకో' అనే పేరుతో తెలుగులోకి అనువదించాను. దీనిని ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ వారు ప్రచురించారు. ఇది గేయ రూపంలో ఉండటం వలన పిల్లలచేత పాడించి కాసెట్‌ను విడుదల చేశారు. త్వరలో కార్టూన్ ఫిల్మ్‌గా రాబోతున్నది.

ప్ర: సరే...ఇకమంచీ బాలసాహిత్యం మాత్రమే వ్రాయాలని మీరేమైనాఅనుకుంటున్నారా?

జ : లేదండీ అలాంటి అభిప్రాయం ఏమీలేదు. ఇదివరకటిలాగునే నాకు వ్రాయాలనిపించినప్పుడే వ్రాస్తాను. నా ఉద్దేశం ఏమిటంటె ఒక రచయిత స్పందించి రాయాలని తపించే విషయాన్ని బట్టి అది కథా? బాలగేయమా ? లలిత గీతమా ? అనేది ఆధారపడి వుంటుంది. కథగా వ్రాయవలసిన సబ్జక్టు పిల్లలకు వ్రాయలేనుకదా. అలాగే ఒక కమ్మని పాటగా రూపొందే భావం పిల్లల కథ కాలేదు !

— రా ణి

మహనీయుల సూక్తులు

1. హిందూ మతం సర్వ మానవులలోనే కాక సర్వ జీవులలో సహితం ఏకత్వమును గుర్తించింది. హిందూమత ధర్మమైన గో భక్తి ఒక్క మానవుల ఎడనే చూప బడుతున్న మానవత్వం. జంతువులను కూడా ప్రేమించే ఉన్నత మానవత్వంగా పెంపొందుటకు దోహదకారి యగుచున్నది.

—మహాత్మాగాంధి

2. ఎంతటి నిర్దయ జంతువైనను, మానవుని కంటే అధిక దయను కలిగి వున్నది.

— షేక్స్పియర్

3. మానవుడు ఒక జతువు యొక్క బాధలను ఎప్పుడు నివారించునో అప్పుడు భగవంతుడు అతనికి కొంత హృదయానందం ప్రసాదించును.

—ఆల్ పెన్ సౌలాన్

4. మన బిడ్డలకే గాక శాస్త్రవేత్తలకు, నీతిశాస్త్రజ్ఞులకు, విద్యావేత్తలకు, పండితులకు కూడా జంతు సంరక్షణ గురించి బోధించవలసి వున్నది.

హెన్‌రీ షెల్ట్

5. బలవంతులు, బలహీనులలో హక్కులు బలహీనులకు విధులు బలవంతులకు చెందును. జంతువులపై మాకు హక్కులు కలవు. మేము ఉపయోగించు కొనుటకే అవి మాకు యివ్వబడ్డాయి అని ప్రజలు అంటుంటారు. జంతువులపై మీ కెట్టి హక్కులు లేవు. కాని వాటిపట్ల మీరు నిర్వర్తించ వలసిన విధులు కలవు.

—డా. అనిబిసెంట్

6. మానవుడు ఒక జంతువును క్రూరాతి క్రూరంగా కత్తులు, కఠారులతో గాని మరొక విధంగాగాని చంపు చున్నాడు . కాని అతి క్రూర జంతువు కూడా సాధు జంతువును మానవుడు ప్రయోగించి నంతటి క్రూరత్వంతో గాక ఒకే ఒక దెబ్బతోనే చంపి వేస్తుంది. ఇక మానవునిలో బడాయి కొట్టు కొనేటు వంతటి గొప్పతనమేమున్నది. ?

—జార్జ్ ఆర్లియాస్

7. జీవులన్నిటిలోను మిక్కిలి చెడ్డైన జీవి మానవ జీవియే. తనకును, తదితరులకు కూడా మానవుడు పరమ శత్రువు.

—రిచర్డ్ భాస్కర్

8. తాను తిన దలచుకొన్న జంతువులను తినే వరకు వాటితో స్నేహభావంతో మెలగ గల వాడు ఒక్క మానవుడే.

—సామియల్ బట్లర్

9. జంతువుల ఎడ మైత్రీభావం కలిగి వుంటే నిజమైన కారుణ్యం లభిస్తుంది.

—పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

10. గర్వం పాపానికి మూలమయినట్లు కారుణ్యం మతానికి మూలం.

—తులసీదాస్

11. దాతృత్వం గల భూమి జంతువధ, రక్తపాతం చేయనవసరం లేకుండానే నిర్మలమైన ఆహారం ప్రసాదించింది.

—పైథాగరస్.

సేకరణ:- పీలా రామకృష్ణ.

సీరియల్

రాగసంధ్య

కాశీనాధుని సువర్చలా దేవి

(గత సంచిక తరువాయి)

జీవితంలో ఎన్నో సంఘటనలు జరుగుతయి! అన్నీ మనం అనుకున్నట్టే జరగవు ఒక్కోసారి జీవితంతో రాజీ పడవలసి వస్తుంది అట్లా రాజీ పడటంలో ఆనందం లేదంటావా!

సంధ్య మాట్లాడలేదు శ్రీకాంత్‌కి చిరాకెత్తింది

మాట్లాడు సంధ్య! మరి అంత మూర్ఖంగా ప్రవర్తిస్తావేం?

అవును, మూర్ఖురాల్నే! మీతో రాజీపడి మీ భార్యగా మీకు అడుగులకు మడుగులొత్తితే వివేకవంతురాల్ని – లేకపోతే మూర్ఖురాల్ని!

సంధ్య చర్రుమని లేచింది

సంధ్యా! నీ మాత్రం ఆవేశం నాకూ వుంది! నీ పట్ల నేను ఏ అధర్మం చేశానని నువ్వు నాతో మాట్లాడవు! నీ నుంచి నేనేమీ ఎన్నడూ కోరలేదే! స్నేహితులుగా వుండవచ్చు! ఆత్మీయులుగా వుంతవచ్చు! కనీసం మాట్లాడటానికి కూడా నేను పనికి రాలేదా! సమాధానం చెప్పటానికి సంధ్య ఇబ్బంది పడింది

ఇంతకీ మీరు చెప్పదలచుకున్నదేమిటి?

శ్రీకాంత్‌కి ఆ క్షణంలో సంధ్య మీద నిజంగా కోపం వచ్చింది

'మనిషిలో మంచితనాన్ని కాపాడుకోవటానికి ఎదుటి మనిషితో నేర్పు చాలా అవసరం! మనిషిని మృగంలా మార్చటానికి ప్రయత్నం చెయ్యకు! అసహనంగా వుందతని గొంతు

"ఒకరు మారిస్తే మారే మనిషేం మనిషి?

"ఎవర్ని ఎవరూ మార్చరు! రెచ్చగొట్ట వద్దంటున్నాను మనోరమతో సంబంధం నువ్వు పెట్టుకోవద్దన్నావని మానేశానా! ఈ వ్యాపారమంతా నా స్వయం కృషితో పైకి తెచ్చాను దీని నుంచి నాకు కాకుండా నన్ను నమ్ముకున్న వాళ్ళందర్నీ లక్షాధికారుల్ని చేశాను అటువంటి ఈ వ్యాపారం నువ్వు వదులుకోమంటేనే వదులుకుంటున్నానా! నిన్ను ప్రేమించమని నువ్వు ప్రాధేయపడితేనే నిన్ను ప్రేమిస్తున్నానా! మధు నిన్ను పెళ్ళి చేసుకోమంటే చేసుకున్నానా! శ్రీకాంత్ ఆగాడు

సంధ్యకు ఎప్పుడెప్పుడు అక్కడ నుంచి లేచిపోవాలా అనుంది

ముగ్గురు బ్రతకటానికి ఇంత ఆస్థి అనవసరం అన్నీ అమ్మేసి తోటలో బంగళాలో వుందామనుకుంటున్నాను!

సరే, నాకెందుకీ విషయాలన్నీ! మీరు ఇన్ని చెప్పారు కాబట్టి నేనూ మీకొక విషయం చెప్పాలనుకుంటున్నాను మీరు నా కోసం ఏ త్యాగమూ చెయ్యవద్దు మనోరమ మీద ఇష్టం లేకపోతే ఎవరినైనా సరే పెళ్ళి చేసుకోండి కష్టపడి పెంచుకున్న ఈ వ్యాపారాలన్నీ నా కోసం వదులుకోవద్దు నా కోసం మీ అమ్మగారు ఇల్లు వదలి వెళ్ళిపోయారు మీరు పెళ్ళి చేసుకుంటే అందరి కంటె ముందు సంతోషించేదాన్ని నేనే –

అది నీ భ్రమ! ఆవేశంలో అనుకుంటున్నావు నీ చిన్నతనపు మనసు నాకు తెలియదా! నీకు వయసు పెరిగిందే కాని మనసు పెరగలేదు –" సంధ్య ముఖంలోకి చూస్తూ అన్నాడతను

నాకీ సానుభూతి వాక్యాలు వింటే కంపరంగా వుంటుంది మీరు పెళ్ళి చేసుకోవటం అన్నిరకాలా అందరికీ శ్రేయస్కరం!

"ఎన్నిసార్లు చేసుకోమంటావు సంధ్యా! నువ్వు నాతో రాజీపడలేవా! అంటే – నా ఉద్దేశం – మనం మంచి స్నేహితులుగా వుండలేమా? స్నేహానికి కూడా సహకరించలేవా!" అభ్యర్థనగా అంటున్న అతని ముఖం క్షణకాలం చూసింది సంధ్య ఆమె ఆలోచించసాగింది నిష్కల్మషంగా, అమాయకంగా వుందతని ముఖం రాజీ తనతో రాజీ పడమంటున్నాడతను తను రాజీ పడగలదా!పడలేదు దానికి కారణం అతనే! అతని నిష్కల్మషమైన ప్రేమను కలుషితం చేసే సాహసం తనకు లేదు నిర్మలమైన అద్దంలో పవిత్రమైన అతని మూర్తి ప్రతిఫలించాలి! తన హృదయ దర్పణం నిర్మలంగా లేదే! మసిబారిపోయి వున్నది ఆ మసి ఎవరు తుడుస్తారు? అదెట్లా శుభ్రపడుతుంది! తను మధుని ప్రేమించకుండా వుంటే ఎంత బాగుండేది! తన ఆలోచన తనకే ఆశ్చర్యాన్ని కలిగించింది తను తను ఈ రకంగా ఆలోచిస్తున్నదా! అంటే శ్రీకాంత్‌తో రాజీపడాలని తను అంతరాంతరాలల్లో కోరుకుంటున్నదా! అదే నిజమైతే ఎంత అసహ్యం!

"ఏం సంధ్యా! నీ నుంచి నిష్కల్మషమైన స్నేహాన్ని వాంఛిస్తున్నాను స్నేహితులుగా మసలుకుందాం! ఇట్లా చీకటిలో బ్రతకలేం సంధ్యా!"

"మీరు నన్ను పెళ్ళి చేసుకోకుండా వుండవలసింది!"

"నువ్వు నన్ను ఒప్పుకోకుండా వుండవలసింది!"

సంధ్య చటుక్కున కళ్ళెత్తి అతని కళ్ళల్లోకి చూచింది అతని పెదవులపై స్నిగ్ధ మనోహర మందహాసం! వెన్నెల లాంటి ఆ మందహాసంతో సంధ్య క్షణకాలం సర్వం మరచిపోయింది స్నేహ మాధుర్యం నిండిన అతని చూపులు ఆమెను అమృతాభిషేకం చేస్తుంటే సంధ్య కూడా చిరునవ్వు నవ్వింది

"ఈ పెళ్ళి జరక్కపోతే ఒక మధుర సుకుమార భావం చచ్చిపోయేది! భగవంతుడు నిర్దయుడు కాడు! స్వచ్ఛతను కోరుకుంటాడు – అవునా!"

వీణలా పలుకుతున్న ఆ మాటలలోని సంగీతం సంధ్య హృదయంలోకి సూటిగా చొచ్చుకుపోతున్నది గుండె లోతుల్లో సన్నగా హిందోళం పలుకుతున్నది! సంధ్య మాట్లాడలేదు

జరిగిన కథ-13: సంధ్య, మధులు ప్రేమించుకొంటారు కాని పెళ్ళి చేసుకోలేకపోతారు. తన చెల్లెలు భవిష్యత్తు బాగుకై మధు మాధవిని చేసుకొంటాడు. అనుకోని పరిస్థితులలో ఇష్టం లేకపోయినా గీత కోసం సంధ్య మధు స్నేహితుడు శ్రీకాంత్‌ను వివాహం చేసుకొంటుంది. గీత పెళ్ళి మూర్తితో జరిగిపోయింది. మూర్తి మొదటి భార్య రాధ పిచ్చిలో తోయడం వల్ల మూర్తి తల్లి మరణించింది. మూర్తి రాధను ఆసుపత్రిలో చేర్పిస్తాడు. మూర్తి, గీత శ్రీకాంత్ వాళ్ళింటికి వచ్చారు. ఎంత సర్దుకున్నా సంధ్య మనస్సు శ్రీకాంత్‌ను భర్తగా అంగీకరించదు. ఆమె మధుకి రాసిన ఉత్తరం శ్రీకాంత్ చదువుతాడు. సంధ్య మెడలో మాంగల్యం తెంపేయబోతే వారిస్తాడు శ్రీకాంత్. మూర్తి, గీత వెళ్లిపోతారు. సంధ్య మళ్ళీ ఉద్యోగంలో జాయిన్ అయ్యింది. కానీ ఆఫీసులో వారి అవాంఛనీయ సంభాషణలు విమల చెప్పగా విని ఉన్న పళంగా ఆఫీసునుంచి ఇంటికి వచ్చేసింది. సంధ్య మనసు శ్రీకాంత్ పట్ల మృదువుగా మారుతుంది. మూర్తి మొదటి భార్య రాధ ఆస్పత్రిలో మరణించింది. రాధ మరణానికి తనే కారణం అని తలపోసిన మూర్తి ఇల్లు విడిచి వెళ్ళిపోయాడు. గీత తల్లితో కలసి బెంగుళూ వెళ్లి పోయింది. శ్రీకాంత్ సంధ్యతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడను ఉపక్రమించాడు.

"నువ్వు రాజీకొచ్చినట్లేగా –"

సంధ్య ఉలిక్కిపడింది. స్వప్నంలోంచి వాస్తవంలో కొచ్చింది

"ఆ మాట అనకండి! మధు మాట మీద ఈ ఇంట్లో ఉంటానంతే! ఊరికే వుండను! నాకు చాతనైన పని చేస్తూ "

సంధ్య నోరు తన అరచేత్తో మూస్తూ అన్నాడు శ్రీకాంత్

"నువ్వు మాట్లాడకు! ఇంతకంటే మౌనంగా వుండటమే బాగుంది!" సంధ్య ఏదో చెప్పబోయింది. అతను అడ్డు వచ్చాడు

"ఇన్నాళ్ళ నుంచీ నాతో మాటైనా మాట్లాడనిదానివి –ఇవ్వాళ నా పెళ్ళి గురించి ఇన్నిసార్లు చెప్తున్నావు!" శ్రీకాంత్ వ్యంగ్యంగా అన్నాడు ఇంతలో లోపల నుంచి ఫోను గణగణా మ్రోగసాగింది శ్రీకాంత్ రిసీవ్ చేసుకుని మాట్లాడు తున్నాడు.

"ఓ, నువ్వా! ఎప్పుడొచ్చావు? ఏమిటీ కూతురు పుట్టిందా! సరే, రేపు రండి – తొమ్మిది గంటలకల్లా రండి!" ఫోను పెట్టేశాడు శ్రీకాంత్

★ ★ ★ ★ ★ ★

పొద్దున్నే లేచి నలుగురికి టిఫిన్, కాఫీ సిద్ధం చేయించింది సంధ్య ఎవరొస్తున్నారో తెలియదు తొమ్మిది గంటలకి కారులోంచి ప్రకాష్ భార్యతో దిగాడు. ప్రకాష్ భార్య చేతుల్లో మూడు నెలల పాప వున్నది ఉషాదేవిని చూడగానే ఆ రాత్రి సంఘటన చప్పున గుర్తు వచ్చింది సంధ్యకు ఉషాదేవి, సంధ్య కబుర్లలో పడ్డారు. ప్రకాష్ ఏ విషయమో చాలా తీవ్రంగా శ్రీకాంత్‌ని దండిస్తున్నాడు శ్రీకాంత్‌తో మాట్లాడుతున్నాడేగాని అతని దృష్టంతా పాప మీదే వుంది

"ఉషా! పాప జాగ్రత!" "ఉషా! పాప దొర్లుతుందేమో?" "ఉషా! అంతసేపు పడుకుందేం? చూడు!" అంటూనే వున్నాడు ఇంతలో పాప లేచింది ప్రకాష్ గబుక్కున లేచి వచ్చి పాపనందుకున్నాడు పాప ఏడుపు మొదలు పెట్టింది

"ఆకలేస్తున్నదేమో – చూడు!" అంటూ పాపని అందించాడు ఉషాదేవి లోపలికెళ్ళి పాపకు పాలిచ్చింది కడుపు నిండిన పాప నవ్వసాగింది పాప పేరు అపర్ణట ముద్దుగా 'అపూ' అంటున్నాడు ప్రకాష్

టిఫెన్, కాఫీలు పూర్తి చేసిన తర్వాత శ్రీకాంత్, ప్రకాష్ బయటకు వెళ్ళారు ఉషాదేవి చెప్పసాగింది

"తనకి పాపంటే ప్రాణం! ఒక్క రోజు కూడా వదిలి వుండలేదు అది ఏడిస్తే చాలు ఆయనకి తోచదు – ఎన్ని రకాల గౌన్లు తేస్తారో! ఉషాదేవి చెప్పుకుపోతున్నది

వంట చేస్తూనే సంధ్య ఆలోచిస్తున్నది శ్రీకాంత్‌కి పిల్లలంటే చాలా ముద్దు పిల్లలు లేని ఇల్లు శిధిల దేవాలయం అన్నాడొకసారి ఎవరితోనో! శ్రీకాంత్‌కి ఎట్లాగయినా పట్టుబట్టి పెళ్ళి చెయ్యాలి! మనోరమనే బ్రతిమాలితే చేసుకుంటుందేమో! శ్రీకాంత్ ఒప్పుకోవద్దూ

"ఏమిటి? మీరింకా పిల్లలు వద్దనుకుంటున్నారా!" ఉషాదేవి మాటలకు సంధ్య ఉలిక్కిపడింది

"అబ్బే అదికాదు !" అప్పుడే వచ్చిన ప్రకాష్, శ్రీకాంత్ గుమ్మంలో నిల్చునుంటే సంధ్య ఆగిపోయింది

ఉషాదేవి చేతిలోంచి అపర్ణని అందుకున్నాడు పాప మీ పోలికో రంగు మాత్రం మా ప్రకాష్‌ది!" పాప బుగ్గలు తన చెంపల కానించుకుంటూ అన్నాడు శ్రీకాంత్

తెల్లగా, బలంగా ఆరడుగుల ఎత్తులో హుందాగా నిలబడి వున్న శ్రీకాంత్ పాపతో మరింత గంభీరంగా కనిపించాడు సంధ్య కళ్ళకి భోజనాల సమయంలో పాప ఏడవటం మొదలుపెట్టింది సంధ్య ఎత్తుకుంది ఆ పసి పాప స్పర్శలో మాధుర్యం కన్పించింది సంధ్యకు ఒకసారి గీత కొడుకుని చూసి రావాలని కూడా అనిపించింది భోజనాలయాక ప్రకాష్ బొంబాయి ట్రంక్‌కాలు బుక్ చేశాడు కాసేపు అందరూ విశ్రమించారు మూడు గంటలకి ఫోను వచ్చింది

"హలో! మూర్తి ఆ నేనే ప్రకాష్‌ని రేపు రాత్రికి బయలుదేరుతున్నాం! ఎయిర్‌పోర్ట్‌కి కారు పంపు! అక్కడి ఫైల్సన్నీ ఫైనలయి పోయినట్లేగా . అన్నట్టు మూర్తి! మన కొత్త ఏజన్సీకి పార్ట్నర్ దొరికాడు వచ్చాం తర్వాత వివరాలు చెప్తాను! అసలా ఏజన్సీ అతనిదే! పేరుకి మాత్రమే మనం పార్ట్నర్లులం . .. ఉంటాను!" ఫోను పెట్టేశాడు ప్రకాష్.

"మూర్తి ఎవరు?" శ్రీకాంత్ అడిగాడు.

"నా కొత్త సెక్రటరీ! ఖలే వాడులే! నాకు చాలా తమాషాగా తటస్థపడ్డాడు. ఏదో బాధలో పూరొదిలి తిరుగుతున్నాడు మాటల్ని బట్టి చదువుకున్న వాడని గ్రహించి పట్టుకొచ్చి ధైర్యం చెప్పి మనిషిని చేసేసరికి నా పెద్దలు దిగొచ్చారు! చాకులాంటి మనిషి! ఇంత చిన్న వయసులో అంత వైరాగ్యం ఎందుకొచ్చిందో? పాపం అతని మనసు బాగా దెబ్బతిన్నది ఇప్పుడు ఫరవాలేదు బాగానే వున్నాడు పెళ్ళి చేసుకోమంటే చాలు ఎగిరిపడతాడు పారిపోతాడేమోనని ఆ సంగతి ఎత్తం!"

"ఎట్లా వుంటాడు?" ఆలోచనగా అన్నాడు శ్రీకాంత్ అక్కడే ఎదురుగా కూర్చున్న సంధ్య సోఫాలో ముందుకు వంగి నిటారుగా అయింది

"ఎట్లా వుండటమేమిటి? మేము కలకత్తా వెళ్ళినప్పుడు ఫోటోలు తీసుకున్నాం అవి డెవలప్ చేయించడం పడలేదు నిన్న చేయించాను ఇందులో వున్నాడు చూడు! ఒక ఫోటో అందించాడు

సంధ్య చూచి ఆశ్చర్యంతో మన మూర్తే! అంది

"రేపు మీతో పాటు నేనూ, సంధ్యా కూడా బొంబాయి వస్తాం!" అన్నాడు శ్రీకాంత్.

ప్రకాష్ ఎగిరి గంతేసినంత పని చేశాడు.



రాగసంధ్య

"ఎన్నాళ్ళకు నీ నోటి నుంచి ఆ మాట విన్నాను! సరే, ఇన్నేళ్ళనుంచీ రమ్మంటుంటే రాని నువ్వు ఇప్పుడొస్తున్నావంటే ఏదో బలమైన కారణం వుండి వుండాలి! నువ్వు కారణం లేకుండా ఏ నిర్ణయమూ తీసుకోవు!"

ప్రకాష్‌కి క్లుప్తంగా మూర్తి కథంతా చెప్పాడు మూర్తి కథ విన్న ప్రకాష్, ఉషాదేవి కూడా ఆశ్చర్యపోయారు

★ ★ ★ ★ ★ ★

బెంగుళూరులో శ్రీనిలయం ముందు కారాపి లోపలకు వస్తున్న వ్యక్తుల్ని చూసి సుందరమ్మ మొదట నిర్ఘాంతపోయింది పిల్లవాడికి పాలు పట్టి అప్పుడే తలుపులు వేద్దామని బయటకు వచ్చింది. వరసగా ఒక్కొక్కళ్ళనీ కళ్ళు పెద్దవి చేసుకుని చూసింది శ్రీకాంత్, సంధ్య, మూర్తి, వెనక మరో అపరిచిత వ్యక్తి.

"పిన్నీ కులాసాగా వున్నావా! గీత వుందా!" అంటూ లోపలికొచ్చింది సంధ్య.

సుందరమ్మకు మూర్తి రూపం మసక మసకగా కనబడసాగింది ప్రకాష్‌కి శ్రీకాంత్‌కి మధ్యలో కూర్చున్నాడు మూర్తి

"ఏమిటే అమ్మాయ్! నేను చూస్తున్నది కలా, నిజమా ! నిజంగానే అల్లుడు గారు వచ్చారంటావా!" సంభ్రమంగా అంటున్న సుందరమ్మను చూస్తుంటే నవ్వు వచ్చింది సంధ్యకు

"నిజమే పిన్నీ! ఆయన బలవంతంగా పట్టుకొచ్చారు. ఆ పక్కనున్న ఆయన ప్రకాశరావు గారని పెద్ద బిజినెస్ మాన్ ఆయన దగ్గరే ప్రస్తుతం మూర్తిగారుంది. వాళ్ళిద్దరూ స్నేహితులు. మాటల సందర్భంలో తెలుసుకున్నారు వెళ్ళి తీసుకొచ్చాం నాకు వీడ్ని చూడాలనిపించి నేను కూడా వచ్చాను!" గీత కొడుకుని చేతుల్లోకి తీసుకుంటూ అంది సంధ్య గీత కొడుకు ముద్దుగా వున్నాడు లేత పెదవులతో చిన్నగా నవ్వుతున్నాడు ఇంతలో శ్రీకాంత్ చెయ్యి పట్టుకుని మూర్తిని కొడుకు దగ్గరకు తీసుకొచ్చాడు మూర్తి కొడుకుని చూడటానికి కూడా భయపడ్డాడు. సంధ్య చేతుల్లోంచి పిల్లవాడ్ని తీసుకుని బలవంతంగా మూర్తి చేతుల్లో పెట్టాడు తదేకంగా పిల్లవాడ్ని చూసి కాసేపు ఎత్తుకుని అక్కడే మంచం మీద పడుకోబెట్టాడు ప్రకాష్, శ్రీకాంత్ మూర్తిని ఉత్సాహంగా నవ్వించటానికి ప్రయత్నం చేస్తున్నారు. గీత లేదు ఆఫీసుకి వెళ్ళింది సాయంత్రం అవుతున్నకొద్దీ మూర్తికి గుండెలు వేగంగా కొట్టుకో సాగినయి. సాయంత్రం టిఫిను చేసి కాఫీ తాగుతుండగా గీత వచ్చింది.

"ఓ, బావగారా! ఎప్పుడొచ్చారు? కులాసాగా వున్నారా! అక్క వచ్చిందా!" అంటూనే లోపలికెళ్తూ ఓరగా మూర్తిని చూచింది. కాళ్ళు కడుక్కుని కొడుకు దగ్గరకెళ్ళింది సంధ్యతో మాట్లాడుతూ కాఫీ తాగింది. స్నానం చేసి బొట్టు పెట్టుకుని సంధ్య దగ్గరే కూర్చుని జడ అల్లుకుంది పిల్లవాడ్ని తీసుకుని కాసేపు ముద్దాడింది సుందరమ్మ వంట ప్రయత్నంలో వుంది.

"మీ ఆయనొచ్చాడు! చూశావా!" సంధ్య గీత ధైర్యానికి, ఆత్మ నిగ్రహానికీ విస్తుపోతూ అంది

"ఆ, చూచాను! ఎక్కడ్నుంచి పట్టుకొచ్చారు?"

"నీకు అతని మీద కోపంగా వుందా!"

"కోపమెందుకు? వుంటే జాలుండాలి గాని!"

ఇంతలో బయట నుంచి "గీతా!" అంటూ శ్రీకాంత్ పిలిచాడు పిల్లవాడితో టీ బయటకొచ్చింది గీత అక్కడ మూర్తి, ప్రకాష్ లేరు.

"గీతా! అదృష్టవశాత్తూ మూర్తిని పట్టుకోగలిగాం! ప్రకాష్ అతన్నిక్కడే వదిలి వెళ్తానంటున్నాడు ఇదివరకు ఒప్పందం ప్రకారం మూర్తి ఇక్కడ ఈ ఎస్టేటు వ్యవహారాలన్నీ చూసుకుంటాడు. అతన్ని జాగ్రత్తగా నేర్పుగా మనిషిని చేసుకుని దక్కించుకోవటం నీ చేతుల్లో వుంది!"

"బావగారూ! నాదేముంది! నేను మామూలుగానే వుంటాను. కానీ, నా ముఖం చూస్తూనే బిగుసుకు పోయే మనిషిని నేనేం పట్టుకోగలుగుతానో!"

ఇంతలోనే మూర్తి, ప్రకాష్ వచ్చారు. శ్రీకాంత్ ప్రకాష్‌తో ఎస్టేటు చూడటానికి వెళ్తూ సంధ్యను కూడా తీసుకెళ్ళాడు. శ్రీకాంత్ సంధ్యను రమ్మనటంలో వుద్దేశం గ్రహించిన సంధ్య మారు మాట్లాడకుండా వాళ్ళతో బయలుదేరింది.

"కులాసాగా వున్నారా?" గీతే పలకరించింది

మూర్తికి నవనాడులూ కుంగిపోయినట్లయింది.

"గీతా నన్ను క్షమించగలవా!"

"మీరేం తప్పు చేశారని? ఆ స్థితిలో వున్న వాళ్ళెవరైనా అట్లాగే ప్రవర్తిస్తారు!"


గీత మాటల్లో దెప్పి పొడుపు వినపడింది మూర్తికి

"నా బలహీనత అట్లాంటిది! జరిగింది మర్చిపో గీతా! మనం కొత్త జీవితం ప్రారంభిద్దాం!" పిల్లవాడ్ని ఎత్తుకుని గుండెలకి హత్తుకుంటూ అన్నాడు మూర్తి

గీత మనసు ఆనందంతో పరవళ్ళు తొక్కింది పక్కనే అనుమానం కూడా తొంగి చూచింది! నిలకడ లేని మనిషి! ఎన్నాళ్ళ మురిపమో ఇది!

మర్నాడు ప్రకాష్ వెళ్ళిపోయాడు మూర్తి తిరిగి రావటంతో శ్రీకాంత్‌కి కొత్త ఉత్సాహం వచ్చింది ఎస్టేటు అంతా అమ్మేద్దామనుకున్న ఆలోచనకి స్వస్తి చెప్పి దాదాపు పదిహేను రోజులు అక్కడే వుండిపోయాడు శ్రీకాంత్ అక్కడి వ్యవహారాలన్నీ దాదాపు ఒక ఒడ్డుకి వచ్చినట్టే ఆ పదిహేను రోజులూ శ్రీకాంత్ మూర్తితో పాటు తిరిగి అన్ని వ్యవహారాలూ అతనికి చక్కగా విశదం చేశాడు ఒక్కోసారి ఎకౌంటు తేలకపోతే మూర్తిని పంపి తను చూచుకునేవాడు ఆ రోజుల్లో రాత్రిళ్ళు రెండు గంటలు కూడా అయేది బెంగుళూరుకి దగ్గర్లో వున్న పల్లె అది! అది కూడా ఊరికి కొంత ఎడంగానే వుంది యాభై ఎకరాల భూమిలో శ్రీకాంత్ చిన్న ఇల్లు కట్టించాడు అందులో ముందు రెండు గదులు ఆఫీసు రెండు బెడ్ రూమ్స్ ఒక వంట గది ఆనుకుని భోజనాల గది చిన్న డ్రాయింగ్ రూము అది తను ఆఫీసు పని మీద వచ్చినప్పుడు వుండటానికి కట్టించుకున్న చిన్న కాటేజి! అందుకని ఎక్కువ విశాలంగా వుండదు అక్కడ నుంచి గీత రోజూ బస్సుతో వెళ్తుంది ఈ టీ ఎస్టేటులో ప్రకాష్, శ్రీకాంత్ కాక ఇంకో పార్ట్నర్ వున్నాడు ప్రకాష్‌కాని,ఆ పార్ట్నర్ కాని ఆ ప్రాంతానికి రారు అంతా శ్రీకాంతే చూచుకుంటాడు వాళ్ళని ఒప్పించి ఈ ఎస్టేటు అమ్మేద్దామనుకున్నాడు అప్పుడే ప్రకాష్, రెండో పార్ట్నరు వాళ్ల పార్ట్నర్ షిప్ వదులుకున్నారు కారణమేమిటంటే వాళ్ళకు దూరమవటం ఒకటి! శ్రీకాంత్ లేకపోతే అది నడవదని ఒకటి! ఆ డబ్బు తానే కట్టి మొత్తం తనే సొంతం చేసుకున్నాడు ప్రకాష్‌తో వ్యవహారాలన్నీ తేల్చుకుని ఆ ఎకౌంట్సు సెటిల్ చెయ్యటానికి శ్రీకాంత్ చాలా శ్రమపడ్డాడు అతని నేర్పరితనానికి మూర్తి ఆశ్చర్యపోయాడు కూడా! విశ్రాంతిగా రెండు రోజులు వుండి హైదరాబాదు వెళ్ళి పోవాలనుకున్నాడు సంధ్య కెక్కడయినా ఒకటే ఒకటే మౌనం! ఇక్కడ కొచ్చిన తర్వాత కాస నయం! గీత కొడుకుతో కాలక్షేపం చేస్తున్నది, అప్పుడప్పుడు ఆ మార్పు కూడా శ్రీకాంత్‌కి ఆశ్చర్యంగానే వుంది వంట సుందరమ్మ చేసేది గీత ఎనిమిదిన్నరకే వెళ్ళిపోయేది పది గంటలకి శ్రీకాంత్, మూర్తి భోజనం చేసేవారు తరువాత సుందరమ్మ, సంధ్య భోజనాలు పూర్తి చేసేవారు సాయంత్రం వరకూ పని లేదు సంధ్య కాసేపు ఎస్టేటంతా తిరిగేది లేకపోతే గదిలో పడుకునేది ఆ ఇల్లు చిన్నదవటం మూలంగా పడుకోవటానికి ఇబ్బందిగా వుండేది ఒక బెడ్ రూములో మూర్తి, గీత పడుకునేవారు ముందున్న చిన్న డ్రాయింగ్ రూములో సుందరమ్మ పడక రెండో బెడ్ రూము సంధ్య, శ్రీకాంత్ వాడుకునేవారు ఆ గదిలో ఒకటే డబుల్ కాట్ వుంది కనీసం సోఫా కూడా లేదు రెండు మూడు గార్డెన్ ఛైర్స్ వున్నాయి సంధ్య పడుకుని నిద్రపోయేది మొదటి రోజు ఆ మంచం మీద ఎట్లా పడుకోవాలో తెలియక చాలాసేపు ఇద్దరూ చెరో కుర్చీలో కూర్చున్నారు ఎంతసేపని అట్లా కూర్చోగలరు శ్రీకాంత్ చివరికి అన్నాడు "సంధ్యా! నేను కింద పడుకుంటాను నువ్వు మంచం మీద పడుకో!"

ఈ రోజుల్లో, మంచి పంటకోసం ప్రముఖ రైతు రామయ్య నిప్పోమీదే ఎంతగానో ఆధారపడుతున్నారు.



"నిప్పో మీ నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చేయదు"

రామయ్య తన గ్రామంలో ప్రముఖ రైతు. ఆయనకు పెద్ద పొలం వుంది. దానిని ఆయన ఎంతో శ్రద్ధతో కాపాడుకుంటారు.

"నిప్పో స్పెషల్ నా - ట్రాన్సిస్టర్‌లోనూ, నా టార్చ్ లోనూ వేస్తే నాకు రెండు లాభాలు కలుగుతాయి. రేడియోలో తాజా వ్యవసాయ వార్తలను వింటాను. చీకటిలో నా పొలాన్ని చూసుకోడానికి టార్చ్ చాలా తోడుగా వుంటుంది.

అది నమ్మకమైన శక్తి. అన్ని సమయాలలోనూ ప్రకాశవంతమైన కాంతి, శ్రావ్యమైన శబ్దం లభిస్తాయని నాకు బాగా తెలుసు.

అస్థిరమైన రైతు జీవితంలో నిప్పో వున్నందుకు ఎంతో ఆనందించాలి."




నిప్పో బ్యాటరీ మీ నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చేయదు.

National NIPPO Batteries

నిప్పో బ్యాటరీలు – జపాన్ దేశపు నేషనల్ వారి సాంకేతిక విజ్ఞానంతో తయారుచేయబడినవి.

INL/7B/84/TEL



ఎం. సి. యస్. ఆర్. – వేణమ్మపేట

★ మైసూరులోని ఆల్ ఇండియా మెడికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్‌కు స్వయంగా వెళ్ళి పరీక్షించుకోవాలా? లేక పోస్టు ద్వారా సమస్యలను వ్రాసిన సలహాలిస్తారా?

● స్వయంగా వెళ్ళి పరీక్ష చేయించుకోవటమే ఉత్తమం పోస్టు ద్వారా వారు సంప్రదింపులు జరపరు

యస్. జి. వి. కె. – నారాయణ్‌పేట

★ టిటనస్ అనే జబ్బు ఎలా వస్తుంది? అందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? ఈ జబ్బు నయమయిన తరువాత తిరిగి వస్తుందా?

● క్లాస్ట్రిడియం టిటనై అనే సూక్ష్మక్రిమి వల్ల టిటనస్ వస్తుంది లోతుగా తగిలిన గాయాలలో, గాలి వెలుతురు లేకపోవడం వల్ల ఈ క్రిమి బాగా పెరుగుతుంది

సం॥నికి ఒకసారి టిటనస్ టాక్సాయిడ్ ఇంజక్షన్ చేయించుకోవటం గాయాలు తగిలినప్పుడు ఆ చోట బాగా కడిగి శుభ్రం చేయటం తీసుకోవలసిన జాగ్రత్తలు

ఒకసారి నయమయిన తర్వాత మరోసారి రాదనటానికి లేదు

ఆర్. వి. కె. – బొంబాయి

★ స్త్రీ బహిష్టు సమయంలో సంభోగించిన పురుషునికి ఏమైనా చెరుపా? స్త్రీ ఆ సమయంలో నున్నపుడు నిరోద్ వాడితే ఏమైనా కలుగునా? వేశ్యలతో నిరోద్ వాడి సంభోగించిన ఏమైనా కలుగుతుందా?

● ఏ విధమైన చెరుపు లేదు గాని చిరాకు అసహ్యం మాత్రం ఉంటుంది మామూలుగానే ఏమీ కానప్పుడు నిరోద్ వాడితే హాని ఎలా కలుగుతుంది? వేశ్యలతో సంభోగించటం అసలు తప్పు నిరోద్ వాడటం తప్పుని కప్పిపుచ్చటానికే కదా! నిరోద్ వాడకుండా వేశ్యల దగ్గరికి వెళితే ప్రమాదాన్ని కొని తెచ్చుకోవటమే

యు. వి. ఆర్. – హనుమకొండ

★ గత రెండు నెలలుగా నా మోకాలు క్రింది బాగము నునుపుగా నూనె రాసినట్టు వుంది ఇది ఏదో వ్యాధి అని రేడియోలో చెప్పగా విన్నాను

● తెల్లనివన్నీ పాలు మెరిసేదంతా బంగారం కాదని మీకే తెలుసుగా చర్మం నున్నగాను జిడ్డుగాను ఉన్నంత మాత్రాన లెప్రాసీ అని అనుకోవటం పొరపాటు అనుమానం ఉన్నప్పుడు లెప్రాలజిస్టులకి చూపించాలి

ఎ. ఎన్. ఎస్. – గొల్లపూడి

★ నా ఎడమ చేతికి కణితి లేచినది వెంటనే ఆపరేషన్ చేయించినాను అప్పటి నుండి నా ఎడమ చేతి చివరి రెండు వేళ్ళు వంగిపోయి పైకి లేవటం లేదు వేళ్ళు నెప్పిగా వున్నవి మరల ఈ వేళ్ళు సరిగా వస్తాయా? నా వయస్సు 16 సంవత్సరములు

● ఆపరేషన్ చేసే సమయంలో ఆ వేళ్ళకి వెళ్ళే నరాలు దెబ్బ తిని ఉంటాయేమో! ఏ సంగతీ సర్జన్లు నిర్ధారణ చేయవలసి ఉంటుంది క్రమబద్ధంగా వేళ్ళకి వ్యాయామం చేయటం వల్ల గాని, ఆ చోట ఉన్న టెండన్లను శస్త్ర చికిత్స ద్వారా సరిచేయటం వల్ల గాని పరిస్థితి బాగవుతుంది □

రాగసంధ్య

దిండు తీసుకుని శ్రీకాంత్ కింద పడుకున్నాడు సంధ్య మంచం మీద పడుకున్నది కొంత సేపటికి మెలకువ వచ్చి చూసేసరికి అతను గడ గడ వణికిపోతున్నాడు అతన్ని లేపి మంచం మీద పడుకోమని సంధ్యే అడగవలసి వచ్చింది ఇద్దరూ ఒకే మంచం మీద చెరో వైపూ పడుకున్నారు ఆ రాత్రి రగ్గు కూడా సమస్యే అయింది మర్నాడే శ్రీకాంత్ రెండో రగ్గు తెప్పించాడు అప్పటి నుంచీ రాత్రి ఎంత పొద్దుపోయి వచ్చినా సంధ్య పక్కనే దూరంగా ఒదిగి పడుకునేవాడు ఒక్కో రోజు పనుల వత్తిడి వల్లా, మానసికమైన ఆందోళన వల్లా నిద్ర పట్టేది కాదు సంధ్య నిద్రపోయేదో లేదో తెలియదు కాని మంచం చివర అటు తిరిగి పడుకున్న మనిషి తెల్లవారే వరకూ అట్లాగే పడుకునేది! సంధ్యని తీసుకుని మైసూరు, బెంగుళూరు తిరిగి రావాలని శ్రీకాంత్‌కి చాలా కోరిక కలిగింది కాని, సంధ్య ఒప్పుకుంటుందో లేదో!

సంధ్య ఒప్పుకుంది కాని వాళ్ళతో పాటు గీతను, మూర్తిని, సుందరమ్మను కూడా బయలుదేరతీసింది శ్రీకాంత్‌కి అవేవీ కొత్త ప్రదేశాలు కావు! ఇదివరకంతా తిరిగినవే! సంధ్యతో ఏకాంతంగా తిరగాలని, చూపించాలనీ ఎంతో అనుకున్నాడతను కొంత ఆశాభంగమైనా అందర్నీ తీసుకెళ్ళక తప్పలేదు శ్రీకాంత్‌కి ఉత్సాహమే చచ్చిపోయింది కేవలం డ్రైవరులాగా జూ, మహారాజా ప్యాలెస్, కృష్ణసాగర్ డామ్ చూపించాడు జూలో తెల్ల కాకులు అందర్నీ ఆకర్షించినయి మర్నాడు బృందావన్ గార్డెన్స్‌కి వెళ్ళారు ఆ రోజుకి ఆ ఒక్క ప్రోగ్రామే! మూర్తీ, గీత రాలేదు సుందరమ్మ మాత్రం పిల్లవాడిని తీసుకుని వచ్చింది వాణ్ని ఎత్తుకుని నడవలేక పోవటంతో సంధ్యకు వాడితోనే సరి పోయింది సుందరమ్మ బృందావన్ గార్డెన్స్ చూడకపోతే వచ్చే నష్టమేమిటో శ్రీకాంత్‌కి బోధపడలేదు సాయంత్రందాకా గడిపి బయలుదేరబోయే ముందు అన్నది సుందరమ్మ – 'నేను రానంటే బలవంతంగా లాక్కొచ్చావు! వీడు చూడు నలిగిపోయాడు – చేతుల్లో నిలవటం లేదు!'

శ్రీకాంత్ సంధ్యవైపు చూచాడు సంధ్య పసివాడిని సముదాయించటంలో సతమతమవుతున్నది వాడు కారులో కాస్త నిద్రపోయినా ఇంటి కెళ్ళేసరికి జ్వరం వచ్చింది మర్నాడు గీత సెలవుపెట్టవలసి వచ్చింది శ్రీకాంత్ గీతను ఉద్యోగం-మానెయ్యమని సలహా ఇచ్చాడు మూర్తి కూడా ఆ విషయమే బల పరచటంతో ఆ నెలాఖరు వరకూ చేసి మానెయ్యాలనే గీత నిర్ణయించుకుంది ఆ రోజు శ్రీకాంత్ బలవంతంమీద సంధ్య అతనితో బయలుదేరక తప్పలేదు అదికూడా అతను గీతకు రెండు చీరలు కొందామనుకున్నాడు సెలక్షనుకి గీత రావటానికి వీలు లేకుండా కొడుక్కి జ్వరం వచ్చింది కాబట్టి సంధ్య వెళ్ళక తప్పలేదు అతను సరాసరి చీరల కొట్టుకు తీసుకు వెళ్ళలేదు స్టేడియం, కబ్బన్‌పార్కు, గణపతి ఆలయం చూపించాడు అయిష్టంగా, మౌనంగానే అతని వెంట తిరిగింది లాల్‌బాగ్ నర్సరీలో ఎన్నో గులాబీ అంట్లు కొన్నాడతను తన తోటను లాల్‌బాగ్‌లా మార్చాలని అతని తాపత్రయమా అనుకుంది సంధ్య! సాయంత్రానికి చాముండేశ్వరి ఆలయానికి వెళ్ళారు ఆ సాయం సమయంలో ఆ ఆలయం నుంచి క్రిందకు చూస్తూ, పచ్చని ఆ లోయ అద్భుత సుందర రూపం మనసులో శాశ్వతంగా చిత్రించుకుంది సంధ్య

చాముండేశ్వరి దివ్య కరుణ తమపై ప్రసరించాలని వేయి విధాల మొక్కుకున్నాడు శ్రీకాంత్ ప్రకృతి అద్భుత సౌందర్యాన్ని అనుభవించటంలో లీనమైపోయింది సంధ్య! హృదయం లలితంగా సున్నితంగా సుకుమారంగా అద్భుతంగా స్పందించసాగిందామెకు! ఈ సుందర దృశ్యాన్ని చూడటానికి అవకాశమిచ్చిన శ్రీకాంత్‌కి నిజంగా తాను ఋణపడివుంది అక్కడనుంచి కదల బుద్ధి కాలేదామెకు! శ్రీకాంత్ కూడా తొందరపెట్టలేదు చాలాసేపు అక్కడే కూర్చుని తిరిగి వచ్చేశారు మధ్యదోవలో చీరల మాట గుర్తు వచ్చింది శ్రీకాంత్‌కి సంధ్య తను చూచిన సుందర దృశ్యాల్ని తిరిగి తిరిగి దర్శింపచేసుకుంటూ సీటులో వెనక్కు వాలి కూర్చున్నది

ఆ రాత్రంతా సంధ్య కలల్లో పచ్చని ప్రకృతి మంగళరాగాలాపాన చేస్తూనే వుంది మర్నాడు మళ్ళీ శ్రీకాంత్‌తో బయలుదేరవలసి వచ్చింది ఈసారి శ్రీకాంత్ సంధ్యకు పెద్ద శిక్షే విధించాడు అరవై నాలుగు అడుగుల ఎత్తు 'శ్రావణబెళగొళ' ఎక్కించి దైవ దర్శనం చేయించాడు

(ఇంకా ఉంది)

సినియారిటీ

మంత్రవాది మహేశ్వర్

కృష్ణమూర్తి మంచి సిన్సియర్ వర్కర్.

ప్రభుత్వ కార్యాలయాలలో అంత సిన్సియారిటీ బహూశా ఏవరికీ వుండదన్నా ఆశ్చర్యం లేదు.

—పనిమీద ఎంత శ్రద్ధ చూపిస్తాడో అంత ఖచ్చితం. దాంతో కొన్ని సమస్యలూ ఎదుర్కోవలసి వచ్చేది ఆఫీసులో.

—శలపు ఎంతో అవసరమైతేనే కావీ పెట్టేడు. ఎన్నోసార్లు అతని ఎర్న్డ్ లీవ్ లాప్స్ అయిపోవడం కూడా జరిగింది,

—అబద్ధమాడడు


—చాడీలు చెప్పడు

—లంచం పుచ్చుకోడు

—ఆఫీసులో నిద్రపోడు.

—కాకాపట్టడు. — ఇలాంట గుణాలుండబట్టే పదిహేనేళ్ళ నుంచి గుమాస్తా స్థాయి నుంచి ఎదగలేక పోయావు అన్నారు కొందరు. దానికి తను ఒప్పుకోలేదు.

చదివిన ఎం.ఎ, మేథమేటిక్స్, థియేటర్ ఆర్ట్స్ డిప్లొమో, సంగీత పరిజ్ఞానం ఏమీ పెద్దగా ఉపయోగపడలేదు. అందుకు మూర్తి బాధపడనేలేదు



చాలా మంది ఆఫీసర్లు మారారు. అందరితో అన్ని వేళలూ ఫర్‌గా వుండకపోయినా, వారి చేతే కొన్ని సార్లు పొగడబడ్డాడు కూడా.

కృష్ణమూర్తి పన్జేసే ఆఫీసుకి కొత్త ఆఫీసర్ ఆంజనేయుల్ని వేశారు.

కృష్ణమూర్తి 'ఖచ్చితం' — ఆయనకి, ఆఫీసరుకి 'అభిప్రాయభేదం' తీసుకొచ్చింది.

ఇతగాడు 'యస్' అన్న కొన్నింటికి అతను 'నో' అనేవాడు వర్క్ డిలే అయ్యేది. దాంతో కృష్ణమూర్తి రూల్ నోట్ చేసేవాడు. దాంతో ఆఫీసర్ 'అగ్గిరాముడు' అయిపోయేవాడు.

మొత్తానికి కృష్ణమూర్తి కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్ పాడు చేస్తానని బెదిరించాడు ఒకసారి.

''మీ యిష్టం... నేను ఏతప్పూ చేయలేదు. రూల్స్‌కి వ్యతిరేకంగా నేనే పనీ చేయను. మరొకరితో చేయించుకోమనడమే మీకు నచ్చకపోతే అదే నా యారోగెన్సీ అయితే దానికే మీరు సి. ఆర్. పాడు చేయదల్చుకుంటే చేసుకోండి. దాని వల్ల నాకొచ్చే ప్రమోషన్ ఆగిపోదు. ఇంత వరకూ సి.ఆర్.లో ఏ మచ్చా లేదు. ఒక వేళ మీ చేతితో రెడ్‌మార్క్ పడితే నా సిన్సియారిటీని ఒక రకంగా చంపి యారోగెంట్‌గా నన్ను మార్చిన ఘనత మీకేదక్కుతుంది. కానీ.., నో. అదీ దక్కనివ్వను. ఒకటే మాత్రం గుర్తుంచుకోండి. మీరు పెట్టే రెడ్‌మార్క్ వల్ల నా సిన్సియారిటీని పోగొట్టుకొని ప్రభుత్వాన్ని మోసం చేయలేను. మీయిష్టం'' అని చెప్పేసి వెళ్ళిపోయాడు కృష్ణమూర్తి. '

ఆఫీసర్ అంజనేయులు తీవ్రంగా ఆలోచించాడు. సి. అర్. పాడుచేయడానికి ఎక్కడా అవకాశం కనిపించలేదు నిజానికి.

ఆఫీసర్ ఏంజేయలేదు అనే ఆత్మస్థైర్యం కృష్ణమూర్తిలో వుంది. ఏ తప్పూ చేయని

పథకం సి   మంత్లీ ఇన్‌కమ్ ప్లాన్

	2 సంవత్సరాలు	3 సంవత్సరాలు
	15%	15%

రూ 5000/-ల కనిష్ట మొత్తం, తర్వాత రూ 1000/-ల గుణకములలో— ప్రతి సంవత్సరం ముందుగానే సమాన విలువతో 12 మంత్లీ ఇంటరెస్ట్ వారంట్స్ పంపబడుతాయి కాని మొదటి సంవత్సరపు ఇంటరెస్ట్ వారంట్స్ మాత్రం ఫిక్సెడ్ డిపాజిట్ రసీదుతోపాటు పంపబడుతాయి

(ఋ) ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీటు ప్రకారం కంపెనీ యొక్క సంక్షిప్త ఆర్థిక స్థితి

లయబిలిటీలు	31.8.1984**తో ముగిసిన అవధి	ఆస్తులు	31.8.1984**తో ముగిసిన అవధి
షేర్ క్యాపిటల్	1,22,38,125	ఫిక్సెడ్ ఆస్తులు	1,51,43,726
రిజర్వులు & సర్‌ప్లస్	5,30,542	కరెంటు ఆస్తులు	
సెక్యూర్డ్ అప్పులు	1,54,41,669	లోన్‌లు, &	1,72,48,218
అన్‌సెక్యూర్డ్ అప్పులు	52,37,492	ఎడ్వాన్సులు	
ప్రస్తుత ఋణ బాధ్యతలు మరియు ప్రొవిజన్స్	18,22,603	వివిధ ఖర్చులు	28,78,487
మొత్తం	3,52,70,431	మొత్తం	3,52 70,431

** పని ప్రారంభించిన మొదటి సంవత్సరం కనుక మునుపటి సంవత్సరపు అంకెలు ఇవ్వబడలేదు

(ౠ) డిపాజిట్ల ద్వారా మేము నిబంధనల క్రింద రూ 9,89 01,800/- సేకరించగలము 31-8-1984 నాటికి వాస్తవంగా వున్న ఫిక్సెడ్ డిపాజిట్ల నగటు మొత్తం శూన్యం

(ఌ) కంపెనీ వద్ద ఓవర్‌డ్యూ డిపాజిట్లు లేవు,

(ౡ) కంపెనీ ఇందుమూలంగా ప్రకటిస్తున్నదేమిటంటే—

1 కంపెనీ తనకు అన్వయించే నిబంధనల ఏర్పాట్లకు అనుగుణంగా వర్తిస్తుంది

2 నిబంధనలకు అనుగుణంగా వర్తిస్తుందంటే డిపాజిట్ల తిరిగి చెల్లింపుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హామీ వున్నదని అర్థం కాదు

3 మా ద్వారా స్వీకరించబడే డిపాజిట్లు అన్‌సెక్యూర్డ్ డిపాజిట్లు అవి ఇతర అన్‌సెక్యూర్డ్ బాధ్యతలతో సరిసమానం

డిపాజిట్ల రూపంలో సేకరించబడిన మొత్తం కంపెనీ వారి ప్రస్తుత కార్యాచరణకై వినియోగింపబడును ఈ ప్రకటన అధికార మూలంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల పేరుతో విడుదల చేయబడినది 1/12/1984న జరిగిన మీటింగ్‌లో వారి ఆమోదం పొందినది కంపెనీ డైరెక్టర్లలో ఎక్కువ మంది ద్వారా సంతకం చేయబడిన ప్రకటన ప్రతి ఒకటి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంగళూర్ వారికి అందజేయబడినది

బోర్డ్ ఆర్డర్ ద్వారా
స్టాండర్డ్ మెడికల్ లీసింగ్ లిమిటెడ్ కొరకు
ఎ ఆర్ విశ్వనాథ్, మేనేజింగ్ డైరెక్టర్

స్థలం హైదరాబాద్
తేది 1/12/1984

ముఖ్యాంశాలు

* 31 8 84 తేదీన ముగిసిన కార్యాచరణ అవధి మొదటి ఐదు నెలల్లో సంపాదించిన లాభాల మొదటి డివిడెండ్ 12% (ప్రో రేటా)
* రూ 5½ కోట్లకు మించిన మెడికల్ మరియు ఇతర లీస్ మరియు హైర్-పర్చేస్ కాంట్రాక్టులు పూర్తి చేయబడినవి రూ 3 కోట్ల విలువ చేసే ఇతర కాంట్రాక్టులపై పని జరుగుతోంది, త్వరలోనే పూర్తి చేయబడుతాయి
* 200 కంటే ఎక్కువగా మెడికల్ రెప్రిజెంటేటివ్స్‌తో దేశమంతటా 50,000 డాక్టర్లతో సంప్రదించే ఎస్‌టిఎల్ వారి సంపూర్ణ మార్కెటింగ్ నెట్‌వర్క్ మద్దతు కూడా కంపెనీ వారికి లభించి వున్నది
* మెడికల్ లీసింగ్—కంపెనీ ద్వారా ప్రారంభించబడిన ఈ ప్రత్యేకమైన మార్కెట్టు సంవత్సరం పొడుగునా అభివృద్ధిమైన వ్యాపారానికి హామీ ఇస్తుంది
* అత్యంత లాభదాయకమైన అనుబంధ క్షేత్రంలోకి విస్తృతీకరణ ఒకే చోట సంపూర్ణ వైద్య పరీక్షల సదుపాయం లభించేలా భారతదేశపు అత్యాధునిక డయాగ్నోస్టిక్ సెంటర్ హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది. —1985 సం రెండో పాదములో ప్రారంభించబడుతున్నది. మొదటి ఏడాది నుండే నిస్సందేహంగా లాభాలు లభించే సూచనలు గలవు.

ఫిక్సెడ్ డిపాజిట్ స్కీమ్ నిర్వహించేవారు:

ప్యామ్ ఫైనాన్షియల్ కన్సల్టంట్స్ ప్రై. లి. Pam

43/5 రాజ్‌గిర్ చేంబర్స్, 12/14 షహీద్ భగత్‌సింగ్ రోడ్
ఓల్డ్ కస్టమ్ హౌస్ ఎదురుగా, బొంబాయి-400 023 ఫోన్. 314055

ఆఫీసులు/శాఖలు:

కేరాఫ్. ఎన్‌ఆర్‌ఎస్ ఫైనాన్షియల్ కన్సల్టంట్స్ సర్వీసెస్,3 వెస్ట్ ఇండియా కాటన్ హాల్, మానెక్ చౌక్, అహమ్మదాబాద్ 380 001. ఫోన్ 365271 కేరాఫ్ భోగీలాల్ నాకేరాబాయ్ అండ్ సన్స్, 9-1-బి,శ్రీజీ బాగ్ ఫ్లాట్స్, రైల్వే క్రాసింగ్ దగ్గర, నవరంగ్‌పురా పోలీసు స్టేషన్ వెనుక, అహమ్మదాబాద్ 380 009 ఫోన్. 336446/ 443736 కేరాఫ్ రాజేష్ ఎస్ జవేరి 2278/1 తులసీదాస్ నర్సీదాస్ బిల్డింగ్, దేనా బ్యాంక్ వద్ద మానెక్ చౌక్,అహమ్మదాబాద్ 380 001 ఫోన్. 334896

కేరాఫ్ ఇంటగేటెడ్ ఎంటర్‌ప్రైజెస్, మాలవీయ స్ట్రీట్, రామ్ నగర్, కోయంబత్తూర్ 641 009 ఫోన్ 36397 కేరాఫ్ సుజిత్ బి పారిఖ్, 29, ఎమ్‌ఎస్‌బి కా రస్తా, జోహారి బజార్, జైపూర్ 302 003 ఫోన్ 49558 కేరాఫ్ స్యాపోర్క్ ఇన్వెస్టర్స్, విక్టోరియా హౌస్, 25/32, ఎ కరాచి ఖానా, కాన్పూర్ 208 001 ఫోన్: 52802/52162 కేరాఫ్ ఇంటిగ్రేటెడ్ ఎంటర్‌ప్రైజెస్, 1, శ్రీ, ఫ్లాట్ 42 మోతీలాల్ స్ట్రీట్, టి నగర్, మద్రాస్ 600 017 ఫోన్ 447830


కేరాఫ్ హెచ్ ఎమ్ దేశాయ్ రావ్‌పురా కచ్చియ పోల్, లవర్ వద్ద, బి నానూ భాయ్ మెడికల్ స్టోర్స్ ఎదురుగా, బరోడా 390 001 ఫోన్ 555152 కేరాఫ్ శ్రీజీ ఫైనాన్షియల్ కన్సల్టంట్స్, 'గోపాల్ భవన్', బక్‌వాడా షేక్ షేరీ, బరోడా 390 001 కేరాఫ్ ఇంటిగ్రేటెడ్ ఎంటర్‌ప్రైజెస్, 2వ అంతస్తు ఎస్‌ఎస్‌బి మక్ బిల్డింగ్, ట్యాంక్ బండ్ రోడ్, బెంగళూర్ 560 009 ఫోన్ 73540 కేరాఫ్ టి ఆర్ ఫైనాన్షియల్ & ఇన్వెస్ట్‌మెంట్ కన్సల్టంట్స్, జూస్ స్ట్రీట్, కొచ్చిన్ 682 031 ఫోన్ 30342/35209

కేరాఫ్ మెసర్స్ బిడిఎ ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్షియల్ కన్సల్టన్సీ సర్వీసెస్ ప్రై లి, 12/3, గ్రౌండ్ ఫ్లోర్, ఆసఫ్ అలీ రోడ్, న్యూ ఢిల్లీ 110 002 ఫోన్ 265151/265130 కేరాఫ్ సంజయ్ అండ్ కం, శాంతి నికేతన్, బి-సి/2 ధర్మపేట్ ఎక్స్‌టెన్షన్, నాగపూర్ 440 010 ఫోన్ 32900 కేరాఫ్ మోమ్‌షా ఫైనాన్షియల్ & ఇన్వెస్ట్‌మెంట్ కన్సల్టన్సీ సర్వీసెస్ 571 రవివార్ పేఠ్, పోన్యా మారుతీ చౌక్ వద్ద, గాపట్ గంజ్, పుణె-111 002 ఫోన్: 446894/449260 కేరాఫ్ ఎస్ సుబ్బారావ్, ఉయ్యవారి స్ట్రీట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక, గాంధి నగర్, విజయవాడ 520 003

PRESSMAN

సుభాషితాలు


విద్యాదదాతి వినయం
వినయా ద్యాతి పాత్రతామ్!
పాత్రత్వాత్ ధనమా ప్నోతి
ధనాద్ధర్మం తతఃసుఖమ్!!



విద్య వినయాన్ని కలుగచేస్తుంది వినయం అర్హతను కలిగిస్తుంది అర్హత వలన ధనం దొరుకుతుంది ధనంతో ధర్మకార్యం చేయగలుగుతాం, ధర్మం వలన మనకు సుఖం అబ్బుతుంది

* * *

రూపంజరా, సర్వసుఖాని తృష్ణా
ఖలేషు సేవా పురుషాభిమానమ్!
యాంచా గురుత్వం, గుణమాత్మ పూజా
చింతా బలం, హంత్యదయాచ లక్ష్మీమ్!!



ముసలితనం అందాన్ని పాడు చేస్తుంది, పేరాశ సుఖాన్ని దూరం చేస్తుంది, దుర్మార్గుల సేవ ఆత్మాభిమానాన్ని పోగొడుతుంది, ఇతరులను యాచించడం గౌరవాన్ని తగ్గిస్తుంది, తన్ను తాను పొగడుకోవడం గుణాన్ని హరిస్తుంది చింత బలాన్ని తగ్గిస్తుంది నిర్దయ సంపదను నాశం చేస్తుంది

—ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

వాడిని ఆ భగవంతుడు ఆదుకుంటాడనే దైవ భక్తి వుంది.

వారం గడిచింది.

కృష్ణమూర్తిని హైదరాబాదు నుంచి అనంతపురంకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు ఆర్డర్స్ టైపయ్యాయి.

దానికి ఆంజనేయులు ప్రయోగించిన ట్రిక్కు—

—కృష్ణమూర్తి సి. ఆర్. పాడుచేయడానికి ఎక్కడా వీల్లేదు. ప్రతీ ఆఫీసర్ ఎక్సలెంట్ రిపోర్ట్స్ యిచ్చారు. తప్పంటూ పట్టుకుంటే అతని వర్క్‌లోనే పట్టుకోవాలి. అది ఎలాగూ కుదరదు. పోనీ మిస్టేక్ కావలసి కమిట్ చేయిద్దామంటే చేయడు. నాలుగు దులిపేసి మరీ పోతాడు. ఎలాగా— పోనీ పూర్ పెలో అని వదిలేస్తే... నో—నో.

—ఆ రోజున తను అన్నమాటకు అర్థం లేదని ఆంజనేయులకి తెలుసు. అయినప్పటికి మరో యిద్దరు ముందర అతనన్న ధోరణి హర్ట్ చేసింది. ఆ కోపం పోలేదు. కృష్ణమూర్తి

సిన్సియారిటీ.....

అన్నది రైటా కాదా అన్నదికాదు పాయింటు. తను ఫీలౌడం... ఆంజనేయులుకి తనపైపై ఆఫీసర్లకి ఎలాంటి యిమ్‌ప్రెషన్ వుందో తెలుసు.

—పోస్ట్ వేయించడానికి లంచం తీసుకున్న సంగతి.

—బాటిలిచ్చి పనులు చేయించుకునే పెద్దలతో వున్న పరిచయాల సంగతి.

—ఒకసారి కొత్తగా చేరిన స్టెనోని ఆఫీసవర్స్ తరువాత బలవంతం చేయబోయిన సంగతి.

—ఆఫీసు వాహనాలని ఫామిలీకోసం వాడుకుంటున్న సంగతి... ఇన్నీ తెలిసినా సరియైన ఆధారాల్లేక, అధికారి కావడంచేత వెలుగులోకి రాలేదు...ఉద్యోగం ఊడలేదు.

—ఇటువంటి బ్యాక్‌రౌండ్ వున్న తను ఏదైనా రెడ్‌మార్క్ వేసినా నిలబడుతుందన్న నమ్మకం లేకపోవడంతో పైకి యిలా వ్రాశాడు.

కృష్ణమూర్తిలాంటి వర్కర్‌ని యింత వరకూ చూడలేదని అంత సిన్సియారిటీ అందరిలోనూ వుంటే ఆఫీసుల్లో వర్క్ పెండింగ్ అనే కొశ్చనేలేదని (అదని యిదనీ ఆకాశానికి ఎత్తేసి) అనంతపురంలో కొత్తగా ప్రారంభించే ప్రాజెక్ట్ వర్క్‌కి కృష్ణమూర్తిలాంటి వారి అవసరం వుంది కనుక అతనిని అక్కడికి బదిలీ చేయవలసిందిగా పై అధికార్లకి వ్రాశాడు.

—తప్పించుకోవడానికి ఏ మంత్రిగారికీ చుట్టం కాదు.

—మనసుల్ని మార్చే ఆర్థికస్తోమత తనకి లేదు.

—తనమీద కక్షతో 'అధికారం' ఈ పని చేసిందని న్యాయంకోరితే ఫలితం వుండడానికి తను వెనుకబడ్డ తరగతివాడూ కాదు.

ట్రాన్స్‌ఫర్లే జరగని డిపార్ట్‌మెంట్‌లో సిన్సియారిటీకి 'అధికారం' చేసిన సన్మాన మనుకున్నాడు కృష్ణమూర్తి.

టైప్ అయిన ఆర్డర్స్ ఆరోజే యివ్వలేదెందుకో...

★ ★ ★

ప్యూన్ వచ్చి 'మూర్తి సాబ్ మిమ్మల్ని ఆఫీసరుగారు రమ్మంటున్నారు' అనగానే లేచి ఆఫీసర్ గదివైపు నడిచాడు.

సూచాయిగా తెలిసిన స్టాఫ్ చాలా ఫీలయ్యారు.

నాలుగు జాలికబుర్లు మూడు గాలికబుర్లు చెబుతూ కాగితం చేతికిచ్చాడు. తప్పంతా పైవాడిదంటూ—తను తప్పించుకున్నాడు ఆంజనేయులు.

అందుకు కృష్ణమూర్తి ఒక నవ్వునవ్వాడు.

ప్యూన్‌ని పిలిచి కాఫీ ఆర్డర్ చేశాడు

'కొశ్చన్‌మార్క్' ఆఫీసర్ ముఖంలో యిరుక్కుపోయి వుండగానే చెప్పాడు కృష్ణమూర్తి.

"థాంక్సండి ఇందాక పై— వాడు అన్నారు చూశారూ. ఆ పై—పై వాడు యింకా మంచి వాడండి. బహుశా అతనే యితనికి 'రికమండ్' చేసుంటాడు. అయినా నేనెక్కడ పని జేయడానికైనాసిద్ధమే. అండమాన్‌లో పడేసినా ఆనందంగా పని జేయగలను. మరో గుడ్ న్యూస్ ఏమిటంటే అనంతపురం ఇంజినీరింగ్ కాలేజీలో మా అబ్బాయికి సీటొచ్చినట్లు నిన్ననే కమ్యూనికేషన్ వచ్చింది. కాబట్టి అబ్బాయి ఏ హాస్టల్లోనూ వుండి యిబ్బంది పడకుండా హాయిగా మా దగ్గరే వుండి చదువుకుంటాడు ఏమంటారు. ?

ఏమనలేదు. కాదు ఏమనలేకపోయాడు ఆఫీసర్.

తీసుకోండి సార్ కాఫీ చల్లారి పోతుంది .." అని చెప్పి బయటి కొచ్చేశాడు.

చాలా సేపటిదాకా కోలుకోలేదు ఆఫీసర్ ఆంజనేయులు. □



సినిమా విశేషాలు

—జివిజి

"ఛూ మంత్రకాళి" త్రీ-డి చిత్రం ప్రోగ్రెస్

"త్రీ-డి చిత్రాన్ని తీయాలనే తలంపు నాకెంతో కాలంగా వుంది సాంకేతికపరంగా ఇప్పటిలా అనుకూలత ఉంటే, అసలు రెండేళ్ళ క్రితమే త్రీ-డి చిత్రాన్ని మొదలెట్టి ఉండే వాడ్ని 'చిన్నారి చేతన' చిత్రంలో అద్భుతమైన పనితనం చూపిన అశోక్‌కుమార్‌కు ఛాయాగ్రహణంతో పాటు దర్శకత్వ బాధ్యతనూ అప్పగించాం త్రీ-డి చిత్రంలో అసలు హీరో కథ కథను ఎనుకున్నాక ప్రతి సన్నివేశాన్నీ త్రీ-డి థ్రిల్ కలిగించే రీతిలో మలచడానికి సెట్స్‌కు వెళ్ళడానికి ముందే చక్కగా చర్చించుకున్నాం సిల్క్‌స్మిత డాన్స్ చేస్తూ అప్పుడప్పుడు ఆడియన్స్ మధ్యకు వెళ్ళి వచ్చేలా తీయడానికి ఎంతో శ్రమ, ఖర్చు, కాలం వ్యయమైనా— అనుకున్న ఎఫెక్ట్ సాధించినందుకు అంతకు రెట్టింపు సంతోషం కలిగింది కేవలం లైటింగ్‌కి మాత్రమే రెండు గంటల వ్యవధి పట్టిన షాట్స్ కూడా వున్నాయి మామూలుగా 60 కిలోవాట్ల పవర్ అవసరమైతే, త్రీ-డి చిత్రానికి కనీసం 260 కిలోవాట్ల పవర్ అయినా కావాలి ఎక్కడైనా ఒక్కలైట్ వెలగకపోయినా సరే— ఎంతో తేడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. సాంఘికంతో ఫాంటసీని జోడిస్తూ, మంత్ర శక్తులను కథావస్తువుగా చేశాం హాస్యం అంతర్గతంగా ఉంటుంది పాటలను ఫోర్ ట్రాక్ స్టీరియో సౌండ్ సిస్టమ్‌లో రికార్డ్ చేశాం" అంటూ హిమా మూవీస్ వారి పై చిత్రం సమర్పకులు ఎం రాయపరాజు రెండు పాటలను వినిపించారు అర్జున్, కుష్బు, సుదర్శన్, సిల్క్ స్మిత, అనూరాధ, జయమాలిని, అనిత, చక్రపాణి, అంజు, సంకాయల, బాబ్ క్రిష్టో, భీమరాజు, పొట్టి ప్రసాద్ పాత్రధారులు "మద్రాసులో 36 రోజులు షూట్ చేశాక మార్చి 2 నుంచి పదిహేను రోజులపాటు మదుమలై, తలకోన ప్రాంతాల్లో ఒక పాటను, కొన్ని కీలకమైన సన్నివేశాలను షూట్ చేశాం మరో ఎదిరోజులపాటు మద్రాసులో ఇన్‌డోర్ షెడ్యూల్ జరిపితే, షూటింగంతా పూర్తయి పోతుంది ఎన్ని కాల్‌షీట్లు అవసరమైనా, ఎంత డబ్బు వ్యయమైనా మా నిర్మాత వెనుకాడడం లేదు ఆర్టిస్టులు కూడా ఎంతో ఓర్పుతో సహకరిస్తున్నారు అంచేత త్రీ-డి చిత్రాలలో ఇదొక వెరైటీ చిత్రంగా ఉండేలా మేమంతా శాయశక్తులా కృషి చేస్తున్నాం," అన్నారు ఛాయాగ్రహకుడు, దర్శకుడు అశోక్‌కుమార్ భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, తోట తరణి శిల్పం, ఎం ఎస్ దాస్ సాహసాలు, జార్జి ప్రసాద్ ప్రొడక్షన్, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు, వినయకుమార్ సహదర్శకత్వం, బోన్ త్రీ-డి ప్రక్రియ సహకారంతో డి హిమబిందు నిర్మాత

రక్తసింధూరం లో రాధ



టీమ్ ఫిలిమ్స్ 'ఆకాంక్ష'

"జీవితాలమీద రకరకాల ప్రత్యక్ష, పరోక్ష పరిస్థితుల ప్రభావం వల్ల జనం ఒకచోటునుంచి మరోచోటుకి వలస వెళ్తూంటారు. అలా మారినచోటులో మారినబతుకులో ఓ మామూలు వ్యక్తి అనుభవించే సంఘర్షణ.. అతనికి ఎదురైన రకరకాల సమస్యల వ్యక్తుల ప్రభావాల కథ ఇది అతనితో సంబంధమున్న వ్యక్తుల మానసిక, సాంఘిక పరిస్థితుల విశ్లేషణ ప్రధానాంశం మాచెర్ల, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు ఒకే షెడ్యూల్‌గా షూటింగ్ పూర్తి చేస్తాం" అన్నారు డైరెక్టర్ మన్‌మోహన్ దత్. ఈయన చిత్రకారుడుగా సుప్రసిద్ధుడు లోగడ ఈయన దర్శకత్వం వహించిన "పి టి రెడ్డి—పెయింటర్ చిత్రం" 1984 ఫిల్మోత్సవ్‌లో ఇండియన్ పనోరమలో ప్రదర్శింపబడి ప్రశంసలందుకుంది రాజారామమోహనరావు స్క్రిప్ట్ సమకూర్చారు. వేణు ఛాయాగ్రాహకుడు. నిర్మలాదత్ శిల్పం, ప్రముఖ దర్శకుడు అరవింద్ సంగీతంతోపాటు మార్గదర్శిగా వ్యవహరిస్తున్నారు బి ఎస్. రెడ్డి నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు "మా చిత్రంలో నాయికగా నటించే కొత్తనటి సుమతి పుట్టింది చదువుకుంది గుంటూరు జిల్లాలో సిలోన్‌లో కొన్ని సినిమాలలో నటించి మంచిపేరు తెచ్చుకుంది అక్కడ అల్లరుల కారణంగా మన దేశానికి తిరిగి వచ్చేసింది. ఈమెతోపాటు మరి కొంత మంది నవనటీ నటులను పరిచయం చేస్తున్నాం. మా తదుపరి చిత్రం గిరీష్ కర్నాడ్ దర్శకత్వంలో తయారవుతుంది రాధ నాయిక," అన్నారు నిర్మాత బి ఎల్ రెడ్డి

చిరంజీవి, కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో లక్ష్మీఫిలిమ్స్ డివిజన్ చిత్రం

"2,025లో మనదేశం ఎలా ఉంటుంది? అప్పుడు అపరాధాలు — వాటి సంఖ్య ఎంత ఉంటాయి, ఎలా ఉంటాయి అనే కథాంశం మే 1 నుంచి 20, జూన్ 1 నుంచి 10, జూలై 1 నుంచి 10 వరకు మూడు షెడ్యూల్లో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు ఎ కోదండరామిరెడ్డి ఈయన దర్శకత్వం నెరపే పై సంస్థ ద్వితీయ చిత్రానికి ఉగాది నాడు పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది చిరంజీవి, సుహాసిని, స్మిత, కన్నడ ప్రభాకర్ ప్రభృత తారాగణం సత్యమూర్తి రచన, ఆత్రేయ గీతాలు, ఇళయరాజా సంగీతం, లోక్‌సింగ్ ఛాయ, తార నృత్యాలు, విజయన్ సాహసాలు, కె. అజయ్‌కుమార్ సహ దర్శకత్వం, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో వి సాయి ప్రసాద్ ప్రొడక్షన్ కంట్రోలర్

ఇల్లాలికో పరీక్ష లో భానుప్రియ మోహన్‌బాబు



"ముసుగు దొంగ"లో తొందరపాటు

స్వప్న (భానుప్రియ) ఏదో ఒక నిర్ణయాని కొచ్చినట్లు కన్నీళ్ళు తుడుచుకుంటూ, మేజా సొరుగులాగి, మాత్రల సీసాను అందుకుంది కొన్ని మాత్రలను మింగబోతూండగా హఠాత్తుగా గీత (కె విజయ) వచ్చి, స్వప్న చేతిని కొట్టింది మాత్రలు ఎగిరి దూరంగా పడ్డాయి "స్వప్నా! ఏమిటి నువు చేయబోయిన పని?"

స్వప్న దుఃఖం తట్టుకోలేక భోరున విలపిస్తూ, వదినపై వాలిపోయింది "వదినా! నేను చచ్చిపోవాలనుకుంటున్నాను కలలు కూలి పోయాక, ఆశలు ఆరిపోయాక, బ్రతుకు బరువై పోయాక ఇంకా నేనెందుకు బ్రతకాలి?"

"స్వప్నా! నువ్వే చావాలనుకుంటే కట్టు కున్నవాణ్ణి పోగొట్టుకుని, పసుపు కుంకాలకు దూరమైన నేను ఏమవాలంటావ్? పోయిన వాళ్ళ జ్ఞాపకాన్ని గుండెల్లో దాచుకుని, ఉన్నవాళ్ళు ముందుకు సాగిపోవాలమ్మా అలా కాకుండా చావే సమస్యలకు పరిష్కారం అనుకుంటే, ఈ లోకంలో ఏ మనిషీ ఎంతో కాలం బ్రతికుండలేరమ్మా బ్రతకలేరు చీకటి తరువాత వెలుగు వస్తుంది తుఫాన్ తరువాత ప్రశాంతత మిగులుతుంది కష్టం తర్వాత సుఖం వస్తుంది అన్నింటినీ సహిస్తూ భరిస్తూ ఉండగలగటమే జీవితం," అంటూ స్వప్న కన్నీళ్ళు తుడిచింది గీత

స్వప్న మౌనం దాల్చినా ఆమె మనసు అల్లకల్లోలంగానే ఉంది

కె ఎస్ నారాయణశెట్టి సమర్పించే విజయ్ శాయి కంబైన్స్ "ముసుగు దొంగ" చిత్రాన్ని బోయిన సుబ్బారావు దర్శకత్వంలో ఎ మహేశ్ నిర్మిస్తున్నారు.

"మహాత్ముడు పుట్టిన దేశం"

"అయిదు వేల సంవత్సరాల భారతదేశ చరిత్ర, వందసంవత్సరాల జాతీయ కాంగ్రెస్ చరిత్రతోపాటు శ్రీమతి ఇందిరాగాంధి మరణం, రాజీవ్‌గాంధి ప్రధానిగా ప్రమాణ స్వీకారం లాంటి అంశాలతో ప్రపంచ ప్రసిద్ధి పొందిన 'ఇండస్ వేలీ టు ఇందిరాగాంధి' చిత్రాన్ని కొండముది శ్రీరామచంద్రమూర్తిగారు రాసిన తెలుగు వ్యాఖ్యానంతో జాతీయ కాంగ్రెసు శతవార్షికోత్సవ సందర్భంగా విడుదల చేయడానికి గర్విస్తున్నాం," అన్నారు బసవరాజు గోపాల కృష్ణమూర్తి ఈయన శ్రీ దుర్గా సినీ చిత్ర పతాకంలో నిర్మిస్తున్న పై చిత్రంలో 'ఆకాశవాణి' ఉషశ్రీ, ఏలూరు సర్ సి ఆర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు డాక్టర్ మోహన్‌రావు, కె కుమారి లక్ష్మి వ్యాఖ్యాతలు సలీల్ చౌదరి సంగీతం, డాక్టర్ ఎస్ కృష్ణస్వామి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కొండవీటి కనకదుర్గ సమర్పించే ఈ ప్రతిష్టాత్మక చిత్రం జూన్ విడుదల

"గ్రామ బలి" షూటింగ్ పూర్తి.

ఆర్ డి కంబైన్ వారు నిర్మిస్తున్న గ్రామబలి వర్ణచిత్రం చివరి షెడ్యూల్ మార్చి 26తో పూర్తి అయింది వారం రోజుల పాటు జరిగిన ఈ చివరి షెడ్యూల్ లో చిత్రం లోని నాలుగు పాటలు క్లైమాక్స్ దృశ్యాలు కరాటే ఫైట్స్ చిత్రీకరించారు గ్రామాల్లో జరిగే బలి మూఢ విశ్వాసంతో చేసే కొన్ని సంఘటనలు దానిపై గ్రామప్రజలకు కనువిప్పు కలిగించి వారిని ఆ మూఢ నమ్మకాల నుంచి బైటపడ వేసే ప్రధాన ఇతివృత్తంగా గల ఈ చిత్రం విజయవాడ తాలూకా మైనవరంలో గల అప్పారావు పేట ఆ చుట్టుప్రక్కల చిత్రీకరణతో పూర్తి అయింది ఈ చిత్రంలో శశికిరణ్ సతీష్‌బాబు పి కృష్ణ జైహింద్ కమల్‌కుమార్ బి శంకరరావు రాజా అరుణ్‌కుమార్ కుమారి శిరీషా శ్రీకన్య జ్యోతి షబీనా నాగేశ్వరరావు నటించారు ఈ చిత్రానికి కథ ఆర్ డి కంబైన్స్ పాటలు బాస్వంతరావు సంగాల దర్మారావు సంగీతం ప్రేమ్‌జీ కెమెరా బుల్లియ్య ఎడిటింగ్ కిశోర్ డాన్స్ కె ఎస్ చలం కళ రమణ కరాటే ఫైట్స్ సాయి ప్రొడక్షన్ బాలరాజు నిర్మాణ నిర్వహణ దాసరి ధర్మారావు నిర్మాతలు బి బి రావు జి టి రావు మాటలు స్క్రీన్‌ప్లే దర్శకత్వం టి కనకదుర్గారావు



"గ్రామ బలి"లో శశికిరణ్, శ్రీకన్య





పంజరం లో రజని, రాజీవ్

"పులి"లో సింహం

తోట అందులో అందమైన బంగాళా ఆ బంగాళా ముందు చెట్లకింద కుర్చీలున్నాయి ఒక కుర్చీలో రిటైర్డ్ పోలీసాఫీసర్ ప్రతాప్ (సత్య నారాయణ) పైప్ తాగుతూ కూర్చొనున్నాడు పక్కగా ఒక గుర్రం మీద సింహం అనబడే నరసింహం (అల్లురామలింగయ్య)కూర్చొని బైనా కులర్స్‌తో దూరంగా చూస్తున్నాడు

"వాట్ నర్సింహం ! అబ్బాయికారు జాడ ఏదైనా కన్పిస్తుందా? ఏమిటి, వాళ్లు ఇంకా రావడం లేదా?" ఆత్రుతతో అడిగాడు ప్రతాప్

తల అడ్డంగా తిప్పుతూ "అవును" అన్నాడు నరసింహం

ప్రతాప్‌కి అరికాలి నెత్తికెక్కింది ! 'నీకు సవాలక్ష సార్లు చెప్పాను—కాదుకి అవునన్నట్టు పొమ్మనడానికి రమ్మన్నట్టు తల ఊపడం యాక్ట్ చేయడం మానేయమని అవునా? అయినా—నువ్వు మాట ఒకటయితే, యాక్షన్ ఒకటి చేస్తున్నావు ఎప్పుడో నాకు ఒళ్లు మండిందంటే—నీ బుర్రని టార్గెట్‌లా పెట్టుకొని రైఫిల్ షూటింగ్ ప్రాక్టీస్ చేస్తాను పద్ధతి మానవే !'

"ట్రై చేస్తానండి" - అన్నాడు సింహం మళ్ళీ అడ్డంగా తల ఊపుతూ

ఇట్లా కన్పిస్తున్నందుకు ఏమీ అనుకోకండి—
మా ఏ సి చెడిపోయింది !



"అదిగో అదే మానేయమంటున్నాను"

"నేనేంచేయనండి అది నా ఖర్మ పుట్టుకతో వచ్చింది పసితనంలో ఆకలేసినప్పుడు పాలసీసా వద్దన్నట్టు చేతులూపానట అప్పుడది నా నోట్లో పెట్టేవారట ఆ తర్వాత మరి కాస్త పెద్దయ్యాక— "

"ఛీ—ఛీ నీదేమన్నా మహాత్ముడి జీవిత చరిత్ర అనుకుంటున్నావా—మాట్లాడితే మొదలెట్టేస్తావ్?"

"అందులో ఒక అంశ ఉన్నవాడినిలెండి," అంటు సింహం పక్కకు చూశాడు క్రాంతి (చిరంజీవి) కారు కనిపించింది ,"వస్తున్నారు సార్ వస్తున్నారు" అంటూ మళ్లీ తల అడ్డంగా ఊపాడు

అడ్డంగా అలా తల ఊపడాన్ని క్రాంతి వస్తున్న ఆనందంలో ప్రతాప్ గమనించలేదు

రాజ్ భరత్ దర్శకత్వంలో ఆనం గోపాల కృష్ణారెడ్డి నిర్మించే శ్రీ వెంకట కృష్ణా ఫిలిమ్స్ "పులి" చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. □



శ్రీలక్ష్మీప్రసన్న పిక్చర్స్
రగిలే
గుండెలు
నిర్మాత: మోహన్ బాబు. యమ్.
దర్శకత్వం: పి.చంద్రశేఖరరెడ్డి
సంగీతం: చక్రవర్తి మాటలు: కాశీవిశ్వనాథ్
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI PUBS



(గతసంచిక తరువాయి)

కృష్ణచైతన్య విద్యతో వెళ్ళిపోయాక యేమీ తోచలేదు ప్రభావతమ్మకు నంద కిశోర్ వివాహానికి ముహూర్త నిర్ణయం జరిగిపోయింది అతని పెళ్ళికూడా జరిగాక వొకేసారి పార్టీ యేర్పాటు చేయాలన్న కృష్ణచైతన్య ప్రతిపాదన అందరికీ నచ్చింది నందకిషోర్ పెళ్ళి యేర్పాట్లు చేయాలంటే కృష్ణచైతన్య సలహా లేనిదే యేమీ• పాలుపోక ప్రతిపనినీ వాయిదా వేస్తూ వస్తున్నారు రామస్వామిగారు. ప్రబావతమ్మ ప్రభాత యింట్లో వున్నా లేనట్లే వుంది ఆమే యిప్పుడు పూర్వంలా కాలేజీకి కచ్చితమైన సమయానికి వెళ్ళిరావడం లేదని గమనించినా ప్రబావతమ్మ ఆమెను యేమీ ప్రశ్నించలేక వూరుకుంది నిజానికి ప్రభాత ప్రస్తుతం రోజూ వెళ్ళొచ్చేది కాలేజీకి కాదు, క్రిష్టఫర్‌గారి ఆఫీసుకు

పరీక్షలు వ్రాసే వుద్దేశం లేమ కనుక పుస్తకాలకేసి కన్నెత్తైనా చూడటంలేదు ఒకప్పుడు చదువు ఆమె గమ్యస్థానానికి బాట రెండవ వ్యక్తికి స్థానంలేని ఆ గమ్యాన్ని వేరే వ్యక్తి ఆక్రమించుకున్నాక ఆ మార్గాన్ని మూసి వెయ్యాలి తనకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ యివ్వడానికి జరిగిన ఆలస్యం ఆమెలో శంకల్ని సృష్టించినప్పటికీ, ఆమె అనుమానాలకు ఆందోళనలకూ స్వస్తి వాక్యాలు పలుకుతూ యెట్టకేలకు ఆర్డర్స్ అందుకుంది వెంటనే రోజ్‌లిన్ వాళ్ళ యింటికి వెళ్ళి ఆమెకు, ఆమె తల్లికి కృతజ్ఞతలు అండజేసింది

జరిగిన కథ-17 : అక్క కూతురు రాజ్యలక్ష్మి చనిపోవడంతో ఆమె కూతురు ప్రభాతను తన ఇంట్లోనే ఉంచుకొంటుంది ప్రభావతమ్మ. రామస్వామి, ప్రభావతమ్మల పెద్ద కొడుకు కృష్ణ చైతన్య. అతనికి ప్రభాతంటే అమితమైన అభిమానం. కృష్ణ చైతన్య చిన్ననాటి స్నేహితుడు శరత్. శరత్, రాధలు ప్రేమించుకొంటూరు. అజంతా, ఎల్లోరా వెళ్లినప్పుడు అక్కడ కృష్ణ చైతన్య రమేష్, ప్రభాతలకు డా॥ విద్యను పరిచయం చేసాడు. రమేష్ డా॥ విద్యను తను ప్రేమిస్తున్నట్లు కృష్ణ చైతన్యకు ఉత్తరం రాసాడు. రాధ పెళ్ళి శరత్‌తో జరిగి పోయింది. డా॥ విద్య తాను తల్లిని కాలేనని, కృష్ణచైతన్యకు ఉత్తరం రాసింది. కృష్ణ చైతన్య మిత్రుడు రవి వచ్చాడు. రవికి బిజినెస్ వ్యవహారాల్లో సహాయ నిమిత్తం మద్రాసుకు వెళ్తున్నానని చెప్పి, వెళ్లివచ్చిన కృష్ణచైతన్య ముభావంగా ఉండటం ఇంటిల్లిపాదిని ఆశ్చర్య పరిచింది. మామయ్యలోని మార్పు ప్రభాతలో సంచలనాన్ని కలుగజేసింది. కృష్ణచైతన్య పెళ్లి డా॥విద్యతో నిశ్చయమయిపోయింది. కృష్ణచైతన్య పెళ్ళి విద్యతో జరిగిపోయింది. ప్రభాత రోజ్‌లిన్ తండ్రి సహాయంతో అనాథ శరణాలయంలో ఉద్యోగంలో చేరను నిశ్చయించుకుంది.

ఆమె ఆ రాత్రంతా మేలుకొని భవిష్యత్తును గూర్చి దీర్ఘంగా యోచించుకుంది తనకు లభించిన వుద్యోగం అతి పవిత్రమైనదిగా భావన కలిగిన ఆమె మనసారా అమాయకులైన, తనలాగా అనాథలైన పసివారికి సేవ చేయటంలో జీవిత లక్ష్యాన్ని కేంద్రీకరించ నిశ్చయించుకుంది తన వుద్యోగ విషయం ప్రస్తావించి తన నిష్క్రమణ గూర్చి యింట్లో యే విధంగా తెలియజెయ్యాలో పాలుపోలేదు అందరూ పెళ్ళి వేడుకల్లో వున్నారు వారికీ విషయం చెప్పి కష్టపెట్టడమే ఔతుంది అంతేగాకుండా తనకు తానుగా రాలిపోయిన తన కోరికను తెలియజెప్పుకున్న దవుతుంది

వివిధ రకాలుగా యోచించి ఆమె చివరకు కృష్ణచైతన్యకు వుత్తరం ద్వారా చెప్ప నిశ్చయించుకుంది అందువలన అతడు తనని ఆక్షేపించటానికి అవకాశమివ్వకుండా, ముఖాముఖీ చెప్పలేని అనేక భావాలను ప్రకటించవచ్చును

ఆమె ఆ అర్ధరాత్రి లేచి అతడ్ని సంబోదిస్తూ, తన వుద్యోగ విషయం ప్రస్తావిస్తూ, వెళ్ళడానికి అనుమతిని వేడుకుంటూ వ్రాసింది అతడు ప్రతిరోజూ డైరీ వ్రాస్తాడు అందులో ఆ లెటర్ పెడ్తే చాలు మరెవ్వరి కంటపడకుండా అది సరాసరి అతని చేతుల్లో వుంటుంది

ఆమె లేచి కృష్ణచైతన్య స్టడీ రూంలోకి వచ్చింది ప్రపంచమంతా నిద్రావస్థలో ఉన్న వేళ ఆమె ఆ నిశిరాత్రి తన పనిలో నిమగ్నమైపోయింది

అతడి డైరీ చేతుల్లోకి తీసికుని పేజీలు త్రిప్పింది అతడు తిరిగి వచ్చే తేది త్రిప్పే ప్రయత్నంలో ఆమె కన్నులు అప్రయత్నంగా 'ప్రబాత' అన్న అందమైన అక్షరాల వెంట పరుగులు తీశాయి చదుతున్న కొద్దీ హృదయ స్పందన అదికమయ్యింది

ప్రభాతకు చెందిన యీ మనసులో విద్యకు స్థానం యివ్వాలి పసిపాపలా నిర్మల ప్రబాత ఆమెను యీ జీవిత కాలానికి వదులు కోవాలి ఆమె పట్ల అప్యాయతే తప్ప అనురాగం వుండ కూడదు, ఆదరణే గానీ కోరికలు జనించరాదు అతి త్వరలో నన్నా పవిత్రమైన స్థితికి తీసికుపో భగవాన్!

మామయ్య, తన మామయ్య యింకా యీ ప్రభాతను ప్రేమిస్తూనే వున్నాడా?

మరి యీ వివాహం?

తనపట్ల యెందుకు నిరాసక్తంగా మెలిగాడు?

మామయ్య యెందుకిలా చేశాడు?

కారణం కోసం ఆమె మనసు ఆరట పడ్తొంటే, దొంగలా, తనను తాను దూషించుకుంటూనే డైరీలోని పాత పేజీలు తిరగేసింది, క్రితం సంవత్సరం డైరీ తీసింది

ఎంత చక్కని డైరీ!

అతని అందమైన మనసుకు దర్పణం అది

ఎన్నో విషయాలను వ్రాసుకున్నాడు, యెంతో కవిత్వం వ్రాశాడు అందులో ఆమెకు అర్ధంకాని విషయాలే అధికం

ఆమె అవేమీ పట్టించుకోలేదు తన పేరు ప్రస్తావనకు వచ్చిన పేజీలన్నీ చదివింది చదువుతున్న కొద్దీ ఆమెలో సంభ్రమం చోటు చేసికుంది

ప్రభాత ప్రవేశించిన రోజు నుండీ ఆమెను గూర్చి వ్రాశాడు

తేది

తొలకరి జల్లులా వచ్చింది

శశికిరణంలా చల్లని స్పర్శను కలిగించింది

మబ్బులు తొలగిన ఆకాశంలా నిర్మలంగా వుంది

రాజ్యం అక్కయ్య కూతురు

అమ్మకు సానుభూతి చూపవలసిన నేను, అక్కయ్య మరణానికి శోక తప్తుడనవ్వవలసిన నేను యెందుకిలా ఆ చిన్నారి గూర్చి వూహిస్తున్నాను

తేది

ప్రబాత కళ్ళలో నా పట్ల ఆరాధ్య భావాన్ని కనుగొన్నాను మొదటి సారిగా

గర్వంతో వుప్పొంగి పోయాను అలాటి ముగ్ధ హృదయంలో స్థానం చేసికో గలగడం యేనాడు నే పొందిన వరమో!

తేది

అతి చిన్న పిల్ల విరియని మొగ్గ

ఆమెను గూర్చి యీ విధంగా తలపోయడం సమంజసమేనా?

ఏమో! ప్రభాత విషయంలో విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతున్నానేమో!


తేది

ఇంత కాలం ప్రభాత సామీప్యంలోని చల్లదనపు హాయిని మాత్రమే పొంద గలుగు తున్నాను ఆమె హృదయాన్ని గూర్చి మాత్రమే యోచిస్తున్నాను

కానీ!

మనసు తన పని తాను చేసికు పోతుంటే శరీరం తన కార్యక్రమం మీద లగ్నమౌతోంది నాలో ఇూ కోర్కెలు చిగురించటం న్యాయమేనా?

తేది



తప్పేమి లేదు.

ఆమె గూడా నన్ను ఆరాధిస్తోంది

ఆమెను నాదానిగా చేసికుంటే గానీ యీ హృదయోద్వేగం చల్లారదు

ఆమె కోసమేనేమో, యిన్నాళ్ళూ స్త్రీ గూర్చి తలపోయలేదు

తేది ....

ఆమె దేహం యెంత సుకుమారమో, ఆమె హృదయ సౌందర్యం మరింత విలువైంది

తేది ....

ఆమె బేలతనం నన్ను ముగ్ధుణ్ణి గావిస్తోంది ఆమెకు సలాంచేసి గులామునై పోవాలనిపిస్తోంది

తేది ....

ప్రభాతకు చదువు ప్రారంభమైంది

ప్రతి రోజూ ఆమెకు చేరువగా వుండి ఆమె అమాయకత్వాన్ని, ఆరాధననూ గమనిస్తూ గడప గలగడం యెంత సుకృతం!

తేది.....

స్వతహాగా ప్రభాతకు చదువుమీద శ్రద్ధ తక్కువ. నాకోసం ప్రారంభించింది. పిచ్చిపిల్ల! చదువుకుంటే నాకు దగ్గరవ్వచ్చునని ఆమె ఆశ. అంతకు ముందు నుండీ నేనామె పట్ల కోరికలు పెంచుకుంటున్నానని ఆమెకేం తెలుసు?

తేది......

ప్రభాత చిన్నపిల్ల. ఆమెతో యీ విషయాలు చర్చించటం భావ్యంకాదు. ఆమె మనసు పరిపక్వ మవ్వాలి. ఆమె అవగాహనాశక్తి మరింత పెరగాలి. ఆరాధనకూ, ప్రేమకూ మధ్య నున్న భేదాన్ని ఆమె ఛేదించిన నాడు ఫల సిద్ధి పొందినట్లే.

తేది.....

అమ్మ మనసులో నా పట్ల అనుమాన బీజం నాటుకుంది.


ఆమెను కష్టపెట్ట కుండా నా యిష్టానికి వొప్పించే ప్రయత్నంలోనే వున్నాను.


అందరూ ఆనందించేలా జరిగితే ఆలస్యమైతేనేమి?

తేది

ప్రభాత యీ యింటి పెద్దకోడలు కాబోతుంది. ఆమె అలా బిక్కు బిక్కు మంటూ తిరగడాన్ని నేను సహించలేక పోతున్నాను. ఆమెకు యీ యింట స్వేచ్ఛ వుండాలి, చనువుండాలి, సర్వ హక్కులనూ ఆమె కలిగి వుండాలి.

తేది.......





మౌనవిపంచి

ప్రభాత అనాగరిక ముగ్ధ. ఆమెకు నాగరికత అనబడే ఆభరణాన్ని తొడిగించాలి.

తేది.......

చదువు పేరుతో ఆమె మరింత చేరువౌతోంది.

నేను ఆశించిన విధంగా యెదుగుతోంది. ఆమె మానసిక వికాసానికి స్వచ్ఛమైన దోహదం చేయాలనీ, నా స్వార్థ పూరిత ఆలోచనలను ప్రవేశ పెట్టరాదన్న నా నిర్ణయం వాస్తవంగా నిలుస్తోందా?

తేది......

అజంతా చీకటి గుహల్లో ఆమె చేరువగా నిలచి, ఆమె చేయి పుచ్చుకుని నడిపించటంలో కలిగిన అనుభూతిలోని మాధుర్యాన్ని నే నామెకు తెలియ జేసే తరుణం కోసం నిరీక్షిస్తున్నాను.

కృష్ణచైతన్య ఆమెను వర్ణిస్తూ ఆంగ్లంలో వ్రాసుకున్న కవిత ప్రభాతకు భోదపడలేదు. అతడు డైరీని ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ వ్రాశాడు. ఇంగ్లీషులో వ్రాసిన విషయాలు ఆమెకు పూర్తిగా అర్థం కాలేదు. అతడు తన డైరీలో ప్రభాతకు సంబంధించిన సంఘటనలను అనేకం చిత్రీకరించాడు. ప్రభాత అదుర్దాలో వుండటం చేత పేజీలను గబగబా త్రిప్పేసింది.

తేది.........

రమేష్ నుండీ లెటరు వచ్చింది.

విద్య మోహన రూపం, విశిష్టమైన వ్యక్తిత్వం, నాజూకైన వర్తన యెవ్వరినైనా ఆకర్షిస్తాయి. రమేష్ ఆమెను కోరడం నాకేమాత్రం ఆశ్చర్యంగా లేదు. అతడు ఆమెతో సంప్రదించే బాధ్యతను నాపై నుంచాడు.

తేదీ......

రాధ పెళ్ళి హడావుడి తగ్గింది. శరీరానికి కలిగిన అలసట యింకా తీరనైనా లేదు.

రమేష్ మళ్ళా వ్రాశాడు. వాడు తొందరపడి నిర్ణయాలు తీసికుంటున్నట్లనిపించింది. వాడికి నేను వెంటనే జవాబు వ్రాయకపోవడం వలన విద్య తనను తిరస్కరించినట్లు వూహించుకుంటున్నాడు.

తేదీ........

విద్య వ్రాసినది చదివి నేను విభ్రాంతుడనైనాను.

ఆమె వొక పరిమళించని పుష్పం.

భార్యగా సుఖాలను పంచి యివ్వగలదు. కాని భర్తను తండ్రిని చేయలేదు.

ఆ దివ్య సౌందర్యానికా లోపం యెందుకు?

ఆ అచ్చుత అందంలో యిమిడివున్న విషాదం వొక భయంకర శాపం.

ప్రభాత అభిప్రాయాలు ఆశ్చర్యం కలిగించాయి. ఆమె యింత వాస్తవికంగా ఆలోచించగలిగే స్థాయికి యెదిగిందని నేననుకోలేదు.

"ఆరాధన కేవలం ఒక భావన మాత్రమే నట, ఏ మనిషి పూర్తిగా ఆరాధన మీద ఆధారపడి బ్రతకలేడట."

ఎంతైనా ఆడవాళ్ళ ఆలోచనాస్థాయి వేరు.

తేదీ.......

ఈ మధ్య విద్య నాతో స్నేహంగా వుంటోంది.

నిష్కలంకమైన స్నేహమయి ఆమె.

తేదీ......

రవి వచ్చాడు. వాడూ, నేనూ బాల్యం నుండీ వొకే ప్రాణంలా పెరిగాము. వాడ్ని చూశాక చిన్ననాటి స్మృతుల కెరటాలు హృదయసాగరంలో లేచాయి.

స్నేహం యెంత తియ్యనిది!

వాడు విచిత్రమైన కోరిక కోరాడు. నేను విభ్రాంతుడ్నయ్యాను. వాడి కోరిక కలిగించిన అలజడి నుండీ తేరుకోవడానికి నేను చాలా సమయాన్ని తినేశాను. నా వూహాశక్తికి అతీతమైన కోరిక అది. వాడు వివరించిన స్త్రీ, పురుషుల మానసిక స్థితికి, వారి వేదనా పూరితమైన, నిస్సారమైన జీవితానికి నా సానుభూతి.

విద్యను గూర్చి తెలుసుకున్నప్పుడు యిలాగే మనసు కలతచెందింది.

ఇప్పుడొక పురుషుని హృదయ విదారకస్థితి నన్ను విచలితుడ్ని చేస్తోంది.

భార్యా భర్త లిరువురూ వొకరి నొకరు గాఢంగా ప్రేమించుకుంటున్నారు. సుఘంలో పేరు ప్రతిష్ఠలు గడించిన అతడు సంతానోత్పత్తికి అనర్హుడట. పిల్లల కోసం తపించే భార్యతో తన అసమర్థతను చెప్పుకోలేడు. పెళ్ళైపది సంవత్సరాలు గడిచినా గొడ్రాలిగానే మిగిలిపోయిందని లోకులు ఆమెని దూషిస్తే భరించలేడు. ఎంతమంది డాక్టర్లకు చూపించినా అందరూ ఆ లోపం అతనిదే అంటున్నారు.

తన కారణంగా ఆమె మాతృత్వానికి దూరం కావడం అతని కిష్టంలేదు. ఆమె మరో వివాహం చేసికొనదు. ఆమెను వదులుకుని అతడు వుండలేడు.

ఓహ్! వైద్య విజ్ఞానం యెంత ముందంజ వేసింది. సంపర్కం లేకుండానే వొక పురుషుని వల్ల పిల్లల్ని కనగలగడం స్త్రీలకు వరమే అయినా యెంత మంది భారత స్త్రీలు యిందుకు అంగీకరిస్తారు. తన భర్తగాని పురుషుని పిల్లల్ని మోసి, పెంచడమనే వాస్తవాన్ని వారు జీర్ణించుకోలేరు. అందుకే కాబోలు యీ విషయం అతడు భార్యక్కూడా తెలియజెయ్యవద్దని డాక్టర్లను బ్రతిమిలాడాడట.

కథలా వినడానికి బాగానే వుంది.

కానీ, రవి నన్నా రెండో పురుషుడ్ని కమ్మంటున్నాడు. రక్తదానం లాటిదే వీర్య దానమనీ వాదిస్తున్నాడు.. ఈ విషయం మరో మనిషికి తెలియవల్సిన అవసరం



ULKA-HCG-BF-10-85-TEL

మౌనవిపంచి

లేదనీ నొక్కి చెప్తున్నాడు తనకూ, డాక్టరుకూ తప్ప ఆ భర్తక్కూడా తెలియదని నమ్మిస్తున్నాడు నాక్కూడా యీ కథలోని వ్యక్తులెవ్వరో చెప్పటం లేదు ఎవ్వరైనా వాడి కత్యంత సన్నిహితులు

తేది

ఈ అరేంజ్ మెంట్సన్నీ డాక్టర్లే చూస్తారు కదా యిక్కడ దాకా యెందు కొచ్చావు అని డాక్టరే పార్టీని తెచ్చుకో మందిట ఒక వేళ డాక్టరే యేర్పాటు చేసినా ఆ వ్యక్తెవ్వరో మనకు తెలియదు కాబట్టి అతని శీలం, ఆరోగ్యంతో మనం విశ్వసించలేమని, ఆరోగ్యం, అందంతో పాటు గుణం గూడా వారసత్వంగా సిద్ధిస్తుంది కాబట్టి ఆరోగ్యవంతుడు, సచ్ఛీలుడైన మనిషికోసం గాలించాననీ చెప్పాడు వీడింత ప్రాకులాడు తున్నాడంటే, వొకవేళ నేను కాదంటే బాగా దెబ్బతింటాడనీ అనిపిస్తోంది

కోరరాని కోరిక కోరాడు

ఎవ్వరూ అంగీకరించనిది అడిగాడు

ఆమాటే అన్నాను వాడు అనేక విధాల వాదించాడు, వేడుకున్నాడు

నాకెంత పుణ్యమో వివరించాడు

వాడు చెప్పేదంతా నిజమేనేమో నన్న భ్రమలో నన్నూపదేశాడు

పాప పుణ్యాల బేరీజు వేయ గలవాడిని కాను నేను

కానీ, నా వలన దుఃఖ భరితమైన యిద్దరి జీవితాలు ఆనంద డోలికలలో వూగ గలవని తెలిసి నేను కచ్చితంగా నిరాకరించ లేక పోతున్నాను

నా తల పగిలి పోతోంది సరియైన సమయంలో నిర్ణయం తీసికోలేని బలహీనత నన్నావరిస్తోంది రవికి ఆలోచించి వ్రాస్తానన్నాను

"నువ్వొస్తావనీ, అదే నాకు జవాబని నేను ఆశిస్తున్నాను" అన్నాడు

తేది

నాలుగు ఖాళీ పేజీలు నా డైరీలో మిగలడం యిదే ప్రథమం

అంటే యీ నాలుగు రోజులూ నా మనసు నిశ్చలంగా లేదని కాబోలు

మద్రాసు వెళ్ళడానికే నిశ్చయించుకున్నాను

ప్రభాతకు, కాబోయే నా పిల్లల తల్లికి అన్యాయం చేస్తున్నానేమో నన్న అనుమానం వెంటనే ఆవిరై పోయింది

ఆ స్త్రీ యెవ్వరో నాకు తెలియదు ఆమెను నేను తాకనైనా తాకను, చూడనైనా చూడను నా శరీరంలో వుత్పత్తి చెందే ద్రవం వలన ఆమె జీవితం నందనవనం కాబోతుంది నేనామె బ్రతుకు బాటలో దివ్వెను వెలిగించ బోతున్నాను అంతే

ఆ తరువాత నేనావిషయాన్ని మర్చిపోతాను

తేది

రవి నారాకకు సంతసించాడు నన్ను చూడగానే వాడి కళ్ళలో నీరు నిండాయి వాడ్ని చూశాక సందిగ్ధావస్థలో తీసికున్న నా నిర్ణయాన్ని మెచ్చుకున్నాను

నేను వాడికో హెచ్చరిక యిచ్చాను పుట్టిన బిడ్డ విషయాలు నాకు తెలియరాదని అందువలన ప్రశాంతమైన నా మనసులో, జీవితంలో కల్లోలాలకు అవకాశం వుంటుందని చెప్పాను

అందరికీ అదే వాంఛనీయ మన్నాడు

ఆ దంపతులిరువురూ త్వరలో అమెరికా వెళ్ళనున్నారనీ, అక్కడే స్థిర పడ్తారనీ చెప్పాడు

నా మనసు మరింత తేలికయ్యింది

హాస్పిటలు, డాక్టరు పరీక్షలు ఓహ్! అదొక నరకం

తేది

డాక్టరు చెప్పింది విని రవి తల వాల్చేశాడు

నేను ? నా పరిస్థితి యేమని వర్ణించను? ఏ భాషలో చేప్తే వ్యక్తమ్యేను నా వేదన?

ఎవ్వరికో దానం చేయబోయిన నా వద్ద యేమీ లేదు

నేను దాతను కాలేను

నేను తండ్రిని కాలేను ఓహ్

నా సెమెన్ లోని జీవకణాలు అవసరానికన్నా యెక్కువ శాతం నిర్జీవమైనాయి

ఈ నిజాన్ని జీర్ణించుకో లేక పోతున్నాను

నేనేమీ వ్రాయ లేక పోతున్నాను నేను యేడ్వలేక పోతున్నాను

నేనొక అసమర్థుడను

వ్యర్థం నాజీవితం

నాకు శాంతి కావాలి

తేది

మనసు మూగబోయింది

వ్రాయగల శక్తి వుడిగి పోయింది

తేది

ప్రభ, నా విచిత్ర ప్రవర్తనకు విస్తుబోయి విచారిస్తోంది ఏమైనా ఆమెకు మెల్లగా అర్థం కావాలి, యీ మామయ్య నుండే తాను దూరంగా తొలగి పోవాలన్న సత్యాన్ని ఆమె గ్రహించాలి

తేది...

నా స్వార్థం కోసం ఆమెకు అన్యాయం చేయలేను. ఆమెను నేను ప్రేమిస్తున్నాను కాబట్టి ఆమె సుఖ, సంతోషాలను కాంక్షిస్తూ ఆమెను త్యాగం చేస్తున్నాను

ఆ రోజు, విద్య విషయాన్ని మదిలో దాచుకుని నేనామె వద్ద యిలాటి ప్రస్తావన తెచ్చినప్పుడు ఆమె యిచ్చిన జవాబు నా మనసులో యింకా ప్రతిధ్వనిస్తూనే వుంది ఆమె అన్నట్టుగా కేవలం ఆరాధనలోనే యే మనిషీ బ్రతకలేడు ఆమె కూడా అంతే ఆరాధన యెదలోని సవ్వడి మాత్రమే. అది జీవిత కాలానికి సరిపోదు

అందుకే మా మార్గాలు మారి పోతున్నాయి

మేము వొకరినొకరం మర్చిపోవాలి

తేది

విద్యతోటి స్నేహం నాకొక రిలీఫ్ ఆమె సముద్రమంత గంభీరురాలు జీవితంలోని విషాదాన్ని నవ్వుతూ స్వీకరించింది నాకూ ఆ శక్తి రావాలి

తేది

నేనూ విద్యా వొకే నావలో పయనిస్తున్న నావికులం అందుకే వొకరినొకరు బాగా అర్థం చేసికోగలుగుతున్నాం

తేది

ప్రభాత వ్యథ తెలిసే యేమీ చేయలేకపోతున్నాను

శాపగ్రస్తుడను నేను

నా చాయలు నా ప్రియమైన ప్రభ మీద పడకూడదు ఆమె జీవితంలో పూర్ణానందాన్ని చవి చూడాలి

తేది

నా కోసం నందూ యింకా నిరీక్షించడం న్యాయంకాదు అందుకే వాడికి లెటరు వ్రాశాను

తేది

నేనూహించిన విధంగానే విశ్వనాద్‌గారు వచ్చారు నా మీద వత్తిడి అధికమవుతుంది అమ్మ బాధ చూడలేకుండా వున్నాను

తేది

అమ్మ కోసమనే కాదు, నేను మాత్రం యెంత కాలం యేకాకిగా బ్రతగ్గలను? జీవితంలో రెండు విషాదాలను జీర్ణించుకోవాలి తండ్రిని కాలేని శాపం నన్ను జీవితాంతం వెంటాడుతుంది ప్రభను యీ జీవిత కాలానికి దూరం చేసికున్న అసమర్థత ప్రసాదించే అశాంతి నుండీ నాకు రిలీఫ్ కావాలి

తేది

విద్యను ప్రస్తావించాను ఆమె ప్రభాత సంగతేమిటని ప్రశ్నిస్తే తెల్లబోయాను స్త్రీలు ఎంత సులువుగా ఎదుటి వారిని అంచనా వేయగలరు!

ప్రభాతకు అన్యాయం తలపెట్టలేనన్నాను ఆమె అంగీకరించింది ఆమె సాహచర్యం నాకొక వరంగా రూపొందాలనీ, ఆమె ఆదరంలో అశాంతిని పారద్రోలగలగాలనీ కోరుకుంటున్నాను

మా యిద్దరికీ వొకే విధమైన లోపాలను సృష్టించడంలో బహుశా ఆ విధాత అంతర్యం మమ్మల్ని కలపాలనేమో!

తేది

ప్రభాత పరిస్థితి నన్ను విచలితుడ్ని గావిస్తోంది

తేది

ప్రభాతను చూస్తుంటే పొరబడ్డానేమోనన్న శంక పీడిస్తోంది ఎనీవౌ, నేను న్యాయమైన నిర్ణయం తీసికున్నాను

నా బాధ ఆమెకు తాత్కాలికం ఆ తరువాత యీ మామయ్య ఆమె జ్ఞాపకాల చాయ మాత్రంగానే మిగిలిపోతాడు ఆ మార్పు అతిత్వరలో నే ఆమెలో కలగాలని నేను కోరుకుంటున్నాను

ప్రభాత సుందరిలా నా జీవితంలో ప్రవేశించి సంధ్యాదేవిలా నిష్క్రమిస్తున్న ఆమెకు నా ప్రేమాశీస్సులు

తేది

పెళ్ళి రోజు సమీపించింది

నా మనసును దృఢం చేసికోవాలి విద్యకు హృదయపూర్వక స్వాగతం పలకాలి మా వివాహం మంచి, చెడుల విచక్షణ కోసమే గాక, అలసిన మనసులను సేద తీర్చేది కావాలి

కృష్ణచైతన్య డైరీ ఆ రోజుతో ఆగిపోయింది ప్రభాత మళ్ళీ మళ్ళీ చదివి మననం చేసికుంది ఆమెకు మతిపోయింది

"మామయ్య ఎంత తొందరపడ్డావు!"

అతడు తనను ప్రేమిస్తున్నాడన్న నిజం సంతోషాన్నీ, మూర్ఖంగా మరొకరి సొత్తు ఐపోయాడన్న వాస్తవం విచారాన్నీ కలిగించాయి

మామయ్య యీ విషయం తనతో ప్రస్తావించి వుంటే బాగుండేది తనకే మాత్రం అదృష్టం వున్నా యీ డైరీ యింతకు ముందే చదివుండేది తానిప్పుడు చేయగలిగిందేమీ లేదు తానెక్కవలసిన రైలు నిర్ణీత సమయానికన్నా ముందే వెళ్ళిపోయింది

తాను దురదృష్టవంతురాలు, భూమ్యాకాశాలు ఏకమైన తీరైంది తన అదృష్టం

తనను గూర్చి తాను ఆలోచించుకుంటున్న ప్రభాతకు వొక్కసారిగా మామయ్య వ్రాసుకున్న కారణం జ్ఞప్తికి వచ్చింది అతని పట్ల జాలి పెనుగాలిలా వచ్చింది ఎంత బాధగా వ్రాసుకున్నాడు శాపగ్రస్తుడనని ఆమె తన విషయం మర్చిపోయి మామయ్య కోసం విలపించసాగింది '

"అయ్యో మామయ్యా! నీ వెంత బాధ పడుతున్నావో! నీ బాధలో భాగం పంచుకునే అవకాశాన్ని నాకెందుకివ్వలేదు?"

ఆలోచించి ఆలోచించి ఆమె బుద్ధి వేడెక్కిపోయింది ఏడ్చి యేడ్చి శరీరం అలసిపోయింది చివరకు సొమ్మసిల్లి నిద్రపోయింది

ప్రభావతమ్మ మేల్కొపుతో లేచింది

"రాత్రంతా యిక్కడే జాగరణ చేశావా?"

"అబ్బే లేదమ్మమ్మా, తెల్లవారు జామున మెలుకువ వస్తే లేచి వచ్చాను "

ఆమె దృష్టి ప్రభాత చేతిలోని డైరీ మీద పడింది

ప్రభాత కంగారుగా దాన్ని మూసేసింది

"ఈ డైరీల జబ్బు నీగ్గూడ అంటగట్టాడన్నమాట సరేలే నువ్వు లేచి పడుకో" అంటూ వెళ్ళిపోయింది

ప్రభాత అమ్మమ్మను వెళ్ళనిచ్చి వ్రాసిన లెటరు తీసి, మరికొంత వ్రాసింది.

(ఇంకా ఉంది)



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. ఆర్. ఎన్. గుణుపూరు.

సంతానం కోరుకున్న విధంగా ఆడ కావలిస్తే ఆడ, మగ కావలిస్తే మగ కలిగేలా వుందని చదివాను

★ నిజమే – కాని ఆడ సంతతి అని తెలుసుకుని ఎబార్షన్ చేయించేస్తున్నారు ఇటువంటిది నైతికంగా నేరమని ఇప్పుడా పరీక్ష నిషిద్ధమని విన్నాను

పి. వి. కె. ఎమ్. దుబాయి.

నేను, ఒకమ్మాయి ప్రేమించుకున్నాం మా తల్లితండ్రులు ఒప్పుకుంటున్నారు కాని అమ్మాయి తల్లితండ్రులు యిష్టపడటం లేదు

★ ఇదో అబద్ధం దుబాయి పెళ్లికొడుకు నంటున్నారు!

పి. ఆర్. జి. కె. బల్లిగూడ.

కరుణశ్రీ గారంటే జంధ్యాల పాపయ్య శాస్త్రి గారేనా? ఎవరిచ్చారా బిరుదు వారికి?

★ అది బిరుదు కాదు కలం పేరు

కె. ఏ. బొంబాయి.

దేశంలో ప్రతి చిన్న అల్లరికి సైన్యాన్ని పిలవడం వల్ల డెమోక్రసీ వున్న విలువేమిటి? సైనిక పాలన మంచిది కదా?

★ అదే వుంటే మీరిలా అనే అవకాశమే రాదు! సైన్యం – ఏలడానికావస్తూంది?

సి. కె. ఆర్. కొట్టాల.

అక్కయ్యా కట్నం తీసుకోవడం యిష్టంలేదు గాని, ప్రిస్టేజి కోసం తీసుకుంటున్నాను అనే వారిపై మీ అభిప్రాయం?

★ ప్రిస్టేజీ అంటే గడ్డి తినమన్నా తింటారని!

ఎస్. వి. విజయనగరం.

మీకు మ్యారేజి అయ్యిందా? భర్త పేరు, కులం?

★ అయ్యింది! బి ఎస్ శాస్త్రి (ఇక శాఖ గోత్రం వివరాలు కూడా కావాలా?)

ఎస్. వి. ఆర్. నడుకూరు.


నేను ఒక అమ్మాయిని ప్రేమించాను ఆ అమ్మాయి కూడా నన్ను ప్రేమించింది మేము 'రిజిస్టు మేరేజి' చేసుకోవాలని అనుకుంటున్నాము

★ అంటే పోలీసు స్టేషను కెళ్లి సంతకం పెట్టటం కాదయ్యా అమ్మాయి మేజరయ్యి వుండాలి ఇద్దరూ కలిసి రిజిస్ట్రార్ ఆఫ్ మేరేజీస్‌కి అప్లికేషన్ పెట్టుకోవాలి తరువాత నెల దాటాక మూడు నెల్లలో పునా – రిజిస్టరు చేసుకోవాలి నెల ఎందుకు దాటాలంటారో తెలుసా? ఈ పెళ్లి ఎవరికేనా అభ్యంతరం వుంటుందేమోనని వ్యవధి కోసం (ఇక మూడు నెల్లలోగా చేసుకోకపోతే – ప్రేమ అయిపోయిందనేమో!)

ఆర్. బి. ఆర్. బొంబాయి.

★ మీరు ఎన్ని సంవత్సరముల నుండి ప్రశ్నావళి ఉద్యోగం చేస్తున్నారు?

★ ప్రశ్నావళి ఉద్యోగం కాదు వృత్తి వృత్తికి సంవత్సరాలతో పని లేదు మీకా మాత్రం తెలియదా?!



వై. వి. టి. విజయవాడ.

బిడ్డ తప్పు చేస్తే తల్లి శిక్షిస్తుంది తల్లి తప్పు చేస్తే?

★ తనని తనే శిక్షించుకుంటుంది

ఎమ్. బి. చొక్కలగూడ.

ప్రతి మగవాడు, పెళ్లయిన వాడు కూడా కన్నెపిల్లని చూడసాగుతారెందుకు?

★ ప్రకృతిలో అందమైన వాటిని చూసి సంతోషించడం, మెచ్చడం తప్పుకాదు హేళన చేయడం, కోరడం తప్పు

జి. వి. ఎల్. కందికుప్ప.

సహనం చేదుగా వుంటుంది కాని దాని ఫలం మాత్రం మధురంగా వుంటుంది

★ ఎవరు చెప్పారు? అన్నాళ్ళు సహించాక – ఏ ఫలం మధురం అనిపించదు అలవాటనిపిస్తుంది

సి. వి. ఎల్. కడప.

నేనొకరిని ప్రేమించాను వారికి పెళ్లయింది నాకు కాలేదు

★ ఇలాంటి కేసులిప్పుడు చాలా వస్తున్నాయి ఈ సోషియలాజికల్ సమస్య నెవరేనా సమూలంగా పరిశీలించే ప్రయత్నాలు చేయడం మంచిదేమో అనిపిస్తూంది

కె. ఆర్. ఆర్. అనంతపురం.

మీరు యిచ్చు సమాధానాలు నేను ఎప్పుడూ చదువుతూనే వుంటాను ఏ జవాబైనా ఆడవారిని సమర్థిస్తూ ఆఖరి జవాబు ఏమయితేనేం చదవకూడదనుకుంటూనే చదువుతుంటాను

★ నాకు కావలసింది అదే, తిట్టుకున్నా సరే – చదవాలని

పి. కె. విజయవాడ.

నాకైతే అసలు మీ ప్రశ్నావళి అనవసరంగా ఆంధ్రపత్రికలో ఒకసైడు పేజీ తినేస్తోందనిపిస్తోంది మీరేమంటారు?

★ ఏమనాలని మీ ఉద్దేశ్యం? అవుననా? కాదనా? ఏమన్నా దానికి మీరు విపరీతార్థం తీయకలరు ఏ శీర్షికకూ ఈ శీర్షికకూ పోలిక తెంచడం ఎందుకు? నేనెవరిలాగో ఎందుకు రాయాలి? పేజీ దండగని ఓ పాఠకుడంటే దాన్ని ఆపేస్తే – యింకా దేనికి ఎన్నెన్ని అనగలరో పాఠకులు మీకు తెలియదని అనుకోవాలి సంపాదకులు ఆవేశంతో పని చెయ్యరు బుర్రతో పని చేస్తారు ముందా సంగతి తెలుసుకోండి మీ ఉత్తరం కొంచెం వేశానని బాధపడకండి ఒక పత్రికలో యింకో పత్రికని అందునా వారపత్రికని పొగడడం తెగడడం – జర్నలిజంలో సభ్యత కాదని వేయలేదు – (భయపడి అనుకోకండి) □

నయం చేసే శక్తి మీ చేతుల్లోనే ఉంది.





బెణుకులు, కండరాల పట్లు, కీళ్ల పట్లు, ఒళ్లు నొప్పులకు.

ELL-1508

మీ చేతుల వెచ్చని సౌమ్యమైన స్పర్శ, అయొడెక్స్‌లో గల నయం చేసే శక్తి–ఇవే మీ కుటుంబానికి కావలసినవి అందుకే అయొడెక్స్‌ను అందుబాటులో ఉంచుకోండి ఎందుకంటే, అయొడెక్స్‌లో గాయపడిన ధాతువులను నయంచేసే అయొడిన్, నొప్పిని తగ్గించే మిథైల్ శాలిసిలేట్ చేరిఉన్నాయి


అయొడెక్స్ రోజుకు రెండు సార్లు రెండింతలు గుణకారి

నొప్పి తగ్గే వరకూ, ఆ తర్వాత రెండు రోజుల వరకూనూ రోజుకు రెండు సార్లు అయొడెక్స్ వాడమని సిఫారసు చేస్తున్నారు డాక్టర్లు ఎందుకంటే, నొప్పి ఒక లక్షణం మాత్రమే కాగా అసలు సమస్య లోపలి ధాతువులకైన గాయం

కనుక మీ ఆప్తులు ఎవరైనా బెణుకులు, కండరాల పట్లు, కీళ్లపట్లు, లేదా ఒళ్లు నొప్పులతో బాధపడడం జరిగితే అయొడెక్స్ మర్దించండి రోజుకు రెండు సార్లు తమని రెండింతలు శీఘ్రంగా మళ్లీ చురుకుగా చేసినందుకు వారు మీకు ఋణపడి ఉంటారు

SK&F – ఎస్‌కేఎఫ్ ఉత్పాదన.

అయొడెక్స్® – నయం చేసే శక్తిగల నమ్మకమైన బామ్.



అసలు మందు

వింధ్యవాసిని

భువనేశ్వరి పత్రిక ఆఫీసు చేరుకుని టయిం చూసుకుంది. 'ఛీ! ఎంత త్వరగా వద్దామనుకున్నా పావు గంట ఆలస్యమయి పోయింది' అని మనసు-లోనే చిరాకు పడిపోయింది. ఆమె ప్రతీ రోజూ దాదాపు అదే సమయానికి ఆఫీసుకు చేరుతుంది; కానీ ప్రతీ రోజూ ఆలస్యం అయిపోయానని చిరాకు పడటం మాత్రం మానుకోదు.

మోపెడ్ దిగి, హాండిల్‌కి ఉన్న చిన్నసైజు గోనె సంచిలాంటి, హాండ్‌బాగ్‌ తీసి భుజానేసుకుని అటూ ఇటూ చూసింది. పోర్టికోలో మెట్లమీద కూర్చుని ఉన్న చప్రాసీ లేచి వస్తూ కనిపించాడు. మోపెడ్ అతనికి అప్పగించింది. పరుగులాంటి నడకతో మెట్లెక్కి మూడో అంతస్తు చేరుకుంది. అర్జంటుగా వెళ్లాల్సినప్పుడు మెట్లు ఎక్కడం, నిదానంగా వెళ్లేటప్పుడు లిఫ్ట్ ఉపయోగించటం ఆమెకు అలవాటు.

పొట్టిగా, సన్నగా చెక్క బొమ్మలా కనిపించే భువనేశ్వరి గంజిపెట్టి ఇస్త్రీ చేసిన నేత చీరలు తప్ప మరోరకం కట్టగా ఎవరూ చూడలేదు. ఎప్పుడూ ముక్కు మీదికి జారుతూ ఉండే స్టీలురిమ్ కళ్ళద్దాలు, కనీసం రెండు రోజుల కొకసారి భుజానేసుకునే బెల్టు తెగుతూ ఉండే పాతఫాషన్ హాండ్‌బాగ్, పద్నాలుగేళ్ళ క్రితం తన పెళ్లిలో వాళ్లాయన బహుమతిగా ఇచ్చిన బంగారం గొలుసు చేతి గడియారం, పచ్చగా మెరిసే చిన్న పాదాలను అంటి పెట్టుకుని ఉండే సాండల్స్, ఆమె ఉపయోగించే కొన్ని ప్రత్యేక మయిన వస్తువులు. ఆమెకు అర్జంటుగా, స్పీడుగా తప్ప ఏ పనీ చేయటం అలవాటు లేదు. అందుకనే, మామూలు కన్నా రెండింతలు వేగంతో కాలం పరుగుతీసే దినపత్రిక ఆఫీసులో, సులభంగా తట్టుకొనగలుగుతోందంటే అతిశయోక్తి కాదు. ఆఫీసులో ఆమెను, స్నేహితులు, సహోద్యోగులు, అభిమానులు అంతా 'రన్నింగ్ కంప్యూటర్' అని పిలుస్తుంటారు.

సబ్ ఎడిటర్లతో నిండుగా ఉన్న న్యూస్ డెస్కులన్నీ దాటుకుని 'న్యూస్ ఎడిటర్' అని వ్రాసి ఉన్న తన కాబిన్‌లో దూరి తన కుర్చీలో కూర్చుంది భువనేశ్వరి. ఆమె ఆ ఆఫీసులో చేరిన నాటినుంచీ గుంపులో, న్యూస్‌డెస్‌ల మధ్య కూర్చోవడమే అలవాటు. హఠాత్తుగా ప్రమోషన్ రావటంతో, నెల రోజుల నుంచీ మాత్రమే ఇలా వేరుగా కూచుంటోంది. అందుకే ఇంకా అలవాటు కాలేదు. పొద్దున్న వచ్చి కూచున్న వెంటనే కొంతసేపు ఊపిరి ఆడనట్టు, ఉక్క పోస్తున్నట్టు ఉంటుంది. అప్పటికీ తను ఆ గదిలో కూర్చోకుండా ఉండేందుకు చేయగల ప్రయత్నం చేసింది. ఎడిటర్‌గారు (పేపరు యజమాని ఆయనే) పిలిచి ప్రమోషన్ విషయం చెప్పిన రోజున, తను ఆ కాబిన్‌లో కూర్చోలేననీ, తనకా పదవి వద్దనీ ఎంతగానో పోట్లాడింది. కానీ ఆయన ససేమిరా అన్నారు. న్యూస్ ఎడిటర్ సీటులో ఉన్న వ్యక్తి రిటయిరవటంతో ఆ గది ఖాళీ అయింది. 'అందులో కూర్చో గల అర్హత నీ కొక్క దానికే ఉంది. మరో దారి లేదు' అని పట్టు బట్టి ఒప్పించారు.

టేబిల్ మీద మధ్యలో ఉన్న నీలం రంగు ప్లాస్టిక్ ట్రే నిండుగా కాయితాలున్నాయి. వాటిల్లో పావు భాగం, దేశం నలుమూలలా ఉండి సమాచారాలు సేకరించే తమ పత్రిక ప్రతినిధుల ఉత్తరాలు, టెలి-గ్రాములు అయితే, ముప్పావు భాగం వివిధ సమా-చార సంస్థలు గత పదహారు గంటలుగా పంపిన టెలిప్రింటరు మెసేజీలు. అన్నిటినీ భువనేశ్వరి రెండు గంటల సమయం లోపల చూసి, ఆ రోజు పేపరు మొదటి ఎడిషనుకు వెళ్లవలసిన వాటిని ఎన్ను-కోవాలి.

'ఈ బొత్తిలో సగం కొంపలు మునిగినవీ, ముంచేవీ వార్తలుంటాయి. వాటిలో ఏవి ముఖ్యం అని ఎన్నుకోవటం' అని గొణుక్కుంటూ కుర్చీలో సర్దుకు కూర్చుని, నీలం రంగు ట్రేకి రెండు వయిపులా మరో రెండు పసుపు రంగు ఖాళీ ట్రేలు

అమర్చుకుంది

అరగంట సేపయినా పేపర్లు చూసిందో లేదో ఎడిటర్‌గారి నుండి పిలు పొచ్చింది విసుక్కుంటూ లేచి వెళ్లి అయిదు నిముషాలు మాట్లాడి వచ్చేసింది మళ్ళీ పేపర్లు చూడబోతుండగా, ఎందుకో కడుపులో మంటగా, కాస్త నొప్పిగా అనిపించింది 'టిఫిన్ తిని గంటేగా అయింది ఆకలేస్తోందా? ఏమో ' అనుకుని బోయ్‌తో కాఫీ తెప్పించుకుని తాగింది నొప్పి పోయిందో లేదో గానీ తను మాత్రం దాన్ని పట్టించుకోకుండా సీరియస్‌గా పనిలో మునిగిపోయింది

మరో అరగంటకు ఫోన్ మోగింది ఫోన్ తీసుకో-కుండా టేబిల్ కొసన అతికించి ఉన్న బజర్ నొక్కింది అద్దాల పార్టిషన్ అవతల కూర్చుని ఉన్న ఆమె అసిస్టెంటు రాజు పరుగెత్తి వచ్చాడు

ఏమయ్యా ముందే చెప్పాను కదా? పన్నెండు గంటల దాకా, నాకు ఫోనొచ్చినా, నువే తీసుకోవాలనీ, నన్ను డిస్టర్బ్ చేయవద్దనీ ఎన్నిసార్లు చెప్పాను?"

ఫోనొచ్చింది మీ ఇంటి నుంచీ మేడమ్ చాలా అర్జంట్ అట అందుకనీ అని చెవి గోక్కుంటూ నిలుచున్నాడు అక్కడే

విసురుగా ఫోన్ తీసుకుని హలో అంది బువనేశ్వరి

మాట్లాడుతున్నది ఆమె మొదటి సంతానం, పన్నెండేళ్ళ రమ అమ్మా మరేమో ఇక్కడొక ప్రమాదం జరిగిపోయిందే ఇప్పుడే కొన్ని సెకండ్లు అయింది అంతే "

'సరే సరే అసలేమయిందీ? "

నువ్వటు వెళ్ళగానే తమ్ముళ్ళిద్దరూ తోటలో ఆడుకుంటామని వెళ్లారు నేను పక్కింటి వాళ్ళ సుమ లేదూ దాంతో "జేమ్స్ బాండ్ – 999" సినిమా కథ చెప్పించుకుందామని వెళ్లాను "

"నువ్వు భాగోతం విప్ప కమ్మాయి అసలేం జరిగిందో "

'నే వచ్చేసరికి ఏ మయిందో గానీ తమ్ముళ్ళిద్దరూ యుద్ధం చేస్తున్నారు నువ్ నిన్న కొత్తగా నాటించావే మందారం అంట్లు, అవి చెరొకటి పీక్కుని కొట్టుకుంటున్నారు "

మందారం అంట్లు" అని వినగానే "అయ్యో" అని తల పట్టుకుంది భువనేశ్వరి రాజు గుడ్లప్పగించి చూస్తున్నాడామె వయిపు

"ఇద్దరూ కలిసి ఎర్ర రోజా ఉన్న పాట్ పగల గొట్టి, ముక్కలు ఒకరి మీ దొకరు విసురుకున్నారు "

"నువ్వేం చేస్తున్నావే అంత సేపు?"

"నేను వచ్చేసరికే పాట్ పగిలుందమ్మా హరి పెద్ద ముక్క ఒకటి రమణ మీదికి విసరబోతే నే పట్టుకుని 'కొట్టద్దురా' అన్నా అంతే నమ్మా వాడు పరిగెత్తి పోయి మేడమీద గదిలో దూరి తలుపులు బిగించు-కున్నాడు ఎంత పిలిచినా రావడం లేదు ఏం చెయ్య-మంటావమ్మా? నేను వాణ్ణసలేం అనలేదు మరి "

భువనేశ్వరికి ఏం చేయాలో తోచలేదు చేతులు వణుకుతున్నాయి ఎదురుగా కదలకుండా నిలుచుని చూస్తున్న రాజుకు విషయం చెప్పి, ఏం చేసేది రాజా? అనడిగింది

గదిలో దూరి తలుపేసుకుంది చిన్న బాబా మేడమ్?

కాదయ్యా పెద్దవాడు

ఇంక దిగులెందుకు? పెద్ద బాబయితే లోపల బోర్ కొట్టినప్పుడు బోల్ట్ తీసుకుని రాగలడు కదా?

అంతే నంటావా?

మీరూరికే హైరాన పడకండి మేడమ్ ఒకరు లోపలుంటే, బయటున్న మిగతా ఇద్దరూ అయినా మరో గొడవ లేకుండా ఉంటారు కదా?"

'నిజమేకదూ? అనుకుని, ఇదిగో రమా నువేం వర్రీ అవకు నువ్వూ, తమ్ముడూ ఆడుకోండి వాడికి తొందరగా అన్నం పెట్టెయ్యి ఏం? ఇదిగో ఆ వెధవ తలుపు తీసుకుని వచ్చాక నాకు ఫోన్ చెయ్యమని చెప్పు వాణ్ణి బ్లాస్ట్ చేస్తాను వాడికీపూట అన్నం పెట్టకు. అని చెప్పి ఫోన్ పెట్టెయ్యబోతూ, మళ్ళీ రెండో ఆలోచనతో పోనీ అన్నం పెట్టులే ఆకలేసి ఇంకేం గొడవ చేస్తాడో మళ్ళీ నాకు ఫోన్ చేసి డిస్టర్బ్ చేయకు ఇంటి కొచ్చిన తర్వాత చూస్తాలే ఆ హరిగాడి పని అని ఫోన్ పెట్టేసింది భువనేశ్వరి


మళ్ళీ కడుపులో నొప్పి మొదలయింది ఈసారి కాస్త ఎక్కువగానే ఉంది చేస్తున్న పని ఆపి ఊరికే కూర్చుంది తనకు కడుపులో నొప్పి రావటం ఎప్పటి-నుంచీ అని ఆలోచిస్తోంది ఇరవయి రోజుల క్రితం ఒక రోజు ఒకసారి, తర్వాతొక రాత్రి నిద్రలో వచ్చింది గుర్తొచ్చింది ఇంకా బాగా గుర్తు చేసుకుంటే రోజులో ఎప్పుడో ఒకప్పుడు, ఒక అర గంటసేపయినా ఈ నొప్పి, మంట రావటం తెలిసింది అజీర్తి రోగం లాంటివి బవనేశ్వరి చిన్నప్పటినుంచి ఎరుగదు అసలు కడుపు నొప్పి రావటమే కొత్తగా ఉంది మొదట్లో పట్టించుకోవలసినంతగా మంట ఉండేది కాదు కానీ, ఈ రోజెందుకో ఎక్కువగా ఉంది అనుకుంది ఆమె కొంపదీసి తన కడుపు లోపల కొత్తగా పుళ్ళు అంటే అల్సర్స్ ఏవీ అభివృద్ధి చెందటం లేదు కదా? ఏమో! తనకేం తెలుసు చిన్నగా అల్సర్‌గా వచ్చిందే, నిదానంగా కాన్సర్‌గా మారుతుందట కొంత మందిలో!

అమ్మో! తనకే గనుక కాన్సర్ వస్తే! వద్దు వద్దు తను హఠాత్తుగా చచ్చిపోతే, తన భర్తా, పిల్లలు అన్యాయం అయిపోరు? తన భర్త అయితే అమాయకుడు, పిల్లలేమో తల తిక్క వాళ్ళాను తను లేకుండా వాళ్ళు ఎట్లా బ్రతుకుతారు?

మనసుకు కళ్ళెం వేయకుండా వదిలేస్తే ఆలో-చనలు ఎంత దూరం అయినా వెళ్ళిపోతాయి

'ఛీ! ఏమిటిట్లా ఆలోచిస్తున్నాను? నాకేమయిందీ రోజు? కడుపునొప్పి, మంట రోజు రోజుకు ఎక్కువ అవుతోంది, ఎక్కువసార్లు వస్తోంది నిజమే! అదీ పని ఎక్కువగా ఉన్న బిజ టయింలో, అర్ధరాత్రి మంచి నిద్ర మధ్యలో రావటంవల్ల చాలా కష్టంగా ఉంది దాన్నలాగే నిర్లక్ష్యం చేసే బదులు డాక్టరుకు చూపించుకోవచ్చు గదా? దానికేం డాక్టరు విమల తన స్నేహితురాలే! ఆమె దగ్గరికి వెళితే సరి బాగు చేస్తుంది' అని తన్ను తాను సమాధాన పర్చుకుంది

కొంత నేపటికి నొప్పి తగ్గిన తర్వాత పని ప్రారం-భించింది కానీ ఆ రోజంతా, తనకు అల్సర్ ఉందేమోనన్న అనుమానం, ఆమె మనసును తినేస్తోనే ఉంది అనుకున్న పని ఏదయినా వీలయి-నంత త్వరలో చేసేయాలి అది ఆమె అలవాటు



అందుకని ఆ సాయంత్రమే డాక్టరు విమల దగ్గరి కెళ్ళాలని నిర్ణయించుకుంది

★ ★ ★ ★

సాయంత్రం ఆరు గంటలయింటుంది 'శ్రీ వెంకట రమణా నర్సింగ్ హోమ్'లో తన గదిలో, పేషంట్లతో బిజీగా ఉంది డాక్టర్ విమల ఆమెదీ, భవనేశ్వరిదీ ఒకే వయసు ఇద్దరూ కాలేజీలో కలిసి పి యు సి చదువుకున్నారు తర్వాత ఇద్దరి దార్లు వేరయినా, వారి 'స్నేహం' అనే మొక్కకు శ్రద్ధగా ఇద్దరూ నీళ్ళు పోసి, పోషణ చేస్తుండటాన, ఇప్పటికీ, చిన్నప్పటిలాగే మాట్లాడుకోగలరు

భవనేశ్వరి దూకుడుగా గది తలుపు దగ్గరగా వేసున్నది తోసుకుని లోపలికి వచ్చేసరికి, డాక్టర్ విమల ఒక మధ్య వయస్కురాలయిన గర్భిణీ స్త్రీని పరీక్షించి స్క్రీన్ దాటి ఇవతలికొచ్చింది

"కూర్చో భువనా' అని స్నేహితురాలికి చెప్పి, పేషంటును వచ్చి ఇంకో కుర్చీలో కూచోమన్నది "ఏవమ్మా ఈసారయినా ఆపరేషన్ చేయించుకోకపోతే లాభం లేదు మీ ఆయన్ని రమ్మను నేను మాట్లాడుతాను", అని చెపూ్త చీటీ రాసి చేతికిచ్చి పంపేసింది

"పిల్లలెంత మంది ఆమెకు?" అడిగింది భవనేశ్వరి

అబ్బే ఎందరో నా? అయిదుగురూ అంతే! మరొక్క నెల రోజులకి ఆరుగురవుతారు,' సిరియస్‌గా చెప్పింది డాక్టరు

అసలు మందు

"బాబోయ్' నేను ముగ్గురికే చచ్చిపోతున్నానే వేగలేక వీళ్ళు ఇంతింత మందిని ఎట్లా సాకుతారో అర్థం కాదు "

ఏమిటి ఈ రోజు అపురూపంగా ఆస్పత్రికొచ్చావే! ఎపుడూ ఇంటికే వస్తావు కదా? పిల్లలేరీ? ఒక్కదానివే వచ్చావా?

వాళ్ళకేం రోగం నాతో రావటానికి తనలో తను అనుకుంటున్నట్లుగా పైకే అనేసింది

అయితే నీకేనన్నమాట రోగం వచ్చింది కొత్తగా ఉందే! రోగాలకూ నీకూ చాలా దూరం కదా?

అది సరే గానీ, నేనొకటడుగుతా చెప్పనా విమలా? అల్సర్స్ అని వస్తాయికదా? వాటిని నిర్లక్ష్యం చేస్తే, క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంది కదూ?'

ఏమిటీ ప్రశ్న? రేడియోలో ఇంటర్వ్యూ లాగా ఉందే' అసలిప్పుడు అల్సర్ ఎవరి కొచ్చింది? అది ఏ రకం అల్సర్ అని డాక్టర్ చెప్పారు?

నాకేనే అల్సరు ఏ రకమో ఇదుగో వచ్చాను కదా, మరి నువే చెప్పాలి

నీ మొఖం నాకు తెలకుండా నీకు అల్సర్ ఎలా వచ్చింది? ఎచ్చి మాటలు వదిలేసి, అసలు నీ బాధేమిటో నాకు చెప్పు అదుగో అలా కోపంగా చూడకు కాస్సేపు నీ స్నేహితురాలినని మరిచి పోయి

వివరాలు చెప్పమ్మా! ఆ రోజు భువనేశ్వరి చెప్పినదంతా జాగ్రత్తగా విన్నది డాక్టరు విమల మరు రోజుదయం రమ్మని, ఇ సి జి, ఎక్స్‌రే తీయించి, రక్త పరీక్ష వగయిరాలన్నీ చేయించింది రెండు రోజుల తర్వాత వస్తే రోగ నిర్ధారణ అయివుంటుందని స్నేహితురాలికి చెప్పి పంపింది

★ ★ ★ ★

భువనేశ్వరి ఆత్రుత ఆపుకోలేక రెండో రోజు మధ్యాహ్నం స్నేహితురాలికి ఫోన్‌చేసి అడిగింది, తన జబ్బేమిటని నీకు రేపటిదాకా టయిం పెట్టాను కదా? రేపొద్దున్నేరా నా దగ్గరికి అప్పుడు చెప్తాను కాస్త టయిం ఉంచుకుని రా గబగబా వెళ్ళాలంటే కుదరక పోవచ్చు, అని చెప్పి, సస్పెన్స్‌ను మరింత పెంచేసింది డాక్టర్ విమల

ఆ రోజు ఉదయం సరిగ్గా 9 గంటలకు శ్రీ వెంకటేశ్వరా నర్సింగ్ హోమ్ ముందర భువనేశ్వరి మోపెడ్‌మీద వచ్చి చేరుకుంది గబగబా లోపలి కెళ్ళింది పేషంట్లు రాకకు ఇంకా టయిం ఉండటంవల్ల డా విమల తాపీగా కూర్చుని పేపరు చూసుకుంటోంది

ఈ రాస్కెల్స్‌కి స్కూలు సెలవులు ఎందుకొస్తాయో తెలీదు విమలా! నువ్ త్వరగా రమ్మన్నావా? ఇంట్లోంచి వేగం బయట పడదామంటే, కాలికి చేతికి అడ్డం వస్తూనే వుంటారు ఒకొక్కసారి వాళ్ళందర్నీ వరసగా తుపాకితో కాల్చేసి, నేనూ కాల్చుకుందామా

అన్నంత కోపం వచ్చేసేదంది

లోకంలో అల్సరున్న వాళ్ళు చాలా మందున్నారు భువనా నువొక్కదానివేకాదు అల్సరున్న తర్వాత, వాళ్ళ పొట్టలకు సెలవులు రావటం, సెలవుల్లో వాళ్ళు సరదాగా అల్లరి చేయటం మామూలు విషయాలే విని ఇంతగా రెచ్చిపోవటం ఎందుకూ?

కుర్చీలో కూర్చుంటూ [illegible] అసలు సంగతి చెప్పు నన్నెందుకిలా సస్పెన్స్‌లో పెట్టి చంపుతున్నావు? నాకొచ్చిన రోగం ఏమిటి? అల్సరేనా?

కాదు

భువనేశ్వరి ఊహించని జవాబు మరి

నీకు అల్సర్ లేదని నువ్వు మొన్న సాయంత్రం మొదట వచ్చినప్పుడు నిన్ను పరీక్షించి నీ జబ్బు లక్షణాలు విన్నప్పుడే నాకు తెలిసిపోయింది

మరయితే ఈ పరీక్షలు అవీ

"ఇవన్నీ నీ సంతృప్తి కోసం, నీకు అల్సర్, కాన్సర్ లాంటి దేమీ రాలేదని నమ్మకంగా తెలియాలనీ, చేయించాను"

"ఉద్ధరించావు గానీ, నువు చెప్పున్నది నిజమేనా? బ్లఫ్ చేస్తున్నావా?"

"అదుగో చూడు మళ్ళీ అపనమ్మకం నేన్నీ కళ్ళకి అసలు డాక్టరులాగా కనిపిస్తున్నానా?" కోపంగా లేచి నిలుచుంది, డాక్టరు

"సారీ విమలా!" అని తల వంచుకుంది

"నీ కడుపులో నొప్పికి మందు తెలుసా?"

"అది నీ దగ్గరే ఉంది భువనా! అసలు నీకు ఈ నొప్పి, మంట ఎందుకు వస్తున్నాయో తెలుసా? టెన్షన్, భయం, వర్రీ, దిగులు – ఇలాంటివన్నీ ఎక్కువవటం, నీ శరీరం తట్టుకో లేకుండా ఉంది భువనేశ్వరి అన్న పేరు నీ కెందుకు పెట్టారో గానీ, భవనం మొత్తాన్ని నువే మోస్తున్నదానిలా ప్రవర్తిస్తుంటావు"

హఠాత్తుగా నీకేమయింది? నీకు కొత్తగా వచ్చిన సమస్య ఏమిటి నాకు చెప్పు ఎందుకిట్లా అయింది?

వద్దు వద్దన్నా, ప్రమోషన్ ఇచ్చి, ఆ న్యూస్ ఎడిటర్ కుర్చీ ఎక్కించారు అప్పటినుంచే మొదలయింది కడుపు నొప్పి

ఏం? ఆ పని నువ్వీ రోజు కొత్తగా చేస్తున్నది కాదే మునుపటి న్యూస్ ఎడిటర్‌కి, అనారోగ్య దశలో అసిస్టెంటుగా చాలాసార్లు చేశావు కదా?"

"అలా చేయటం ఇదీ ఒకటిలా అవుతుంది అసలీ పోస్టు మా 'చీఫ్ సబ్' రాఘవకు వస్తుందనుకున్నారు అందరూ అనుకోకుండా నాకు వచ్చింది నామీద ఆయనకు కోపం, కసి ఉండవూ? దాంతో నే చేసిన పనిలో ఏం లోపాలు దొర్లుతాయో, అందుకు ఏం విమర్శలు వినాల్సొస్తుందో అని నా జాగ్రత్తలో నేనుంటాను

అయినా ఆయనా, నువ్వు ఒకేసారే చేరారు కదా?

భూస్వామి

పగలు రాత్రి
ఎండా వానని లేక
చేతులు –
పడిన కష్టమంతా
సంపాదించినదంతా
జానెడు కడుపు
మొక్కును
తీర్చను సరిపోతుంది

—ఈతకోట సుబ్బారావు

ఆయన నీకన్నా ముందు చీఫ్ సబ్ అవలేదా? నువ్వు కసి పెట్టుకున్నావా? అవతలి వ్యక్తి అంతే అని ఎందుకనుకోవు?

భువనేశ్వరి దగ్గర జవాబు లేదు

సారీ భువనా? నిన్ను బాధిస్తుంటే నన్ను క్షమించు డాక్టర్‌గా అయినా స్నేహితురాలిగా అయినా నీకు సహాయం చెయాలనే నా ప్రయత్నం అంతా

"నాకు తెలుసు విమలా" కళ్ళు నీటితో నిండుతుండగా, స్నేహితురాలి చేతిని తన చేతుల్లోకి తీసుకుంది భువనేశ్వరి

"చూడు భువనా! నీ ఆరోగ్యం ముందర, ఉద్యోగం, అక్కడి బాధ్యతలు, సంసారం, భర్త, పిల్లలు ఏవీ ముఖ్యం కావు మొదట ఆరోగ్యం చక్కదిద్దుకుంటే, తర్వాత ఎన్ని బాధ్యతలు అయినా భుజానేసుకోవచ్చును టెన్షన్ తగ్గించుకుని, రిలాక్స్ అయిపో నీ కడుపు నొప్పి దానంతట అదే బాగవుతుంది

పూర్తిగా ఏ మందూ ఇవ్వకుండా నీకు నువే బాగుచేసుకొమ్మనటం న్యాయం కాదు అందుకని ఇదుకో ఈ సీసా తీసుకో ఇందులో ఇరవయి మాత్రలున్నాయి అయిపోయినప్పుడు నా దగ్గరికి రా ఇంకొకటిస్తాను అయితే ఇవి నొప్పి పోగొట్టే మాత్రలు కావు సుమా! నీకు టెన్షన్, శ్రమ, దిగులు ఎక్కువయినప్పుడు, ఈ మాత్ర వేసుకుంటే, నీ శరీరం పూర్తిగా రిలాక్స్ అయిపోతుంది అదే నొప్పిని పోగొడుతుంది"


భువనేశ్వరి సీసా తీసుకుని ఆఫీసుకు బయలుదేరింది

దారి వెంట స్నేహితురాలి మాటల్నే మననం చేసుకుంది ఒక గంటసేపు పని చేసింది కడుపులో కొద్దిగా పట్టినట్లు అనిపిస్తే, ఒక మాత్ర వేసుకుని కాస్సేపు ఊరికే కూర్చుంది మళ్ళీ ఆలోచించింది టేబిల్ మీదున్న మాత్రల సీసా, తన పట్టుదలనూ, మనో నిబ్బరాన్నీ, చాలెంజ్ చేస్తున్నట్లు అనిపించింది తలుపు అవతలున్న రాజును పిలిచి, ఈ సీసా కిటికీ లోంచి బయట పారెయి అని చెప్పి ఇచ్చేసింది

ఫోన్ దగ్గరికి లాక్కుని, డాక్టరు విమల నంబరు డయల్ చేసింది

హలో డాక్టరు విమలేనా నేను విమలా భువనేశ్వరిని సారీ! నువిచ్చిన మాత్రల సీసా ఇప్పుడే కిటికీలోంచి బయట పారేయించాను

నాకు తెలుసు నీకు వాటి అవసరం లేదని అసలు మందు నీ దగ్గరే ఉందని చెప్పలేదూ? సరేగానీ ఈ పని ఇంత ఆలస్యంగా చేశావేం? నేను ఎప్పటినుంచి నీ ఫోన్ కోసం చూస్తున్నా విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్ ప్రమోషన్ వచ్చినందుకు నాకొక పార్టీ ఇచ్చేయి నీ కడుపు నొప్పి పూర్తిగా నయం అయిపోతుంది గలగల నవ్వుతూ ఫోన్ పెట్టేసింది డాక్టరు విమల □



ప్రేమించవే మనసా......

అద్దేపల్లి సుచిత్రాదేవి

జరిగిన కథ-7 : భువనేశ్వరి, శివశంకరగార్ల కూతురు శిల్ప ప్రేమించిన శ్యామ్ దూరమవడంతో ఆమె బ్రతుకే చీకటయి పోయింది. ఆమెను ఆ దిగులు నుంచి మరిపించే టందుకు సస్య శిల్పను తమింటికి తీసుకెళ్ళింది. విజ్జూ, సస్య, శిల్ప,సంజయ్, రజియా కలిసి యాదగిరి గుట్టకు వెళ్ళివచ్చారు. మరునాడు ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్ళిన శిల్ప మధ్యాహ్నం అయినా ఇంటికి రాలేదు. శిల్ప గండిపేటకు వెళ్ళి ఉంటుందని ఊహించి వెళ్ళిన విజ్జూ, సస్యలకు రౌడీలు వెంబడిస్తుంటే పరుగెత్తుకొస్తున్న శిల్ప కనబడింది. నిస్త్రాణగా పడిపోయిన శిల్పను ఇంటికి తీసుకు వచ్చారు విజ్జూ, సస్య. పెళ్ళిచేస్తే శిల్ప మనసు కుదుట పడుతుందని సస్య తండ్రితో అంటారు శివశంకరం గారు. ప్రకాష్ మనసులో సస్య తననసలు ప్రేమిస్తుందా? అనే ప్రశ్న ఉదయించింది. ప్రకాష్‌లో మార్పు సస్య పసిగట్టింది. శివశంకరం గారు శిల్పకు ఒక అబ్బాయిని ఎన్నిక చేశారు. అతని పేరు శ్రీనాథ్.

(గత సంచిక తరువాయి)

సింహం గుహలోంచి బయటకు వచ్చి రీవిగా నిలుచుని వీళ్ళనో మారుచూసి తీరిగ్గా అటూ యిటూ పచార్లు చేస్తుంటే "కెమెరా వుంటే ఎంత బాగుండేది!" అన్నాడు విజ్జు

"ఏమైనా కోతి బుద్ధులు కోతివి సింహం దర్జా సింహంది మనుషుల్ని చూస్తే కోతులెలా గెంతుతాయి పిచ్చి చేష్టలన్నీ చేస్తాయి వెకిలిగా సింహం చూడండి తన దగ్గర కెంత మంది వచ్చినా చూస్తున్నా ఎవర్నీ పట్టించుకోవటం లేదు కన్నెత్తి సరిగా చూడటమే లేదు ఎంత నిర్లిప్తత!" భాను అన్నాడు

"నిర్లిప్తత కాదు గంభీరత! సవరించింది సస్య

'నాకు కొన్ని తెలుగు మాటలు సరిగా రావు సమయానికి అన్నాడు భాను

"అదే తెలుగు వాళ్ళ గొప్పతనం లెండి!" గడుసుగా అన్నది సస్య రవీమని

"అమ్మ! ఎలా దెబ్బ కొట్టారండీ' నవ్వేసాడు బాను

"పులి గుహ లోపలే ఉండి పోయినట్లుంది! పైకి అంటూ పక్కకి తిరిగి చూసిన శిల్ప తన పక్కన శ్రీనాథ్ తప్ప మరెవ్వరూ కనిపించక పోవటం చూసి కంగారుగా వెనక్కి, పక్కలకీ చూస్తూ అరె, వీళ్ళంతా ఏరి?' అడిగింది

విశాలమైన కనులు అటూ యిటూ బిత్తరగా కదులుతుండగా ఆ ఒత్తయిన కనురెప్పల కదలిక ఎంతో బాగుందని పించింది శ్రీనాథ్‌కి

ఎందుకంత కంగారు? తప్పి పోయిన చిన్న పాపలా, నేనున్నాగా మీపక్కన? అన్నాడు నవ్వుతూ

"పదండి వాళ్ళను కలుసుకుందాం! ఎంతో సీరియస్‌గా మరి మాటలకు అవకాశం లేనట్లు చకచకా వెనుదిరిగి అడుగులు వేస్తుంటే ఆమె వెనుకే కాస్త నిరాశగా, తప్పని సరియై తనూ అడుగులు వేసాడు శ్రీనాథ్

"ష్, ఈ అమ్మాయికి తెలియదూ? ఇలా మొదట కల్సుకున్నప్పుడు జీవిత భాగస్వామి అని తెలిస్తే కన్నుల్లో మెరుపులు, చెంపల్లో సిగ్గులు, కలవరమూ, సంతోషమూ కలగలపై ముఖంలో ప్రతిబింబిస్తాయనీ ఏదేదో వ్రాస్తారే పుస్తకాల్లో కానీ యీ అమ్మాయిలో అలాంటి వేం కనిపించటం లేదు సరికదా, మనిషిని నిరాసక్తమైన చూపులతో ఆమడ దూరంలోనే నిలబెట్టేస్తుంది తనంటే యిష్టం కలుగలేదా?

శ్రీనాథ్ మనసులో ఆలోచనలు

ఆమెతో మరికాసేపు ఎలాగైనా ఏకాంతంగా వుండాలనిపిస్తుంది శ్రీనాథ్‌కు

"మీరు బొమ్మలు బాగా వేస్తారుట కదూ? అడిగాడు ఆమెతో నడుస్తూనే

శిల్ప విస్మయంగా చూసిందతని వైపు విజ్జూ తనను పరిచయం చేస్తూ శిల్ప అని పేరు తప్ప మరేమీ చెప్పినట్లు లేదు అని గుర్తు వచ్చింది

"నేను బొమ్మలేస్తానని ఎవరు చెప్పారు మీకు? ప్రశ్నించింది

ఎవరేమిటి? మీ డాడీ చెప్పారు మీ వివరాలన్నీ

డాడీ నా గురించి మీతో చెప్పారా?! కొత్త విషయంలా ఆమె అడుగుతుంటే యీ సారి అతనికి ఆశ్చర్యం వేసింది

అదేం మరీ అలా అడుగుతున్నారు నా గురించీ మీకూ చెప్పి వుంటారు కదా? అన్నాడు

శిల్ప అడుగు ముందుకి వేయటం మర్చిపోయి బొమ్మలాగ నిల్చుండి పోయింది

"నా గురించి అతనికి అతని వివరాలు నాకూ చెప్పటం ఎందుకు? ఎందుకేమిటి?అంటే అతనికీ తనకీ మరిప్పుడీ ప్రోగ్రామ్ కూడా ముందే డాడీ అరేంజి చేసారా? ఇది పెళ్ళి చూపులలాంటి తతంగమా? అందుకనే వీళ్ళంతా కావాలనే తమ నిలా ఏకాంతంగా వదిలారా? అయితే విజ్జూ, సస్య రావటం, విజ్జు తమనిలా చల్లగాలికి బయటకు తీసుకురావటం అంతా కల్పించినవే? కానీ మరి విజ్జూ, సస్య కూడా అన్నీ తెలిసీ తనకేమీ చెప్పకుండా, అందరూ కలిసి తననిలా మోసం చేస్తారా? తాను తానేమైనా మనసు లేని బొమ్మనుకున్నారా?

శిల్పకు వెర్రిగా నవ్వాలనిపించిందో క్షణం

ఉన్నట్లుండి శిల్ప అలా నిలిచిపోయి, తనలో తాను ఆలోచించు కుంటున్నట్లు అప్పుడామె ముఖ భావాలు ఆమెనే గమనిస్తున్న శ్రీనాథ్‌కి ఆ క్షణంలోనే ఆమె తూలి కింద పడిపోతుందనిపించింది

'ఏమయింది? ఎందుకలా వున్నారు? ఆదుర్దాగా అడిగాడు

బలవంతాన తనను తాను నిగ్రహించుకుంటూ చిన్నగా అన్నది శిల్ప

"నాకు నాకు కళ్ళు తిరుగుతున్నట్లున్నాయి ఇంటికి వెళ్ళిపోతాను

అతను కంగారుగా నడవగలరా కారుదాకా? అడిగాడు

ఇంతలో యిటు వేపే వస్తూ సస్య, బాను, విజ్జు కనిపించారు

'విజయ్!" పెద్ద గొంతుతో పిలిచాడు చేయి వూపుతూ

"ఏమయింది? పరుగులాంటి నడకతో వచ్చి చేరాడు విజ్జూ

"ఈమెకు కళ్ళు తిరుగు తున్నట్లుందట!" అంటున్న శ్రీనాథ్ వైపు ముందు అర్థం కానట్టు చూసి అయినా ప్రశ్నలడుగుతూ టైమ్ వేస్ట్ చేయటం యిష్టం లేక రివ్వున వెనక్కు పరుగెత్తాడు

అతను కారు అక్కడికి తెచ్చేటప్పటికి బాట దగ్గరకు నడిచారు శిల్ప, శ్రీనాథ్, భానుతేజ

సస్య ఆందోళనతో శిల్ప పక్కనే ఉంది

"ఇంతకు మునుపు బాగానే వుందికదా ఇంతలోనే ఏమయింది?

మనవాడేమన్నా చొరవగా ప్రవర్తించి వుంటాడా అంటే వీడలాంటి రకం కాదే అమ్మాయిలతో గౌరవంగా ఉండాలంటాడు ఏదో ఫియాన్సీ కదాని యిలా ఒంటరిగా తిరగాలనైనా సరదాపడ్డాడు కానీ లేక పోతే కనీసం అమ్మాయిల ముందు కళ్ళెత్తి సరిగా మాట్లాడడమే చేతకాదు!" అనుకుంటున్నాడు భాను

విజ్జూ కారు డోరు తీయగా శిల్ప అటు నడిచింది ఎవరివైపూ చూడలేదు పెదవి విప్పలేదు.

సస్య మాత్రం వెళుతున్నామని చెప్పేసి వచ్చి శిల్ప పక్కనే కూచుంది

విజ్జూ ఒక చేత్తో స్టీరింగ్ పట్టుకునే రెండో చేయెత్తి వాళ్ళ వేపు వూపి కారు స్టార్టు చేసాడు

"ఏమిట్రా శ్రీనూ, యిలా చేసుకున్నావు అందమైన సాయంత్రాన్ని?"

తమ కారు వైపు నడుస్తూ అడిగాడు భానుతేజ స్నేహితుడిని

శ్రీనాథ్ ఏం మాట్లాడలేదు

"కాఫీ తాగుదామా?" అడిగాడు భాను కొద్దిసేపు అదీయిదీ మాట్లాడి అయినా విషయం రాబట్టాలని

"నువ్వు తాగు, నాకు తాగాలని లేదు!"

"ప్చ్" అనే నిట్టూర్చుతూ "వద్దులే, పద" అన్నాడు

కారు డ్రైవ్ చేస్తూ మళ్ళీ అడిగాడు భాను " ఏమయిందంటే చెప్పవేం? ఉన్నట్టుండి బాగులేక పోవడమేమిటి?"

సీటు పైకి తలవాల్చి జారగిలబడుతూ చిన్నగా అన్నాడు శ్రీనాథ్

"నువ్వు అప్పుడప్పుడూ ఓ వాక్యం వాడు తుంటావు చూడు" "అప్పుడు నా మీద నాకే జాలి వేసిందని" ఇదీ అంతే నా మీద నాకే జాలిగా వుంది

అంతకన్నా చెప్పేందుకు మరేం లేదు!"

భానుతేజ మరి పొడిగించ లేదు సంభాషణను కానీ "ఈ సెన్సిటివ్ మైండెడ్ వాళ్ళంతా యింతే ఏదీ సరిగ్గా ఎవరితో నూ చెప్పరు అన్నీ తమ లో పలే దాచుకుని బాధపడతారు అసలు వాళ్ళు ఆలో చించే విషయాలు యివతలి వాళ్ళకి చెప్తే నవ్వినా వింతలేదు ఏమీ లేక పోయినా ప్రపంచం తల క్రిందులయినట్టు ఫీలవుతుంటారు" అనుకున్నాడు

★ ★ ★ ★ ★

శిల్ప కారులో ఏమీ మాట్లాడలేదు సస్య పలకరించినా తనకి అసలు వినిపించనట్లే కనులు మూసుకుని సీటుకి తల ఆనించి మౌనంగా ఉండి పోయింది

సస్య శిల్ప ముఖం చూసి యిక మాట్లాడించే ప్రయత్నం చేయలేదు కారు ఆగగానే డోరు తీసుకుని దిగి నేరుగా యింటి లో నికి నడిచి మెట్లు ఎక్కసాగింది శిల్ప

హాల్లోనే సోఫాలో కూచునివున్న భువనేశ్వరి, శివశంకరం గారు అలా ఎవరివంకా చూడకుండా వెళ్ళిపోతున్న కూతురి వంకే అర్థం కానట్టు చూస్తున్నారు

సస్య, విజ్జూ కూడా శిల్పని అనుసరించారు వారిరువురి మనసుల్లోనూ ఎన్నో సందేహాలు , మరెన్నో భయాలు!

తన గది ముందుకు వచ్చి ఆగి వెనుకే వస్తున్న స్నేహితుల వైపు నిశ్చలంగా చూసింది శిల్ప ఓ క్షణం ఆ చూపుకి కలవర పడ్డారిద్దరూ

"నేనేమీ బొమ్మనుకాను పసిపాపనూ కాను నాకేం కావాలో తెలుసుకోలేనంత అమాయకురాలిని కాను మమ్మీ డాడీ నాగురించేదో అనుకున్నా మీరు మీరిద్దరిక్కూడా నేనేమిటో తెలియదూ?"

కనుల నిండా నీరుతో అడుగుతున్న శిల్ప ముందు యిద్దరూ దోషుల్లా తలలు వంచుకున్నారు

"మీరంతా నామంచి గురించే యిదంతా చేస్తున్నా మంటారు కానీ నన్ను మీరంతా ఆశించే జీవితంలో చూడాలని పరోక్షంగా నన్ను యిదంతా హత్య చేయటమేనని గ్రహించ లేక పోతున్నారు!"

కన్నీరు చెంపలపై జారుతుంటే తలుపు నెట్టుకుని లో పలికెళ్ళి పోతున్న శిల్పని ఆపి యిద్దరూ ఒక్కసారే ఏదో చెప్పబోయారు శిల్ప చేతులడ్డు పెట్టి వారించింది

"నో, అయ్‌డోంట్ యువర్ ఎక్స్‌ప్లనేషన్స్ ప్లీజ్ లీవ్‌మి ఎలోన్?"

ఆమె వెనుకే తలుపు మూసుకు పోయింది

మూసుకు పోయిన తలుపు దగ్గరే అచేతనంగా కొన్ని నిముషాలు నిలిచి పొయ్యారు సస్య, విజ్జూ

పార్కులో ఏం జరిగి వుంటుందో వాళ్ళకర్థమయింది

మెల్లగా చైతన్యం వచ్చినట్టు అక్కడ్నుంచి కదిలి వచ్చేసారు.

తమ ముందు నుంచే ఏమీ మాట్లాడక అలా మౌనంగా వెళ్ళిపోతున్న వాళ్ళిద్దరినీ ఆపారు శివశంకరం గారు

"ఏమయింది?" అడిగారు

మీరు మీరు శామ్ విషయం, శిల్ప మనస్థితి శ్రీనాథ్‌కి చెప్పారా?"

లేదు'

మెల్లని స్వరంతో అలా చెపుతున్న శివశంకరంగారిని చూస్తుంటే వస్తున్న కోపాన్ని అతికష్టంమీద ఆపుకున్నాడు విజ్జూ

ఇప్పుడే అవసరం లేదనుకున్నారా? అసలే అక్కర్లేదనుకున్నారా?' వ్యంగ్యంగా అడిగాడు

ఎప్పుడూ ఆయనతో అలా మాట్లాడని విజ్జూవంక ఆశ్చర్యంగా చూసింది భువనేశ్వరి

'విజ్జూ, ఏమయింది? అసలు సంగతి చెప్పు!'

శిల్ప, శామ్ సంగతి శ్రీనాథ్‌కి చెప్పలేదు జరుగుతున్నదేమిటో శిల్పతో చెప్పలేదు కానీ దీనివలన జరిగేదేమిటో మాత్రం ఎందుకు లెండి ఆంటీ ఒకటి మాత్రం చెప్పగలను మీరు కన్నవారు మీ కనుల ముందు పెరిగినవారు కాబట్టి మీరు పిల్లల గురించి అతి తేలిగ్గాఅంచనా వేస్తుంటారు కానీ ఒక్కోసారి వాళ్ళు మీకన్నా కూడా ముందుకి వెళ్ళి ఆలోచించగలరని మీరూహించలేరు శ్రీనాథ్‌కి శామ్ సంగతి చూచాయగానైనా చెప్పి ఆపైన శిల్పని ఒప్పించేందుకు ప్రయత్నం చేస్తే బాగుంటుంది. మీరా వైపునుంచి అంతా



ప్రేమించవే మనసా

సవ్యంగా వుంది అంటేనే మేము దీనికి ఒప్పుకున్నాం కానీ యిందువలన యిప్పుడు శిల్ప ముందు దోషుల్లా నిలబడాల్సి వచ్చింది ఇది మా స్నేహానికీ పరీక్ష అవుతుందని కొన్నిగంటల ముందు ఊహించలేక పొయ్యాము!" ఆవేశంగా వున్న అతని కంఠం బొంగురుగా, ప్రాధేయ పూర్వకంగా మారిపోయింది

శివశంకరం వైపు చూస్తూ అన్నాడు

అంకుల్, మీరేం చెపుతారో ఎలా నచ్చ చెప్తుతారో శిల్ప నాతో, సస్యతో మళ్లీ ఎప్పటిలా హృదయ పూర్వకంగా మసిలేలా చూడండి! మేము మాట్లాడేందుకు అవకాశమే యివ్వలేదు శిల్ప! అనేసి చకచకా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోతుంటే సస్య కూడా మవునంగా అతన్ననుసరించింది

మరో రెండు నిముషాలకు విజ్ఞా స్కూటర్ అక్కడ్నుంచి కనుమరుగైంది సస్యకు వెనక్కి వెళ్లి శిల్ప గది తలుపులు ఎంత ప్రయత్నం మీద అయినా తెరిపించి శిల్పని హృదయం దగ్గరకు తీసుకుని తమని యిలా వేరుచేసి నిష్ఠూరంగా మాట్లాడవద్దనీ, అంతకన్నా అరిచినా, దెబ్బలాడినా ఆనందమేనని చెపాలని వుంది

కానీ అవేమీ చేయలేనట్లు ఏదో అసక్తత, మరేదో నిరాశ మనసును కమ్మివేయగా అలాగే వెళ్లి స్కూటర్‌పై విజ్ఞా వెనుక కూచుని ఉంది బొమ్మలాగ

* * * * *

విజ్ఞా, సస్య వెళ్లిన వంకే దీర్ఘంగా చూసి తర్వాత మేడ మెట్లెక్కుతున్న భర్త వంక ఆందోళనగా చూసింది భువనేశ్వరి

ఇప్పుడే శిల్ప నేమీ కదిలించకండి కొద్దిసేపు అలా ఒంటరిగా ఉండనివ్వటమే మంచిదేమో!" అన్నది యింత క్రితం కూతురి ముఖంలోని జావాలను తలచుకుంటూ

ఇప్పుడే మాట్లాడాలి లేకపోతే యీ ఆలోచనలతో తనలో తను నిర్ణయాలు తీసుకుంటే వాటిని మార్చటం మళ్ళీ కష్టం" ఆయన ఆ మాటలు స్థిరంగా చెప్పేసి పైకి వెళ్ళి శిల్ప గది తలుపు తట్టారు అది తెరుచుకోలేదు

అంత సులభంగా ఆ తలుపు తెరుచుకోదని ఊహించినవే కాబట్టి మళ్ళీ ప్రయత్నించారు

వాత్సల్య పూరితమైన స్వరంతో పిలిచారు "అమ్మా, శిల్పా!

"శిల్పా"

సమాధానం శూన్యమే

"శిల్పా తలుపు తీస్తావా? లేక నన్ను ' మాట పూర్తికాక మునుపే మెల్లగా తలుపు తెరుచుకుంది

ఎంతో అలిసిపోయినట్లు ఓడిపోయినట్లున్న కూతురి ముఖం చూస్తుంటే జాలి, ప్రేమ పొంగుకొచ్చాయి ఆయనలో

"శిల్పా!" అంటూ అడుగు ముందుకు వేసి చేతులు చాపారు "డాడీ!" అన్నదే కానీ ఆయన ఎదపై వాలక చేతుల్లో ముఖం దాచుకుని వెనక్కి వెళ్లి మంచంపై వాలిపోయింది

ఆ దృశ్యం చూస్తుంటే ఎప్పటికప్పుడు ఎంతో ధైర్యంగా సమస్యలకు పరిష్కారాలు ఆలోచించగలిగే ఆయన మనసు విలవిలలాడుతుండగా అచేతనంగా చూసారో క్షణం కానీ అంతలోనే తనను తాను నిలవరించుకుని శిల్ప దగ్గరగా వెళ్లి కూర్చుంటూ ప్రేమగా ఆమె తలపై చేయి వేసారు

"అయామ్ సారీ మై చైల్డ్!" అస్పష్టంగా గొణిగా యాయన పెదవులు చివుక్కున తలెత్తి చూసింది శిల్ప

కొలను నీరు చిందిన కలువల్లా వున్నాయి కన్నీటితో తడిసిన కనులు శివశంకరంగారి కన్నుల్లోనూ తడి!

తండ్రినలా చూసిన శిల్ప ప్రయత్నం మీద తన కన్నుల్లో వూరుతున్న కన్నీటిని ఆపుతూ కనులు తుడుచుకుంది

అప్పటికి భువనేశ్వరి కూడా ఆ గదిలోకి వచ్చింది

"శిల్ప, మమ్మల్ని అర్థం చేసుకోలేవా తల్లీ!" దీనంగా అడిగారు

"ఇదంతా నీకోసం కాదు పోనీ మా కోసమైనా నువ్వీ పెళ్ళికి ఒప్పుకోలేవా అమ్మా?"

తల్లినీ తండ్రిని మార్చి మార్చి చూసి మౌనంగా తలవంచుకుంది శిల్ప

"శిల్పా, మాకున్న సర్వస్వమూ నీవే కదమ్మా నువ్వు అందరి ఆడపిల్లల్లా పెళ్ళి చేసుకోవాలనీ, కళకళలాడుతూ కాపురం చేసుకోవాలని, అనురాగ మూర్తి అయిన భర్త నీడలో, పిల్లా పాపలతో సంతోషంగా ఉన్నప్పుడు చూసి ఆనందించాలనీ అందరి తలిదండ్రుల్లా మేము ఆశించటము తప్పా? అదేమైన అసహజమైన కోరికా? మేమేం చేసినా నీ మంచికేగా, నువ్వు సుఖసంతోషాలతో ఉండాలనేగా! అంతే కానీ నువ్విలా నీ చుట్టూ ఉన్న ప్రపంచానికి దూరమైనట్లు యిలా మోడులా గడుపుతుంటే చూస్తూ జీవించటము మాకు నరకం కాదా?నాతరం నీతోనే ఆగిపోతుంటే చూస్తూ వూరుకోవటమేనా? నీకు పెళ్ళయితే నీకు పుట్టే పిల్లలతో వారి ఆటపాటలతో యీ యిల్లు ఓ కొత్త చైతన్యం నింపుకోవాలనీ, ఆ పసి వారితో నేనూ మీ అమ్మా కలిసి వృద్ధాప్యంలో విశ్రాంతి తీసుకోవాలని మేమిద్దరమూ ఎన్నెన్ని కలలుకన్నామో నీకు తెలియదు శిల్పా నువ్వు శామ్‌ని ప్రేమించాననీ, పెళ్ళి చేసుకుంటానని అడిగినప్పుడు మేము కాదన్నామా తల్లీ? నీ సంతోషమే మాక్కావలసింది అనుకున్నాం సరేనన్నాం ఏదో విధి వక్రించి అతనికి కాలం తీరిపోయింది. ఆ కారణంగా యిక నువ్విలా ఒంటరిగా ఉండిపోతానంటే మేము చూస్తూ వూరుకోవటమేనా? అలా ఉండేకన్నా మేమిద్దరం చెరింత విషం పుచ్చుకోవటం నయంకాదా?"

"డాడీ!" వణికేగొంతుతో వారించింది శిల్ప

"శిల్పా, నువ్వు బాగా ఆలోచించమ్మా. యిందులో మా తప్పెంత ఉందో? నిన్నీరోజు యిలా పంపటం, సాయంత్రం శ్రీనాధ్ నువ్వు కులుసుకునేలా చేయటం నేను కావాలనే నీతో చెప్పలేదు నువ్వు మొదటే కాదనేస్తావేమోనన్న భయం నన్ను చెప్పనివ్వలేదు విజ్జూ, సస్యలతో కూడా మాట్లాడలేదటగా నువ్వు. తమ స్నేహితురాలిని జంటగా చూడాలనుకోవటం వాళ్ళ తప్పంటావా? శిల్పా చనిపోయిన అతను మాత్రమే జీవన సర్వస్వం అనుకోక నీ ఆనందంకోసం అలమటించే మా అందరికోసం కూడా కాస్త ఆలోచించ గలిగితే నీ నిర్ణయం మార్చుకుంటావు

ఇక నీ యిష్టమమ్మా పెళ్ళికే అంగీకరిస్తావో లేక మీ కర్మ మీరెలా అయినా చావండి! నేను మనసును మార్చుకోనంటావో నీ యిష్టం!" అనేసి భార్యవైపు తిరిగి-

"భువనా, నువ్వొచ్చేయి తనను బాగా ఆలోచించుకోనివ్వు?" అనేసి ఆయన మెల్లగా భార్యతో సహా ఆ గదిలోనుంచి వచ్చేసారు

★ ★ ★ ★ ★

ఎత్తయిన పర్వతం మీద నిలిపి "నువ్వెటు దూకేందుకు నిశ్చయించుకున్నావు?" అని అడుగుతున్నట్లుంది శిల్పకు అయితే ఎటు దూకినా 'అగాధమే కనిపిస్తుంది కనులకు

"శామ్! శామ్!" మనసులోని కేక శరీరంలోని అణువణువూ ప్రతి ధ్వనిస్తుంటే సుడిగాలిలో చిరుతీగెలా వణికింది దుఃఖంతో శిల్ప

భగవాన్, నీ కెందుకింత నిర్దయ మనసులపై? ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అశాంతి ఆలోచించే మెదడుతోపాటే జతచేస్తావా తండ్రీ? ఎందుకింత కక్ష? ఎందుకు శామ్‌ని నానుంచి దూరంగా తీసుకుపోయావు ఆరోజు ఆ స్కూటర్పై నేనూ ఎందుకు లేకపోయాను? అతన్ని కబళించిన మృత్యువు ఏదో విధాన నన్నూ ఎందుకు దరిచేర్చుకోదూ? ఎందుకు నాకీ చిత్రవధ? ఇటు మనసుకు సర్ది చెప్పుకోలేను అటు తలిదండ్రులకు ఆనందాన్నివ్వలేను నేనిప్పుడేం చేయాలి? ఏం చేయాలి?

డాడీ ఎప్పుడైనా అంత దీనంగా, అలా దయనీయంగా ఎవరినైనా, ఏదైనా అర్థించి వుంటారా? నన్ను కన్నందుకు వాళ్ళకు నేనిచ్చిందేమిటి? ఎప్పుడూ ఏ క్షణాన తానడిగిన దానికి వాళ్ళు కాదనలేదు తను ఆడింది ఆట పాడింది పాటగానే జరిపించారు కులమేకాదు, మతమే వేరయినా తను శామ్‌ని ప్రేమించిందంటే పెళ్ళికి అడ్డు చెప్పలేదు! ఎంత ప్రేమ! అలాంటి ప్రేమ మూర్తులయిన తలిదండ్రులకు తాను పుట్టెడు శోకాన్ని కానుకగా యివ్వటం న్యాయమా?

వీల్లేదు! నేనేమైనా సరే, అమ్మా నాన్న అయినా సంతోషంగా ఉండనీ నా కారణంగా వారు దేనికీ బాధపడకూడదు నిజానికి నా మనసేనాడో శామ్‌తోటే చనిపోయింది అతనికిచ్చిన మనసు అతను పోవటంతో అతనితోనే సహగమనం చేసింది ఈ శరీరము యిప్పుడో యంత్రము ఈ యంత్రాన్ని ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళు తిప్పనీ నాకేమిటి? నా కదలికలు ఎవరికే మాత్రం సంతృప్తి నిచ్చినా యివ్వనీ! అంతా వాళ్ళ యిష్ట ప్రకారమే జరగనీ!" అలా నిశ్చయానికి వచ్చిన తర్వాత యిక ఏ విధంగానూ ఆలోచించ దలుచుకోలేదు శిల్ప.

★ ★ ★ ★ ★

శిల్ప పెళ్ళికి అంగీకరించిందనగానే ముందు సత్యనారాయణగారు శివశంకరంగారిని అభినందించారు

"మరీ పెళ్ళి ప్రయత్నం తలపెట్టి మాతో చెప్పినప్పుడు ఆ అమ్మాయిని ఎలా ఒప్పిస్తారో, అసలీ విషయం యిప్పుడే ప్రస్తావించటం సమంజసమా? అని నేను ఎంతో సందేహించాను కానీ మీరు అనుకున్నది సాధించారు." అన్నారు

సస్య, విజ్జూ మొదట నమ్మలేకపోయారు

"శిల్ప యింత త్వరగా సమ్మతి తెలియచేసిందా?" అని ఆశ్చర్యపోయారు

"అంకుల్ నిజంగా తెలివైనవారు!" అన్నాడు విజ్జూ మరునాటి సాయంత్రం శిల్ప వారిద్దరినీ యింటికి పిలిచింది రాగానే తనే స్వయంగా ఎదురు వెళ్ళి తన గదిలోకి పిలుచుకు వెళ్ళింది

"సస్యా, విజ్జూ, నిన్నటి నా ప్రవర్తన మాకిద్దరికీ చాలా బాధ కలిగించి ఉంటుంది దానికి పనిష్మెంటుగా మీరేం చెయ్యమన్నా చేస్తాను ఆ బాధలో మిమ్మేల్నేమన్నానో కూడా గుర్తులేదు నన్ను మన్నించండి!" అంటూ నవ్వింది చిన్నగా

పలుచని ఎర్రని పెదవులు మధ్య ముత్యాల వంటి పలు వరస తళుక్కుమంటుండగా విరిసే నగవు ఎంతో మనోహరంగా వుండాలి! కానీ శిల్ప నవ్వులో ఆ మెరుపులేవీ లేవు ఆ నవ్వేదో తప్పనిసరిగా పెదవులకు అతికించినట్లుంది


అంతేకాదు నిన్నటి దాకా శిల్ప ముఖంలో విషాదచ్ఛాయలున్నా ఓ గంభీరతతో ఆ గంభీరతతోనే చెక్కు చెదరని ఏకాగ్రతేదో ద్యోతకమయ్యేది కానీ యీవేళ ఆమె ప్రతి కదలికలో అదో విధమైన అనిశ్చిత, కలవరమూ!


"శిల్ప బలవంతాన యీ వివాహానికి అంగీకరించింది!" ఈ బలవంతపు వివాహం వలన ఆమె, ఆమె భర్త సుఖపడగలరా? ఇది మరో సమస్యకు దారి తీయదుకదా?' అనుకున్నారు యిద్దరూ కానీ యిప్పుడు ఆ అనుమానాలు వెలిబుచ్చే సమయం కాదు

"పనిష్మెంటా? నిజానికి నువ్వే మమ్మల్ని క్షమించానంటే కానీ మాకు మనసు తేలిగ్గా వుండదు ఆంటీ పిలిచి చెప్పగానే అడ్వెంచర్‌లా వుత్సాహంగా బయలుదేరాము నీకు మేలు చేయటం అనగానే మరేం తర్కించలేదు కానీ అది నీకు అంత కష్టం కలిగిస్తుందని అనుకోలేకపొయ్యాము అయిందేదో అయింది నువ్వు ఆ కోపం వదిలేసి మాతో మామూలుగా వుండటమే మాకు కావలసింది" బాధగా అన్నాడు విజ్జూ

"నాకయితే రాత్రంతా నిద్ర పట్టలేదు మన మధ్య మన్నింపులు, క్షమాపణలు లాంటి మాటలు వస్తాయని నేనెప్పుడు ఊహించలేదు శిల్పా నువ్విక మాతో పలకవేమోననే ఆలోచనతో తిండి కూడా సహించలేదు!' అంటున్న సస్య చేతిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది శిల్ప ఆ తర్వాత కొద్దిసేపు మామూలు కబుర్లయిన తర్వాత యిద్దరూ తమ యిళ్ళకు వచ్చేసారు తేలికపడిన సహృదయాలతో

(ఇంకా ఉంది)


గురూ! నీళ్ళు తాగకుండా రెండ్రోజులుండగలను... అన్నం తినకుండా.. మూడ్రోజులు వుండగలను! కానీ - సినిమా చూడకుండా.. ఒక్కరోజు కూడా బ్రతకలేను గురూ!!
కొత్త సినిమాకి మొదటిరోజే వెళ్ళి.. డబ్బులు దండగ చేసుకోడం... ఎందుకూ? రేపు... మన పనిమనిషినో: మా ఆఫీస్ బాయ్‌నో అడిగి.. వాళ్ళు.. బాగుందంటే.. వెళ్దాం! సరేనా.....
సినిమాకి వెళ్దాం అన్నారుగా! అనవల్లుల గొట్టుం చేరే? పుచ్చుకున్నారేం?
సినిమాకే! మన కుర్చీల్లో కొట్టు కోవాలి!
ఈ సినిమా అసలు వచ్చిందా?
వచ్చింది! ఒకే ఒక రోజు ఆడి రికార్డు బ్రేక్ చేసింది!
రికార్డులు బద్దలు కొట్టిన
వంకాయ రాముడు....
GEETHA



"ఈ శరీర అల్లా తేరేనామ్

యం. ఉమామహేశ్వరరావు

జగదాంబ చౌరస్తాను ఉత్సవంగా ఉన్న యూనివర్సల్ కళ్యాణ్ షాపు ముందున్న సిమెంటు రోడ్డు రంగు రంగుల ముగ్గులతో నిండిపోయి ఉంది.

తెలుపు. నలుపు. ఎరుపు. పసుపు.... అనేక రంగులు. ఆకాశమంత ఆకల్ని నడుపులో దాచుకుని

లాగా ఆకాశం వంకా. నేలవంకా రొప్పుతూ వస్తే పోయే వాళ్ళవంకా చూస్తున్నాడు కుంటి యూసెఫ్. ఆ రొప్పును తనుకునే ఐ ప్రక్కగా ఉన్న జై ఆంధ్రా కళ్ళు కొట్టు సంతోషించింది. అప్పుడప్పుడో వెలిగేవ జై ఆంధ్రా ఉద్యమం పర్యాటికానా అటూ - యిటూ చూసి. మాతపలుకన అభిమానులను కలిసి.... ఆ

స్థలంలో కళ్ళీ బడ్డీ పెట్టుకున్నాడు సింహాచలం సింహాచలం కుంటి యాసీనుకు పెట్టిన ముద్దు పేరు గోలి సోడాగాడు రోజూ అక్కడుండే సమయంలో కొసేసం అరడజను సార్లయినా, ట్రిప్పుకు ఇరవై పైసలిచ్చి గోలీ సోడా త్రాగే యాసిన్ మీద సింహాచలానికి అభిమానం ఉంది అంతకుమించి వాడి కుంటితనం మీద "నా అంటూ ఎవరూ లేని వాడిమీద. జాలి ఉంది

ఆ రోజు ఆకాశం నిండుగా మూదిపింజల్లా మబ్బులు తేలి అందంగా, ఆహ్లాదంగా ఉంది సాయంత్రం అయిదు గంటలు. ఒంటిమీదన్న చొక్కా అనబడే ఓ చిరుగుల పాతను విప్పి, దాన్ని అక్కడికి కాస్త దగ్గర్లో నేలమీద పరచేడు యాసీన్

యాసీన్‌కు తల్లీదండ్రీ ఎవరూ లేరు చిన్నప్పుడే పోయారు వాళ్ళు గుర్తుకొచ్చినప్పుడల్లా, వాడి కళ్ళల్లో కసిన్ని కన్నీళ్ళు చిప్పిల్లుతుంటాయి వాళ్ళే బతికుండి వుంటే తనీ స్థితికి వచ్చేవాడిని కాదని అనుకుంటూ వాపోతుంటాడు

కుంటి కాలిని కొద్దిగా నేలకు వంచి, మరో కాలి మోకాలును నేలమీద బలంగా మోపి, క్రిందనున్న సుద్దముక్కల్లోంచి ఓ ముక్కను తీసేడు తీసిన ఆ సుద్ద ముక్క తెలుపుది ఆ ముక్కను కుడిచేతి వ్రేళ్ళ మధ్య యిరికించి నేల మీదకు బాగావంగి బొమ్మను గీయడం వాడి అలవాటు

అలా నేలమీద బొమ్మల్ని గీయడం వాడికి ఎవ్వరూ నేర్పలేదు. ఏ చిత్రకారుడి దగ్గరా శిష్యరికం చేయలేదు

ఈ దేశంలో అందునా హిందువుల్లో మనుషుల-కుండే బలహీనతలు వాడికి తెలుసు

ఆకలేస్తున్నది బాబూ' అని యింటింటికి తిరిగినా కనికరించి యిన్ని మెతుకులు విదిల్చనివాళ్ళు, అరవై ఆరు కోట్ల దేముళ్ళ పేర్లతో పూజలు చేస్తారు. ఆ దేవుళ్ళలో ఏ దేవుడి బొమ్మయినా కంటబడితే శిరస్సొంచి నమస్కారం చేస్తారు అందుకనే కాస్తంత పెట్టుబడినీ... మరి కాస్త శ్రమనీ ఖర్చుపెట్టి, ఆ దేవుళ్ళలో ఎవరో ఒకర్ని రోజూ ఆ నడి రోడ్డుమీద రంగు రంగుల్లో ఎక్కించేస్తుంటాడు.

కన్నెత్తి చూసిన మనిషెవరైనా కదిలిపోలేదు. కానో, పరకో విదల్చకా మానరు బీటు కాసే పోలీసు జవానుకూ, సోడా కొట్టువాళ్ళకూ, కిళ్ళీబడ్డీ సింహాచలంకూ, కార్లోనూ, స్కూటర్ల పైనా అటూ–ఇటూ కదిలే పెద్దవాళ్ళకీ వుండే ఈ సైకాలజీని పదిహేనేళ్ళ ప్రాయంలోనే తెలుసుకున్నాడు యాసీన్ అందుకే ఇది ఎంచుకున్నాడు.

కుంటి యాసీన్ ఆకలి భూమ్మీద పెరిగిపోతున్న పాపంలా క్షణం క్షణం పెరిగిపోతోంది.

పాప భారం మోయలేక ఖాయలాపడ్డ భూదేవిలా గిజ గిజలాడిపోయాడు.

ఆ తరువాత తేరుకున్నాడు. తేరుకున్నాక అలవాటుగా కిళ్ళీ కొట్టు సింహాచలాన్ని ప్రాధేయపడి ఓ సోడా త్రాగి, కడుపు మంటను అప్పటికి తాత్కాలికంగా జోకొట్టేశాడు

భుగ భుగ మండే వాడి ఆకలి మంట మీద ఆ నీళ్ళు పడి ఓ కాస్సేపు వాడినా మంటల్నుంచి రక్షించాయి

తిరిగొచ్చి రోడ్డుమీద ఒరగా తన మామూలు కార్యక్రమం మొదలుపెట్టేడు

ముందు ఏ బొమ్మ గీయాలా? అన్న సందేహం కలిగింది మొన్న రాముడు. నిన్న క్రిష్ణుడు మరివాళో??

రాముడి బొమ్మ వేసిన్నాడు మూడ్రూపాయల చిల్లరా. క్రిష్ణుడి బొమ్మ వేసిన్నాడు నాల్రూపాయల చిల్లరా దొరికేయి

బొమ్మను సమయానుకూలంగా ఎంచుకుని గీయడం ఈ మధ్యనే అలవాటయింది యాసీన్‌కు

నగరంలో నేటి చిత్రాల వరుసలో రోజూ ఆ జంక్షన్‌లో వాడు వేయబోయే బొమ్మనూ ఎవరేనా పేపరు వాళ్ళు వేసినా అందులో తప్పుండదనే అనుకోవచ్చు అందుక్కారణం' వాడు రోజూ నగరంలో పౌరాణికాలు సినిమాలు ఆడితే ఆ కోవకు చెందిన బొమ్మలూ, జానపదాలు ఆడితే ఆ రకపు బొమ్మలూ గీచి జనం టేస్ట్‌తో తనూ భాగం పంచుకుంటుంటాడు

ఆ రోజు నగరంలో ఎక్కడా పౌరాణికం సినిమా లేదు

జానపదమూ లేదు సాంఘికాలున్నాయి అందుచేతనే వాడో నిముషం పాటు బొమ్మ గురించి ఆలోచనలో పడ్డాడు ఆలోచిస్తున్న యాసీన్‌కు ఎదురుగా గోడమీద అంటించిన ఓ రెండు వాల్-పోస్టర్లు కనిపించాయి

అందులో ఒకటి హిందూమతము గురించీ, మరోటి ముస్లిమ్ ఉద్ధరణ గురించీ వ్రాయబడి వున్నాయి

రంగు రంగుల అక్షరాలతో అందంగా ఆకర్షణీయంగా కనిపించాయవి ఎప్పుడో రెండు మూడు నెలల క్రిందట పూర్ణా మార్కెట్ సెంటర్లోనూ మదీన్ కానాలోనూ జరిగిన బహిరంగ సమావేశాలు గుర్తొచ్చాయి ఆ వెంటనే మెరుపులాంటి ఆలోచన తటాలున వాడి మెదడులో ప్రవేశించింది


ఆ ఆలోచన ముందు కాస్త భయాన్ని కలిగించినా ఆ తరువాత ఎనలేనంత ధైర్యాన్ని కలిగించింది

తను అడుక్కుంటాడు చేయి సాచి మాత్రం గాదు

తన రెక్కల్ని ముక్కలుగా చేసుకుని, ఆ ముక్కల్లోంచి రంగు రంగులుగా నేలమీద రూపుదాల్చే బొమ్మలు చూపించి, ఆ బొమ్మల్లోంచి, ఎదుటి మనిషి గుండెల్లోక ధైర్యంగా సాగే భక్తిలోంచి తన చిన్న పొట్ట నింపుకుంటూ వుంటాడు

చాలామందికి మల్లే తను పనీ పాటా లేని సోమరి మాత్రంగాదు తను నేర్చుకున్న విద్యవల్ల, అది తనకందించే ఇన్ని మెతుకుల కోసం తనా బొమ్మలు చేస్తాడు తను గీచిన బొమ్మలు సంపాయించే ప్రతి నయాపైసాని ఒక్కో అన్నం మెతుకుగా మార్చి తను బ్రతుకుతున్నాడు

ఆలోచనలు ఆపేసి చక చకా సుద్దలు మారుస్తూ, బొమ్మలు గీయసాగేడు ఆ రూపం ఒకటిగాదు రెండూగాదు సంయుక్తమైన బొమ్మ అది భిన్నత్వంలో ఏకత్వం సాధించే గుర్తు అది కుంటి యాసీన్ మనస్సులో ముందుగా మంద్రంగా మొదలై చివరకు బలంగా రూపుదిద్దుకుంటున్న చిత్రం అది ఆ బొమ్మకు అతను వాడుతున్న రంగులు, ఇస్తున్న అందం అప్పటికే ఆ రోడ్డు వెంబడి నడిచే జనాలను పట్టి ఆపేసేయి ఆగి, ఆగి, మరోసారి, మరో సారి చూసేలా చేసేసాయి



*   *   *

తన చుట్టూ తను గీచిన బొమ్మల చుట్టూ మూగిన జనం వేపు ఆశ నిండిన కళ్ళతో చూసేడు కుంటి యాసీన్

ఎంతో భక్తిగా చూస్తున్నారు కొందరు

భయంగా, చూసేవాళ్ళు యింకొందరు అలవోకగా చూసి చూడనట్లుగా చూసేవాళ్ళు మరికొందరు అందరి దృష్టి బొమ్మల మీదనే వున్నా యాసీన్ దృష్టి మాత్రం బొమ్మలకు కొంత దూరంలో తాను పరిచిన చింకి చొక్కా మీదనే వుంది

అలా ఆ చింకి చొక్కా మీద అప్పటికి ఒక్కటి కూడా చిల్లర నాణెం పడలేదు అందరూ చూస్తున్నవాళ్ళే

అందరూ మెచ్చుకునే వాళ్ళే 'బాగుంది' అనుకుంటున్న వాళ్ళ ముఖాలకేసి జాలిగా చూస్తున్నాడు

పట్టి, పట్టి, చూస్తున్న వాళ్ళ దృష్టి కేసి 'ఆశగా చూస్తున్నాడు వాడి గుండెల్లో కదిలే ఆశ రెక్కల్ని విదిలించుకుంటోంది

భగవంతుడా! వీళ్ళ గుండెల్లో దయ పుట్టించు నా మీద దయ జాలి పుట్టించు నా చిన్ని కడుపులో కిన్ని గంజినీళ్ళు పోయేలా చూడు

యాసీన్ గొంతు మూగగా పలికింది మనస్సు జాలిగా రోదించింది

క్షణాలు నిముషాలుగా

నిముషాలు గంటలుగా మారిపోతున్నాయి వెలుతురు తగ్గడం ప్రారంభించింది

జనం పైసలేమీ విదల్చకుండానే పోతున్నారు కొందరికి, ఆ బొమ్మల క్రిందనే వాడు తెలుగులో గుండ్రంగా అందంగా రంగు రంగులుపయోగించి వ్రాసిన పేర్లు మాత్రం ఆకర్షించాయి

మనసులో చిన్నగా చదువుకుని వెళ్ళేవాళ్ళు, బిగ్గరగా వాడి ముందే చదివి ఓసారి పెద్దగా నవ్వి వెళ్ళిపోయేవాళ్ళు, అందరూ చదివే ఆ పేర్లు, వాడి ఆలోచనల్లోంచి వాడి మనస్సు అరల్లోంచి కొద్ది సేపటికి ముందే బయటి కొచ్చి ఆ బొమ్మల క్రింద, ఆ నేల మీద, ముచ్చటగా వ్రాయబడినాయి

"ఈశ్వర అల్లా తేరే నామ్" అని

ఈశ్వర, అల్లా తేరేనామ్

★ ★ ★ ★ ★ ★

బొమ్మ దగ్గరే కూచుని దుఃఖంతో గుండెలు **నిండిపోగా** మౌనంగా రోదిస్తున్నాడు '**కుంటి యాసీన్**' నేల మీద పరిచిన చింకి చొక్కా మీద **పడిన** చిల్లర పైసలు ఆకాశంలో అక్కడక్కడా కమ్మి **వున్న మబ్బు తునకల్లా** ఒకటీ అరా కన్పిస్తు**న్నాయి ఆ** పైసల్ని చూస్తూ అవి ఏరి తీసుకుందుకు **మనస్సు** రావడం లేదు

భగవంతుడా! ఈ రోజు ఏం జరగబోతోంది? ఆకలితో నా ప్రాణాలు పోయే రోజు వచ్చిందా? ఇన్ని గెంజి మెతుకుల కోసం ప్రొద్దుట్నుంచి పడిగాపులు పడి వుంటే నాకు దక్కేది కడివెడు కన్నీటి చుక్కలేనా??

గుండె అరల్లోపల్నుంచి ఉబికుబికి పొర్లుతోంది కన్నీటి కెరటం ఆ కడుపులో మండుతున్న ఆకలి కడుపును కోసేయసాగింది నాలుక తడారిపోయింది పెదాలు పొడిపొడిగా మారిపోయాయి

మోసం వంచన కుళ్ళు – కల్మషం ఎరుగని ఆ అమాయకపు ప్రాణి చేతుల్లోంచి రంగురంగుల అలంకారాలతో అందంగా వున్న ఆ బొమ్మ వాడికేసి జాలిగా చూస్తున్నట్లుంది

మేం ఏం చేస్తాం? నీ ఖర్మ! నీ ప్రారబ్ధం! ఆకలితో చావడం దుఃఖంతో లబలబలాడిపోవడం నీ వంతు"

పూజా, పునస్కారాలు లేక దేవుడి విగ్రహాలు సైతం బూజు పట్టి వెల వెల బోతున్న ఈ రోజుల్లో, ఈ నేల మీద నువ్వు గీచిన బొమ్మలొక లెఖ్ఖా?! అన్నట్లుగా చూస్తున్నాయి

బొమ్మల క్రింద వ్రాసిన పేర్లు ఎఱ్ఱగా సింధూరపు రంగుతో ప్రకాశిస్తూ వాతావరణాన్ని మరింత ప్రకాశవంతం చేస్తున్నాయి

అదే సమయంలో

అక్కడికి ఒక ఇరవై, పాతిక గజాల దూరం నుంచి ఎవరో మనుష్యుల గుంపు ఏవేవో అరుస్తూ అటువేపు రావడం కన్పించింది అంతవరకూ యాసీన్ కళ్ళల్లో రాలుతున్న కన్నీరు ఆగిపోయింది

క్షణాల మీద వాడి శరీరం నరనరానా, మనస్సు అరలనిండా 'ఆశ' వ్యాపించింది

కుంటి కాలును బలవంతంగా లాక్కుంటూ సరిగ్గా, వాళ్ళు వస్తున్న త్రోవకు అడ్డంగా కూర్చున్నాడు చేతులు రెండూ జోడింపబడి వున్నాయి వాడి కళ్ళు అశ్రు భాండాలై నిండి వున్నాయి వాడి ఆకలి బాధ అప్పటికి వాడిని క్షమిస్తూ కాస్సేపు 'విరామం' ప్రకటించింది

గుంపు నుంచి కోరస్‌గా వినిపిస్తున్న ఆ పాట

గుంపు నుంచి కోరస్‌గా వినిపిస్తున్న ఆ పాట కుంటి యాసీన్ మనస్సును సోకింది

పుట్టుకకు ముస్లిమ్ అయినా జాతీ, మతం, **కులం, గోత్రం ఎంచలేని** కటిక దరిద్రంతో మ్రగ్గిన **వాడు కావడంతో** భాషా సమానత్వం, భావ **సమానత్వం ఆ** పసిగుండెల్లో ఏనాడో చోటు **చేసుకుని వున్నాయి**

గుంపు దగ్గరైంది ఆ రోడ్డు మీద అడ్డంగా **కూర్చున్న** కుంటి యాసీన్‌ను చూసిందా గుంపు

వాడు అందంగా వేసిన బొమ్మల్ని పరిశీలించింది **అందులో** కనిపించే రూపాల్ని కాస్సేపు తర్జన, **భర్జనలు** చేసింది వాళ్ళలో వాళ్ళు ఏవేవో సైగలు **చేసుకున్నారు**

"ఈ బొమ్మలు గీచి క్రింద పేర్లు వ్రాసింది నువ్వేనా??


ఓ కరుకు స్వరం కుంటి యాసిన్‌ను ప్రశ్నించింది ఆ స్వరంలోని తీవ్రతకు ఎండుటాకులా కంపించిపోయేడు యాసీన్


అవునన్నట్లుగా తలపంకించాడు తల పంకిస్తూనే రెండు చేతుల్నీ జోడించి యిన్ని పైసల్ని రాల్చమన్నట్లుగా సైగలు చేసేడు ఏమీ మాట్లాడకుండా

వాళ్ళు మాట్లాడలేదు మొదట మౌనంగా వూరుకున్నారు వాళ్ళ మౌనం వాడిలో ఆశను పెంచింది

"నీకు డబ్బులు వేస్తాం! నీకింత తిండి కడుపు నిండా పెట్టిస్తాం నువ్వెప్పుడో పని చేయాలి చేస్తావా??"

అన్నాడొకడు ఆ గుంపులోంచి చేస్తానన్నట్లుగా తల వూపేడు యాసీన్.





ముందిది చెప్పు! నువ్వు హిందువ్వా? ముస్లిమ్‌వా?

ఈ ప్రశ్న వాడి గుండెల్ని నిలువునా చల్చివారేసింది ఆ కళ్ళల్లో అంతవరకూ ఆపిన కన్నీటి బిందువులు యిక ఆగలేమంటూ బైటకు ఒచ్చేసేయి

"ఏమని చెప్పాలి?

హిందువునవా? ముస్లిమ్ ననా! హిందూముస్లిమ్‌ననా!! ఏమని చెప్పాలి?? అసలు తనెవరు? తనదేమతం?

మనిషి, అలవికాని విజ్ఞానంతో అంతరిక్షంలో అడుగులు వేస్తూ, సృష్టి రహస్యాల్ని ఒక్కొక్కటీ ఛేదించుకుంటూ పోతున్న ఈ కాలంలో యింకా కులాన్ని, మతాన్ని కంచుకోటల్లా తన చుట్టూ బలంగా తానే నిర్మించుకుంటున్నాడు

కులం పేరుతో .మతం పేరుతో కక్షలు పెంచుకొని కత్తులు నూరుతున్నాడు మానవతను మంటగలిపి, దానవత్వాన్ని ఆశ్రయిస్తున్నాడు అసలు ఆకలికి కులం వుందా? వుంటుందా?మానవత్వానికి మతం ఉందా? వుంటుందా??

న్యాయాన్ని, ధర్మాన్నీ కులంతోనూ, మతంతోనూ ముడిపెడుతున్న ఈ సంకుచిత మనస్తత్వం మనిషి ఒక్కడిలోనే ప్రబలి పోతోంది

ఆకలితో అడుక్కుతినే వాడూ, వాడికింత అన్నం ముద్దను పెట్టేవాడూ ఆకలితో కేకవేసేవాడూ, వాడికింత న్యాయాన్ని కలిగించేవాడూ మనిషి అటువంటి ఈ మనిషికి కులం ఎందుకు? మతం ఎందుకు??

హిందూవైతేనేం? ముస్లిమ్ అయితేనేం?!

దేవుడనేవాడు ఒక్కడే వుంటే, వాడికెన్నెన్నో పేర్లు పెట్టి తను ఆనందిస్తూ ఎదుటివాడిని అమానుషంగా చూస్తున్న వీళ్ళను ఆ దేవుడు నిజంగా వీళ్ళను నరకంలోకి నెట్టి తీరాలి సమానత్వం నేర్చుకుని, సంకుచిత స్వభావం విడిచిపెట్టేవరకూ కరుకుదనాన్ని చూపించాలి వీళ్ళమీద

తన మనస్సులో అల్లిబిల్లిగా అల్లుకుంటున్న ఆలోచనలతో మౌనంగా వుండిపోయాడు కుంటి యాసిన్

వాళ్ళు మాత్రం మౌన ధారణ చేయలేదు భీకరంగా క్రూరంగా అనుమానంగా చూస్తున్నారు వాడికేసి

నిజం చెప్పకపోతే నిన్నిప్పుడు ఏమైనా చేస్తాం అన్నట్టుగా వున్నాయి వాళ్ళ ముఖాలు

వివేకం హెచ్చరించింది యాసీన్‌ను

హిందూవునైనా ముస్లిమ్‌నైనా నా జాతితోనూ, నా మతంతోనూ తమకు పనేముంది బాబుల్లారా!!

నాది మనిషి కులం నా మతం మానవత్వం నా వృత్తి ఆకలేస్తే రెక్కలు ముక్కలు చేసుకుని తోచిన బొమ్మలు గీసుకుని యిలా పైసల కోసం ఆరాటపడ్డం నా చిన్ని పొట్టకింత తిండికోసం ఈ బొమ్మల్ని గీస్తున్నాను దయతో మీరు విదిల్చే పైసల్తో పొట్ట పోషించుకుంటున్నాను

నెమ్మదిగా అన్నాడు కుంటి యాసిన్

వాడి సమాధానానికి వాళ్ళు ఆశ్చర్యపోయారు

అయినా నువ్వెవడివైనా మా కనవసరం యిప్పుడు ముందు ఈ బొమ్మను చెరిపేయ్! క్రింద రాసిన అక్షరాలూ చెరిపేయ్!! నీకు డబ్బులిస్తాం, మేం చెప్పిన బొమ్మనే వెయ్యాలి నువ్వు మేం వ్రాయమన్నదే వ్రాయాలిప్పుడు "

హూంకరిస్తూ అన్నాడొకడు

కుంటి యాసీన్ పరిస్థితి మరీ ఇరకాటంలో పడింది అవునంటే పోయేదీ కాదంటే జరిగేదీ తనకే

ఇందాకటి నుంచి వాళ్ళ మీద కలిగిన గౌరవం, వాళ్ళు పైసలేస్తారన్న నమ్మకం రెండూ పోయాయిప్పుడు

రెండు చేతులూ జోడించాడు


మీరు డబ్బులు వేయకున్నా ఫరవాలేదు నాకింత తిండిని పెట్టించకపోయినా ఫరవాలేదు బాబూ!! కానీ మీరు చెప్పిన పని చేయలేను దయచేసి అటువంటి అసమానతల్ని నాకు నేర్పకండి బాబూ!!" అన్నాడు

అంతే!! ఆ సమాధానం రెచ్చగొట్టింది వాళ్ళను

"చూస్తారేంరా?! కదలండి ముందీ బొమ్మల్ని చెరిపేయండి ఈశ్వరుడూ అల్లా ఒకటే ఎలా అవుతారు? ఎప్పటిదో బూజపట్టిన పాటను వ్రాసి, చేతికొచ్చినట్టు బొమ్మ వేస్తే, చూస్తూ పోయేందుకు రాలేదు మనం!! ఊ చెరిపెయ్యండీ బొమ్మల్ని!

జంతు ప్రయోగాలపై ఆంక్షలు!

విజ్ఞాన పరిశోధనలకు జంతు ప్రయోగాలపై ఆంక్షలను విధిస్తూ పశ్చిమ జర్మనీ ఆహార, వ్యవసాయ మంత్రి కొన్ని ప్రతిపాదనలు చేశారు వీటి ప్రకారం ఒక వ్యాధినుండి రక్షణ కల్పించడానికి, కొత్త ఉత్పత్తులని పరీక్షించడానికి జరిగే ప్రయోగాలకు ప్రత్యామ్నాయం లేని వాటికి మాత్రమే జంతువులపై ప్రయోగాలను అనుమతిస్తారు ఈ ప్రతిపాదనల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసినట్లు తెలియ వస్తున్నది శాస్త్రవేత్తలు కూడా కొంతవరకు తమ ఆమోదాన్ని తెలియచేశారు జర్మను విశ్వ విద్యాలయ ప్రొఫెసరు నీట్స్ పీటరు తాప్కేకు ప్రత్యామ్నాయ పద్ధతులను సూచించినందుకు 20 వేల మార్కులు బహుమతి లభించింది కొన్ని ప్రయోగాలకు కుందేళ్ళకు బదులు కోడిగ్రుడ్లను ఉపయోగించు వచ్చునని ఆయన కనుగొన్నారు ఆయన పరిశోధనల వలన వేలాది కుందేళ్ళు సంరక్షింపబడుతాయి (గ్లోబల్)



ఆ గుంపు తేనెటీగల గుంపులా ముంచుకురికింది నిర్ఘాంతపోయాడు కుంటి యాసీన్

కుంటి కాలును కదుపుకుంటూ వాళ్ళు ముందు-కొచ్చి, వాళ్ళు తన బొమ్మల్ని చెరపకుండా వాళ్ల కాళ్ళ మీద పడిపోయాడు

"బాబూ!! ఇందాకలా మీరు పాడుతూ వచ్చిన ఆ పాటను వెంటనే మర్చిపోయారా!? ఆ పాట కర్థం – పరమార్థం ఉన్నాయి గదా! అది బూజు పట్టిన పాటగాదు బాబూ!!

ఈశ్వర, అల్లా తేరేనామ్

రాబోయే జనాలకోసం చెప్పింది

మనిషికీ మనిషికీ మధ్య సమానత్వాన్ని, వేర్వేరు పేర్లతో ఉన్న భగవంతుడినీ ఒక్కటే "అన్న భావంతో నూ పుట్టిందా పాట "

ఇంకా ఏదేదో అంటున్నాడు కుంటి యాసీన్ వాడి ఆక్రందాన్ని వినిపించుకోలేదు వాళ్ళు

ప్రతి చర్యకూ ప్రతి చర్య ఉంటుందెప్పుడూ మతం మంచినీ చెడునీ చేస్తుంది మంచు మంచి ఫలితాన్నీ ఎక్కువైతే దుష్ఫలితాన్నీ ఇస్తుంది

కాకితో కబురందించో కర్ణపిశాచి చెవిలో ఊదించో తెలీదుగాని ఆ భీభత్సం ప్రారంభం అయిన మరు నిముషంలో నే మరో గుంపు అంచెల-మీద క్షణాలమీద చేరుకుందక్కడికి

ఒకటి కేథోడ్ అయితే మరోటి యానోడ్ ఒకటి ప్లస్ అయితే మరోటి మైనస్ .

ఒకటి ఇంటూ అయితే మరోట డివిజన్

అక్కడకు చేరిన ఆ గుంపు చేతుల్లో కర్ర-లున్నాయి వాళ్ళ మొలల్లో కత్తులున్నాయి వాళ్ళ గుండెల్లో మతవిద్వేషంతో రగులుతున్న మంట-లున్నాయి

అవతల వర్గం అన్యాయంగా ఓ అమాయకుడి బొమ్మల్ని కాలరాయడం వాళ్ళల్లో నిప్పులు రగిల్చింది

అంతే!!

చేతులు కలసేయి కర్రలు గాల్లోకి లేచాయి కత్తులు మొలలనుంచి బయటకు వచ్చేసేయి

కళ్ళ కొట్లు సింహాచలం సోదాలన్ని లోపల దాచేసి కొట్లు మూసియడానికి తొందరపడ్డాడు రోడ్డమ్మట పోయే జనం వేగం హెచ్చించారు

అక్కడక్కడా ఆకాశంలో ముక్కలు ముక్కలుగా వున్న మబ్బులన్నీ భయంతో బిగుసుకుపోతూ ఒక్క చోట చేరేయి

ఆ నేలమీద అంతవరకూ చక్కటి సుద్దముక్క రంగుల్తో అందాలు పోసుకుని అద్వితీయంగా వున్న ఆ బొమ్మల మీద అప్పుడు జాతి ద్వేషం, మతద్వేషం పురులు విప్పేయి

వాటి కాళ్ళ క్రింద పడిన కుంటి యాసీన్ నలిగి నలిగి చితికి చితికి ముక్కలైపోయాడు


ఆ భీభత్సం చూసి ఒళ్ళు జలదరించిన కారు-మేఘం కరిగి నీరై భీకరంగా గర్జిస్తూ నేలకు జారింది శతసహస్ర ఖండాలుగా విడిపోతూ

తడిచిన శరీరాలు, అలసిన శరీరాలు నిశ్శత్తువను తేగా, తగిలిన గాయాలతో ఎవరికి వాళ్ళే అక్కడి-నుంచి జారుకున్నారు. అప్పటివరకూ తమను కాల్చిన మతద్వేషం మంటలు కురుస్తున్న ఆ వర్షానికి తడచిపోగా

కురిసిన ఆ వర్షపు ధారలు కుంటి యాసీన్ ఆశల్ని వెల్లువలై ముంచివేసేయి బొమ్మలన్ని వర్షానికి కరిగి నీరై చెరిగిపోగా ఆ మధ్య అమాయకంగా ఆహుతైన కుంటి యాసీన్ శరీరం నిర్జీవంగా పడివుంది

వాడి శరీరం చితికిన భాగాలనుంచి ఇంకా కారుతున్న రక్తం వర్షం నీటి పాయలో కలిసిపోయి, ఎంతో ఆర్తితో, ఆకలితో. వాడు అందంగా వ్రాసిన ఈశ్వర అల్లా తేరే నామ్" అన్న పేర్లను చెరుపు-కుంటూ పల్లానికి జారిపోసాగింది □


చావు తెచ్చుకొనేదా? రాసి పెట్టి ఉండేదా?



చావు అనేది ప్రకృతిలోని సమస్త జీవరాసికి ఉంది చావు నుంచి తప్పించుకోవడం అసాధ్యమని తెలుస్తుంది అందుకే గీతాచార్యుడు జాతస్యహి మరణం ధ్రువమ్ అని అన్నాడు చావు తప్పని సరిగా వచ్చేదే అని తెలిసినప్పటికీ అది రాసి పెట్టి ఉంటుందా లేక తెచ్చి పెట్టుకొనేదా అన్నది ప్రస్తుతం ఆలోచింప జేసే అంశం

నిద్ర మాత్రలు మింగడం, సయనయడ్ త్రాగడం, ఉరి పోసుకోవడం, ఏట్లో దూకి ప్రాణ త్యాగం చేసుకోవడం' ఇలాంటివి అప్రస్తుతాలు చావు అంటే సహజమైన చావు అనే భావించాలి ఈ విధమైన సహజ మరణం తెచ్చుకొనేదా, లేక రాసి పెట్టి ఉండేదా, అన్నది లోతుగా చర్చించవలసిన విషయం

కంగారు చుంచెలుకలలో మగవి జూలై, ఆగస్టు నెలలలో ఆడవాటితో విచ్చల విడిగా కలుస్తాయి. సెప్టెంబర్ మొదటి వారాని కల్లా అనేక కారణాలవల్ల మగ ఎలుకలు నశించిపోతాయి!






బిగ్ బ్యాంగ్ ప్రత్యుత్పత్తి వ్యవస్థను పరిశీలిస్తే ఈ అంశం కొంతవరకు స్పష్టం కాగలదు బిగ్ బ్యాంగ్ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో ఒక తెగలోని జీవరాశి ఒకే పెట్టున ఉత్పత్తి కావడం జరుగుతుంది అమెజాన్ పరిసరాలలో ఒక విచిత్రమైన తెగవారిని గురించి ఇటీవల చర్చిస్తున్నారు ఈ తెగలో బిగ్‌బ్యాంగ్ ప్రత్యుత్పత్తి వ్యవస్థ ఉన్నట్లు తోస్తుంది కొందరైతే ఇదంతా కట్టుకథ అని కొట్టి పారవేస్తారు కూడ!

అమెజాన్ తీర ప్రాంతాలలో నివసించే ఒక తెగలో 17 సంవత్సరాలకు పైబడ్డ మగవారెవ్వరూ కనిపించక పోవడం విశేషంగా చెప్పుకోవాలి అంటే 17, 18 సంవత్సరాలకే మగవారు మరణిస్తారన్నమాట! యుక్త వయస్సు వచ్చాక మగవారు రుతుస్రావం మొదలైన అమ్మాయిలతో విచ్చల విడిగా శృంగారం నెరిపి వారిని గర్భవతులుగా చేస్తారు దాంతో వారు జీవితంలో నిర్వహించవలసిన తతంగం అయిపోయినట్లే! ఆ పిదప వారికి వంధ్యత్వం వస్తుంది రకరకాల వ్యాధులు అంటుకొంటాయి బాధ భరించలేక కొందరైతే ఆత్మహత్య చేసుకొంటారు కూడ! ఎలాగైతేనేం మొత్తానికి మగవారందరూ చనిపోవడం ఖాయంగా జరుగుతుంది ఆ పిదప బ్రతికి ఉండే మగవాళ్లంటే గర్భవతులకడుపుల్లో ఉండేవారే నని చెప్పవలసి వస్తుంది పుట్టబోయే బిడ్డలను పూర్తికాలం చూచుకోవడానికి స్త్రీలకు కావలసినంత తీరిక ఉంటుంది ఎందుకంటే ఒకసారి కన్న తరువాత వారికి పురుష సాంగత్య ప్రమేయమే ఉండదు కదా!

ఇది నమ్మశక్యం కాని అభూత కల్పనగా అనిపిస్తుంది కాని ఇందులో నుంచి ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది చావుకు ఒక నిర్దిష్టమైన పథకం ముందుగనె నిర్దేశించబడి ఉంటుందన్న అంశం ఆసక్తిని కలిగిస్తుంది మగవారి జీవన కార్యకలాపాలు ఈ తెగకు సంబంధించినంతవరకు పూర్వరంగం సిద్ధం చేసుకొని వచ్చినట్లు తోస్తాయి తమ వంతు కార్యం నిర్వహించుకొని తరలిపోయే మగ సంతతి కేవలం జాతిని నిలపడం వరకే పరిమితమైనట్లు గుర్తించవలసి వస్తుంది అది నిజం కూడ! నూతన తరాలపై తల్లి శ్రద్ధ చూపడానికి తండ్రి తెరమీద నుంచి తప్పుకోవడం అవసరమన్న



సెప్టెంబర్ తరువాత మగ ఎలుకలు అంటూ ఉంటే అవి ఆడఎలుకల కడుపుల్లో మాత్రమే! జనవరినాటికి క్రొత్త సంతతి బయలుదేరుతుంది. వాటిలో పాత తరానికి చెందిన ఆడ ఎలుకలు కూడ ఉంటాయి!

భావన బిగ్‌బ్యాంగ్ సంతానోత్పత్తి వ్యవస్థలో తారసపడుతుంది అయితే ప్రకృతి వైపరీత్యాలవల్ల గర్భవతులుగా ఉన్న అమ్మాయిలు సామూహికంగా మరణిస్తే - ఇక జాతి అంతటితో నశించి పోయినట్లే అవుతుంది కాబట్టి బిగ్‌బ్యాంగ్ ప్రత్యుత్పత్తి వ్యవస్థ జాతి భద్రతకు ముప్పును తెచ్చేదని కొందరంటారు

ఆస్ట్రేలియా ప్రాంతంలో కంగారు చుంచెలుకలు ఉన్నాయి ఇవి నిజానికి చుంచెలుకలు కావు కాని చుంచెలుకలు మాదిరి కనిపిస్తాయి ఇవి కంగారు జంతువుల జాతికి చెందినవి వీటిని శాస్త్ర పరిభాషలో ఆన్‌టే ఖైనస్ చుంచులని పిలుస్తారు వీటిలో బిగ్ బ్యాంగ్ ప్రత్యుత్పత్తి వ్యవస్థ ఉన్నట్లు 1966 లో కనుక్కోవడం జరిగింది అమెజాన్‌లోని ఒక తెగ మానవులలో ఈ బిగ్ బ్యాంగ్ ప్రత్యుత్పత్తి వ్యవస్థ ఉండేదన్న విషయం స్పష్టంగా నిరూపింపబడక పోయినా, ఈ కంగారు చుంచెలుకలలో మాత్రం ఆ విషయం ఖరాఖండిగా బలపడుతోంది నేడు ఎక్కువ మంది శాస్త్రజ్ఞులచేత ప్రస్తావించబడుతోంది కూడ!

ఈ ఆన్‌టే ఖైనస్ కంగారు చుంచెలుకలలో మగవి సాధారణంగా జూన్ మాసాంతానికి పరిణతి చెందుతాయి జూలై మాసంలో ఆడ ఎలుకలు సంతానాన్ని


ఉత్పత్తి చేయగల స్థాయికి చేరుకొంటాయి ఆగస్టు ప్రారంభంలో మగ ఎలుకలు ఆడ ఎలుకలతో జట్లు కడతాయి ఈ జట్లు కట్టడంలో మగవాటి మధ్య తీవ్రమైన పోటీ ఉంటుంది ఈ పోటీలో ఎన్నో మగ ఎలుకలు చచ్చిపోతాయి గెలుపొందినవి మాత్రమే ఆడ ఎలుకలతో కలియడం మొదలు పెడతాయి అన్ని ఆడ ఎలుకలు గర్భం దాలుస్తాయి ఆగస్టు చివరినాటికి మగ ఎలుకలు క్షీణించడం ప్రారంభ మవుతుంది

మగ ఎలుకలలో కార్టికో స్టీరాయిడ్‌లు తగ్గిపోతాయి ఫలితంగా జవసత్వాలు ఉడుగుతాయి బరువును కోల్పోతాయి రక్తలేమి, కాలేయం ఛిద్రం కావడం, జఠరకోశము, అంత్రనాళాలనుంచి రక్తం కారడం, వీర్యోత్పత్తి నశించడం, మేఢ్రము ముడతలు పడి కుచించుకొని పోవడం వంటి లక్షణాలతో మగ ఎలుకలు అంతిమ దశకి చేరుకొంటాయి ఆగస్టు అయ్యేనాటికి మగ ఎలుకలు పూర్తిగా చనిపోతాయి!

ఆడ ఎలుకలు సెప్టెంబర్ మొదటి వారాని కల్లా గర్భందాల్చి ఉత్సాహంగా తిరుగాడుతూ ఉంటాయి వీటిలో సంతానాన్ని మోసేకాలం కేవలం రెండు, మూడు వారాలు మాత్రమే ఉంటుంది ఆ పిదప పిల్లల్ని కనడం జరుగుతుంది ప్రతి కాన్పులోను 6 నుంచి 10 వరకు పిల్లలు పుట్టవచ్చు మొత్తం తతంగం అయ్యేనాటికి డిసెంబరు, జనవరి అవుతుంది యవ్వనానికి చేరుకొన్న తరువాత క్రొత్త తరంలో మళ్లీ జట్లు కట్టడాలు, కలియడాలు కొనసాగుతాయి అయితే ఈ ప్రక్రియ జూన్ తరువాతనే తారాస్థాయికి చేరుకొంటుంది ఈ క్రొత్తతరం చుంచెలుకలతో పాతతరానికి చెందిన కొన్ని ఆడ ఎలుకలు కూడ కలిసి ఉంటాయి

మగ ఎలుకలు పూర్తిగా నశించిపోయి ఆడ ఎలుకల ప్రాతినిధ్యంతో 'అన్‌టే ఖైనస్ జాతిలో బిగ్ బ్యాంగ్ సంతానోత్పత్తి వ్యవస్థ కొనసాగితే, మరికొన్ని జాతులలో మొత్తం ఆడ ఎలుకలన్నీ పిల్లల్ని కన్నాక వెంటనే చనిపోవడంతో మగ ఎలుకల ప్రాతినిధ్యం ఉంటుంది

అదే మనుష్యులలో అయితే పెళ్లి కుటుంబం పిల్లల్ని కనడం, పెంచడంవంటి మానవ కృత సామాజిక నియమాలు ఉంటాయి ఆడవారిలో ఋతుస్రావం ఆగిపోయేదాక సంతానోత్పత్తి శక్తి ఉంటుంది మగవారిలో అయితే చనిపోయేవరకు ఉంటుంది కాని ఈ విషయంపై ఇంకా తలలు పట్టుకొంటున్నారు ఆడవారిలో రుతుస్రావం సాధారణంగా 45–50 సంవత్సరాల మధ్య ఆగిపోతుంది 35–40 సం మధ్య కాని, 55–60 సం ల మధ్య కాని రుతుస్రావం ఎందుకు ఆగిపోకూడదో అర్థంకాదు అలాగే మనిషికొక జీవన కాల పరిమితి, కోతి కొక పరిమితి, గుర్రానికొక వ్యవధి, ఏనుగుకొక వ్యవధి ఎందుకు ఉంటుందో తెలిసిరాదు జీవన కాల



కాల గమనంలో మరణం అంతుబట్టని సమస్య. దాని కొక ప్రణాళిక ఉందా? లేక యాదృచ్ఛికమా?

వ్యవధికి, పరిణామ స్థితికి, ప్రకృతికి, వ్యక్తిగత దేహ వ్యవస్థకి సంబంధముందేమో చెప్పడం కష్టం

చావునుంచి తప్పించుకోవడం కష్టమనే అంగీకరించవలసి వస్తోంది ఒకవేళ శాస్త్ర సంపత్తితో చావును కొన్నాళ్లపాటు వాయిదా వేసినప్పటికీ ఏదో ఒకరోజు అది రాక తప్పదు ముసలితనం రావడం చావు దగ్గర పడిందని చెప్పడానికి కావచ్చు అయితే ముసలితనం ఎందుకు రావాలి, దాన్నాపడం ఎలా అంటే సరియైన వివరణలేదు రుతుస్రావం ఆగిపోవడం జీవితానికి చెల్లు అన్నట్లు తోస్తుంది ఎందుకు రుతుస్రావం ఆగాలి అని అడిగితే సమాధానం ఎవరివద్దా లేదు కాబట్టి ఒక విషయం స్పష్టంగా తెలిసివస్తుంది మనకు తెలియకుండానే మన చావుకు అనాదిగా, అనూచానంగా ఒక పూర్వరంగం జన్యుపరంగానే మనకు సంక్రమించినట్లు అనిపిస్తుంది

జీర్ణమైపోయిన వస్త్రాన్ని వదలి కొత్త వస్త్రాన్ని ధరించడం జన్మఎత్తడం అని కృష్ణోపదేశం నేడు శాస్త్రజ్ఞులు కొందరు చెబుతున్న వేర్ అండ్ టేర్ సిద్ధాంతం కూడ ఇదే! ఇకపోతే చావుకు ప్రోగ్రామ్ మనమే సిద్ధం చేసుకొని వస్తామన్న వాదమొకటి ఉంది ముసలి వాళ్లం కావడం చావును తెచ్చుకొవడమే! ఆపడం ఎలా అన్నది పెద్ద సందేహం

అలాగే బిగ్ బ్యాంగ్ ప్రత్యుత్పత్తి వ్యవస్థ ఈ వ్యవస్థను అధిగమించడం ఎలాగో తెలిసిరాదు కాబట్టి ప్రకృతి పరంగానే ప్రతి జీవికి చావుకు సంబంధించిన ఒక ప్రోగ్రామ్ పుట్టుకతోనే వెన్నంటి వస్తుందని అవగత మవుతుంది ఇకపోతే అయత్న కృతంగా కాని, ప్రయత్న పూర్వకంగా కాని సంభవించే చావులు మాత్రం రాసిపెట్టినట్లే భావించడం శాస్త్రీయమే అవుతుంది

తల్లి కడుపులో నిలిచేకాలం, పుట్టిన తరువాత చావువరకు కొనసాగే కాలం– ఈ రెండింటికి ఏదో సంబంధ మున్నట్లు అన్పిస్తుందని జంతు మానవ పిండోత్పత్తి శాస్త్ర నిపుణులు ఎందరో అంటున్నారు అమీబా వంటి ఏకకణ జీవికి మరణంలేదు అయితే నీరు లేకపోతే దానికి బ్రతుకులేదు ఏది ఏమైనా చావుకు సంబంధించి స్పష్టమైన వివరణ లేదనే చెప్పాలి అయినప్పటికీ చావుకు సంబంధించిన పూర్వరంగం ప్రతి జీవికి జాతిపరంగా, జన్యుపరంగా నిర్దేశించబడి ఉండే అవకాశం ఉందని మాత్రం ఒప్పుకోవడంలో ఔచిత్యానికి భంగ మేమి కలుగదు

జిజ్ఞాస నిండిన నిరంతరాన్వేషణ మాత్రమే సమాధానం కాగలదు!

డాక్టర్ గుమ్మనూరు రమేష్ బాబు

దేవరాజు రవి :

మా గురువు గారు అపరధన్వంతరి చింతలపల్లి వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రిగారు కుష్ఠు రోగులకు మహా భల్లాతక లేపాదులతో స్వయంగా పట్టీలు కట్టి చికిత్స చేసేవారు ఇతరులకు కుష్ఠురోగుల పుళ్ల పట్టీ పని చెబితే అసహ్యించుకోవచ్చు కనుక వారే ఆ పని చేసేవారు నాకు ఒళ్ళు జలదరించేది వారి సేవ చూచి ఔను వైద్యుడంటే ఉత్తినే ప్రిస్క్రిప్షన్ వ్రాసి ఇవ్వడం మాత్రం కాదు కదా! మిత్రులు శ్రీ దేవరాజు రవి చేసే కుష్ఠురోగుల సేవ చూసి మా గురువుగారు జ్ఞాపకం వచ్చి కళ్ళు చెమర్చాయి మా గురువుగారు తరచు చెప్పే వారు ధర్మం నాలుగు పాదాల మీద నడిచినట్టు చికిత్స కూడా నాలుగు పాదాల మీద నడుస్తుందని రోగి, వైద్యుడు, ఉపచారకుడు, మందు – అనేవి నాలుగు పాదాలని ఉపచారకుడు నిజానికి వైద్యునికన్నా గొప్ప ఆత్మగుణాలు కలవాడయి వుండాలి ఉపచారకుడు నిరంతరం రోగితో వుండవలసినవాడు రోగి చిత్త వృత్తికి, చిత్త వైక్లబ్యానికి అనుగుణంగా ప్రవర్తించవలసినవాడు. సకాలానికి ఔషధ పథ్యపానాలు ఒదిగించవలసినవాడు కనుక అటు వైద్యునికి , ఇటు రోగికి మెప్పుగా ప్రవర్తించ వలసి వుంటుంది ఈలాటి ఆత్మ గుణాల పుంజం శ్రీ దేవరాజు రవి ఇంత భయంకరమైన పరిస్థితులలో వుంటారే, అంటు రోగం కాదా? జాగ్రత పడండి- అన్నాను ఆయన ఒక చిరునవ్వు నవ్వారు కుష్ఠు అంటురోగం కాదు చాల ఏళ్ల సాహచర్యం వల్ల రావచ్చు దానికి ముందు జాగ్రతలు తీసుకుంటూనే వున్నాము గదా- అన్నారు మీకున్న పరిచయాలకు గొప్ప పదవికి రావలసిన వారు ఈ కుష్ఠురొచ్చులో పడ్డారే పాపం! – అన్నాను ఇప్పుడేమైంది? హాయిగా వున్నాను వృత్తి సంతృప్తి వుంది ఇహమూ పరమూ కూడ జబ్బు నిమ్మళించిన రోగుల ఆనందంచూచి, వారి కృతజ్ఞతా భావం చూచి కలిగే ఆనందం మీకేం తెలుస్తుంది?- అన్నారు రవి నిజమే వృత్తి సంతృప్తి అనేది గొప్పది అది లేని వారు ఈసురోమంటూ బతుకు బండిని ఈడ్చుకుంటూ, తమకూ, ఇరుగు పొరుగు వారికీ అశాంతి కలిగిస్తారు దేవరాజు రవి ముఖం ఆ సంతృప్తితో వెలిగి పోతూంటుంది కుష్ఠురోగులకు మీరుచేసే ఉపచార కార్యక్రమం ఏమిటి? – అనడిగాను. వారికి మందులు ఇవ్వడంతోనే మా పని పూర్తికాదు వారు తాము సంఘ బాహ్యులమని భావిస్తారు గనుక వారికి- అలాటి భావం తొలగించడం మా పనులలో ఒకటి ఆత్మీయులు ఉన్నారు మాకూ- అనే విశ్వాసం వారికి కలుగాలి మందుల కన్నా ఇదే ఎక్కువ పని

హైదరాబాదు నోట్‌బుక్

చేస్తుంది- అన్నారు రవి. ఆయనకు ఉద్యోగ రీత్యా ఈ సేవా భావం అలవాటు కాలేదు. చిన్ననాటి నుంచే కలిగింది. రవి శ్రీకాకుళం జిల్లా మృత్యుంజయ నగరంలో 1939 ఏప్రిల్ 5న జన్మించారు. ఒరిస్సా రాష్ట్రంలోని గంజాం జిల్లా బరంపురంలో విద్యాభ్యాసం చేశారు. ఐదేళ్లపాటు తండ్రిగారి వేగుజుక్క గ్రంథ మాలను నిర్వహించారు. 1961లో శ్రీకాకుళం జిల్లా రాజాంలో కుష్ఠురోగ నిరోధ కార్యక్రమంలో గురువు శ్రీ ఆర్. ఎస్. మణి గారి ప్రోత్సాహంతో చేరారు. విద్యార్థిగా వున్నప్పుడు బరంపురం వీధులలో ఈ కుష్ఠు బిచ్చగాళ్లను చూచేవారు. వారిని గురించి తెలుసుకోవాలని ఆసక్తి కలిగేది. వారికి సేవ చేద్దామనే కోరిక పాట మరించేది. రాజాంలో ప్రపంచారోగ్య సంస్థ కుష్ఠు నివారణ కార్యక్రమంలో ప్రముఖ



కుష్ఠరోగ నిపుణులు జి. వి. క్యాప్, ఎం. జె. మల్లాక్, జె. కేజ్, థాసంగ్, ఇ. ఏ. బ్లమ్ వంటి వారి పర్యవేక్షణలో పదేళ్లపాటు పని చేశారు.

1972లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కుష్ఠునివారణ శాఖలో చేరారు. 1980 నుంచి శివానంద నగర కుష్ఠునిరోధ పథకంలో ఫీల్డ్ ఇంచార్జ్ ఆఫీసరుగా వున్నారు. ఆయన అపూర్వ అంకిత సేవకు 1985 ఫిబ్రవరిలో అవార్డు లభించింది. అవార్డు రావడంలో ఆశ్చర్య మేమీ లేదు. ఆయన రెండు మూడు రోజుల పాటు కుష్ఠురోగులను అంటి పెట్టుకుని వుంటారు. ఎంతో శ్రద్ధతో పుళ్లకు మందు పట్టీలు వేయడం, యోగక్షేమాలు విచారించడం, ఆత్మీయత చూపడం మరి ఎన్నో అవార్డులు రావాలి రవి మంచి రచయిత ఈ చీకటి తొలగిద్దాం, ఎడారిలో కోయిల, వెలుగురాకేం చేస్తుంది? , మేము సైతం- అనే నాలుగు నవలలు కుష్ఠురోగుల గురించి, మరి నాలుగు ఇతర నవలలు వ్రాశారు వేగుజుక్క, ఇది హృదయం అనే కవితా సంకలనాలు ప్రచురించారు చీకటి దీపాలు, కొత్త వెలుగు అనే ప్రయోగాత్మక రచనలు చేశారు వివిధ పత్రికలలో వ్యాసాలు వ్రాస్తుంటారు 1978లో వంశీ కవితల పోటీలో బహుమతి పొందారు దూరదర్శినిలో కుష్ఠు నివారణపై నాటికలు ప్రసారం చేశారు ఆరోగ్య సూత్రాల ప్రచారం కుష్ఠు నివారణకు ప్రధాన సాధన మంటారు రవి జీవితాంతం ఈ సేవ చేస్తుంటాను–అంటారు దృఢ నిశ్చయంతో రవి సంగీతనగర్ సంక్షేమ సంఘం వారు మార్చి 11న రవిని ఘనంగా సన్మానించారు అధికార భాషా సంఘం అధ్యక్షుడు డాక్టర్ నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ "అందమైన లోకంలో హాయిగా బ్రతకడానికి అందరూ ఆశపడతారు అయితే అందుకు భిన్నంగా జీవచ్ఛవాలుగా బ్రతికే కుష్ఠురోగులను మక్కువగా అక్కున చేర్చుకొని, వారికి సాంత్వన వచనాలు చెప్పి, ఊరట కలిగిస్తున్న రవి నిజంగా ధన్యుడు ఇతడు రచయిత కావడం వల్ల రోగుల మానసిక స్థితిగతులను అవగతం చేసుకొనే అవకాశం కలిగింది తనను అర్పించుకొని సేవ చేసే కార్యకర్తలు దొరకడం ఆయా సంస్థల అదృష్టం" అన్నారు ఇంద్రజాలికుడు శ్రీ పట్టాభిరాం తన చేతిలోని మంత్రదండాన్ని పూలమాలగా చేసి రవిని సత్కరించారు శ్రీ సి హెచ్ హనుమంతరావు అధ్యక్షత వహించారు ఆచార్య తిరుమల, శ్రీ ఎం వి కృష్ణారెడ్డి ప్రసంగించారు శ్రీ ఎల్లారెడ్డి వందన సమర్పణ చేశారు

ఉపశ్రుతి :–

ఏదో సంతాప సభ జరుగుతోంది మరణించిన వారి ఆత్మ శాంతి కోసం అందరూ ఒక నిమిషం మౌనంగా నిలుచున్నారు. ఆత్మకు మరణం లేదంటారుగదా ఆత్మకు శాంతేమిటండీ?–అనడిగారు మిత్రులు, ఆంధ్రప్రదేశ్ సంపాదకులు శ్రీ బి సి కామరాజు ఆత్మకు చావులేదు నిజమే. ఈ దేహంలో 70 ఏళ్లు తన్నుకుంది దేహం వదలిపోయిం తర్వాతనైనా హాయిగా వుండనీ అనేనండీ ఈ శాంతికామన – అన్నారు మా పక్కన వున్న ఒక పెద్ద మనిషి.

–తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor. S Radhakrishna, Phones P B X · 61247, 61248 & 75667

మీకుటుంబానికోసం
సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైనది
ఆహారం ఇప్పుడు
ఫ్యామిలీ ప్యాక్‌లో

చాక్లెట్ రుచిగల కాంప్లాన్ ఇప్పుడు 1 కిలో ప్యాక్‌లో

ఉచితం!
ఆకర్షణీయమైన
స్టెయిన్‌లెస్ స్టీల్
గ్లాసు 1 కిలో ప్యాక్‌తో
బాటు తీసుకోండి



రెండు 500 గ్రాముల ప్యాక్‌ల బదులు, కొత్త 1 కిలో కాంప్లాన్ ప్యాక్ కొనండి, దాంతో రూ. 4 ఆదా చేసుకోండి. అంతేకాదు, దాంతోబాటు మీకు ఒక ఆకర్షణీయమైన స్టెయిన్‌లెస్ స్టీల్ గ్లాసు వస్తుంది—ఉచితంగా!

కేవలం **కాంప్లాన్**‌లోనే, కుటుంబంలో ప్రతివారికీ ప్రతిరోజూ అవసరమయ్యే కీలక ఆహారపదార్థాలు శాస్త్రీయంగా సరియైన పాళ్ళలో వున్నాయి— కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు, అత్యుత్తమమైన ప్రోటీన్లు, పాల ప్రోటీన్లు (20%) ఉన్నాయి.

మీ కుటుంబంలోని వారికి **కాంప్లాన్** యివ్వండి, రోజుకు రెండుసార్లు, ప్రతిరోజూ.



కాంప్లాన్® – సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

మంచి ఆరోగ్యానికి
మూలస్థానం
గ్లాక్సో

GK&E.B85.GLC.11.Tg

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA
19-25, April, '85

సమైక్య భావ స్పందనలు- ఆప్కో చేనేతలు



సొగసులు, సోయగాలు, మురిపాలు చిందించే స్త్రీ మనోరాగాలు కలనేసినవి ఆప్కో చీరలు. గత స్మృతులను అందిస్తై! కొత్త కళలు చిందిస్తై! నిత్య నూతనం అనిపిస్తై! ఆప్కో చేనేతలు. ఇంటికి ఇల్లాలే సౌభాగ్యం ఇల్లాలికి ఆప్కో చీరలే తరగని భాగ్యం !!

సందర్భోచిత సౌందర్యాలను సమకూర్చిపెడతాయి. రెండు చీరలు ఎదురైతే మధురోహలు పంచిపెడతాయి. ఆప్కో చేనేతలు !!

ఆప్కో చేనేతలు

APSHWCSL

ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కో ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్
హైదరాబాద్-500 029

kiron/apco/85-15